సా—నాలుగురోజులైనది.

నూ—తమయింటిపేరు,

సా—శృంగవరపువారు.

నూ—తమపేరు.

సా—సాంబశివరావు

నూ—చిత్తము.

సా—తమదేవూరు.

నూ—దేవీపురము.

సా—ఇక్కడకెంత యుండును

సూ—ఇక్కడకు సుమారొక మైలుండును.

సా—తమయింటిపేరు.

సూ—దొండావారు.

సా—వారుపేరు

సూ—సింహాగిరి.

సా—ఓహో బావగారు నమస్కారమండి క్షమించండి. మీరిక్కడ నాయుంట ఎంతమాట, మా బాప్పనిమ్మళంగానున్నదా? తమ దర్శనమువల్ల కృతార్థుడ నైతిని?


సింహాగిరి—ఒరే బావానీకు తగునా? 4 రోజులనుండి వచ్చినావు. బాప్పగోలపెట్టుచున్నది. నీవువచ్చితివనిపత్రికలోనిప్పుడుచూచితిని! చాలాదూరము తిరిగితివి! ధన్యుడవు! పెద్దవాడవైతివి! నీకంటెపెద్దవాళ్ళమేనుమా? మేము! ఏమిసార్థకము, చిన్నప్పుడు ఎంతపనికిరావనియనుకొంటే వారో నేడంత సమర్థుడవైతివి. నీకీర్తి విని సంతోషించడమేగాని నిన్నేడును చూడలేదు. ఇంతదూరమువచ్చి ఈలాకునకు సహితమువచ్చి రాకుంటపోయెనని బాప్పగోలకెత్తుతున్నదిరా, రా,

సా—కానా, ఇంకొరానా, మీరిక్కడున్నారని నాకుమాత్రం తెలుసునా, మా చెల్లమ్మ నిమ్మళంగాయున్నదిగదూ? బాప్ప పటుత్వముగానుందీ; ఈమధ్యను సైకలుచేసితివనివిన్నాను, శిల్పపంచానన బిరుదము సంపాదించి, భట్టరాజువలెనన్ను పొగడుటకు ప్రయత్నించ దొరకుంటివి? సాయంత్రమగుచున్నది. పద పోవుదము. మళ్ళారాత్రికి ఇక్కడకు వెళ్ళిపోరాగలనా,

సి—రావాయేమిటి?

సా—బాగుంది, ఇకవాళ్ళతో చెప్పినంతవరకూ, మర్యాదా?

సి—అప్పుడు చెప్పివస్తాను.



నా—కామకాదు నాకీపూరులో కొన్నిపనులున్నవి. ఇక్కడకు నాలుగు పర్లాంగులుగదూ మీపూరున్నది! వస్తానునన్ను మళ్ళీఇక్కడ కుతీసుకురా, నేను వాంటికిపోతాను. నాపని దీరినతరువాత నాలుగురోజులుంటాను, తెలుసునా.

సి—పోనీపద, ఆలాగే, లేకపోయిన బాగుండదు.

౬

భా షా దే వి.

ఇంకామధ్యాహ్నము నాలుగుగంటలు కొట్టలేదు. ఆయూరులో నావీధిలో నాయింటిలో మన యొకసుందరీమణి తనపుత్రికకు జడవేయుచున్నది. ఆపిల్లకు నింకను నాలుగుసంవత్సరములు ముగియుటలేదు. ఆయమ్మకు 12వ సంవత్సరముననే సంతాన యోగ్యతపట్టినను వరసగానాలుగు సంవత్సరములకు మువ్వురు మొగపిల్లలు పుట్టిచచ్చిపోయిరి. 17వ సంవత్సరమున నాయాడశిసువు జననమయ్యెను. నాటికథాకాలమునకు నాగృహిణికి 21 గాని 22 సంవత్సరములవయస్సుగా వచ్చునని మా పాఠకులు పోల్చక పోరు. అప్పట కాడపిల్లకు 7వ సంవత్సరమని మాపాఠకులకు తెలిపియున్నాము. ఆపిల్లయందు నాతల్లికిగలప్రేమ యపారమని మాయనుభవమున మేముచెప్పగలము. తనభర్తయొకానొకమహాసభలో భాషావిషయమును గూర్చియుపన్యసించు సమయమున జననమయ్యెనుగాన నద్దానిపేరు తండ్రిగారు భాషాదేవియని స్థిరపరచిరి. అందుకు తగినట్లాపిల్ల మాటలు కూడ మనోహరముగా నుండును. తలిదండ్రులకు ఆ పిల్లయందదనమానముగు ప్రేమము. వారీపిల్లతోనే లోకమనుకొని జీవించుచుండిరి.

నిజముగా వరసగా ముగ్గురు మగపిల్లలు నాలుగు వత్సరములలో నా నూతన దంపతులు భూమిపాలు జేసిన తరువాత నీశిశువు జననమయ్యె నన వారికెట్టి ప్రేమముండునో ఆప్రేమనుగురించి వ్రాయమా లేఖిని చాలదుగాన పరిజ్ఞానవంతులగు మహాశయులు పోల్చగలరని వారిపైనే యాభారముపడివేసినాము. ఆయూరిలో తనబంధువులింట సత్యనారాయణ వ్రతమగు కతనపిల్లమేనమామతో పంపనై తల్లిగారు ఆభాషా దేవికి జడవేయుచున్నది. ఆసత్సులు ఆయజమానురాలిని వ్రతమునకు రమ్మనియెంతయో బాధపెట్టిరిగాని భర్త గ్రామములోలేని దగ్గరనుండియు మంచిచీరగాని తలంటుకొనుటగాని మానుకొని తొమ్మిదిమాసములనుండియుండ వారింటికెట్లువెళ్లును. నేను రాలేననివారికికొన్నిమాట స్పష్టముగాచెప్పి తృప్తిపరచి తమ్మునితో భామనుపంపెదనుఅనివారి కొప్పుజెప్పి పంపివేసెను. గావుననే పరుండిన పిల్లనులేపి జడవేయుచున్నది. ఆసమయముననే మరియొకరు పిలుపునకు వచ్చిరి. ఆయమతమ్ముడుస్నానము జేయుచుండెను. అక్కయ్యా అన్నయ్యయేడియనివచ్చిన యాతడమగుసరికిమళ్ళియెందుకువచ్చితివనాయనా, తమ్ముడుస్నానముచేయుచుండెను. అమ్మాయికిజడవేసినవెంటనే పంపుతాను. చెవుతానులే వెళ్ళు. ఇంకా పిలవవలసినవాళ్లున్నారుగా! యెండపాపము; చెమటలు కక్కుచుంటివి. యన హాతడు వెడతానని చెప్పిపోవునరికి తల్లిపిల్లలు ఈరీతిగా మాటలాడుకుంటిరి.

పిల్ల—అమ్మా, నేను మామయ్యయెక్కడికి వెళతాము.

తల్లి—వాళ్లింట సత్యన్నారాయణవ్రతము అందుకు.

పిల్ల—నువ్వురావు.

తల్లి—నేనురానుగా, నువ్వుమామయ్యవెళతారు.

పిల్ల—మామయ్య నన్ను ఎత్తుకోవుగావాలి.

తల్లి—ఎత్తుకుంటాడమ్మా;

పిల్ల—అడుగుమరి.

తల్లి—రానీ ! అడుగుతాను.

పిల్ల—అదుగోవచ్చినాడు.

తల్లి—మరిచిపోనమ్మా, తమ్ముడూ భావనెత్తుకొని తీసుకుని వెళతావుగదూ. అదుగోనే యెత్తుకుంటాడట.

పిల్ల—ఇక్కడ యెత్తుకుంటాడమ్మా, అక్కడదించివేస్తాడు.

తల్లి—ఎంతమాటకారివే. దించవుగగూడించిన తాతయ్యతో చెప్పికొట్టిస్తాను.

పిల్ల—నువ్వెందుకు రాకూడదూ.

తల్లి—నీతో చెప్పినగాని వీలుగాదా.

పిల్ల—నాన్న లేరనే.

తల్లి—నవ్వుచూ, అవునే నాన్నఉంటేవస్తాను, మరియింటివద్ద నెవరుంటారు.

పిల్ల—నాన్ననురమ్మనుమని దేమునికి దండము పెడతాను.

తల్లి—అలాగేదేముడూ, మానాన్నగారువస్తే మేము సత్యనారాయణ వ్రతముచేస్తాముఅని దణ్ణం పెట్టా.

పిల్ల—నాన్నకి వినుపిస్తోందే.

తల్లి—దేముడు మీనాన్నగారితో చెవుతాను.

పిల్ల—యేమని.

తల్లి—మీభాషతిన్నుచూచి దణ్ణంపెట్టింది. నిన్నురమ్మనుమని అందుచేతను వేగము వెళ్ళుపోమని.

పిల్ల—దేముడు నాన్నదగ్గరకు వెళతాడా?

తల్లి—నీవుదణ్ణపెట్టి వెళ్ళుమంటే వెళతాడు.

పిల్ల—ఆలాగైతే వేగంవెళ్ళి దేముడికి దండముపెట్టి మామానాన్నగారిని రమ్మనుమని చెపుతాను. ఇంకానువ్వుజడేవెయ్యలేదు.

తల్లి—ఇదుగో! అయిపోయినదియను మాటలసందడిలో జడవేసివేసి! ఈవేళఅల్లరపెట్టకుండా జడవేయించు కున్నానమ్మాయని లేచి నీళ్ళుపోసి కాటికబొట్టుపెట్టి మెడలోకంటెయు బంగారపుగొలుసు వేసి గౌనుతొడిగి చెప్పులుతొడిగి అక్కడ యేడకుమీ. అటు నిటు తిరగకూ; మామయ్యదగ్గరే కూర్చోయుని, సత్యం ఇందరఅమ్మాయి అనివానికివ్వగా అతడాపిల్లనెత్తుకొని సత్యంన్నారాయణ వ్రతందగ్గరకు తీసుకొని వెళ్ళెను. పాప మాయజమానురాలు గడపవద్ద నొక్కతయే కూర్చుండియున్నది. ఆమెమనస్సుఆసమయమునందది యొకవిధముగా నైపోయినది. ఇల్లుచిన్నపోయినది. తనభర్త ఇంటివద్దనుండిన నిత్యము సందడియే. పెద్దపెద్దవారువచ్చి కూర్చుందురు. అతను స్వరాజ్యవాదియైనను, కోపరేటివ్సంఘముతో మైత్రిగానుండును. గ్రామ్యభాషావాదియైనను గ్రాంథికవాదులతో స్నేహము, జాతీయపత్రికాసంపాదకుడైనను అందరినొకరీతిగా చూచుకొనువాడు. నలువురుపిల్లలతండ్రియైనను చిన్నవాళ్ళతో మైత్రిగానుండును. పద్యకవియైనను,నవలారచయితలభావముల ననుసరించుచుండును. కవియయ్యును పండితస్నేహము విశేషముగాగలవాడు. సుందరుడుగాకపోయినను, కురూపిగాడు, కానవాని వద్దకెల్లవారువచ్చుచుందురు. నిత్య మేదియో యొకప్రసంగముతో నుండెడి వాడు. ఆసందడియెల్ల నామె కొన్నిమాసములనుండి మరచి పోయినది! పిల్లతో కాలక్షేపముజేయుచుండెను. ఆపిల్లమామయ్యతోగూడా సత్యంన్నారాయణ వ్రతమునకొరకు వెళ్ళినది. 7-8 గంటలరాత్రివరకురాదు. ఒంటినెల్లుండునమ్మయనుకొనియే పంపెను. మామా పిల్లనెత్తుకొని వెళుతున్నప్పు డెన్నిమాసములనుండి మానాన్న గారు నిన్నెత్తుకొనలేదు. ఎట్లుమనస్సు ఒప్పినదియని మనస్సునకేలాగునే

సుకొనెను. పతిమనస్సునెఱిఁగినది గావున వానికిది నైజమోయని యూను
కొనియెను. భర్త పెట్టిన బాధలకాయిల్లాలుగనుక పడినది గాని మరియు
కరైన బలత్కారమున నురితీసుకొని చచ్చుటయో లేక నింకనేమియ
గునోయనువిషయము మాయనుభవమున మేమెఱుఁగుదుము. ఆయమ్మ
కు తలిదండ్రులు మృతినొందిరి. అన్నదమ్ములు ముగ్గురును అక్కచెల్లె
లొకతెయు గలరు. తనచెల్లెలు అత్తవారింటనున్నది. ఆమెకొక మగ
పిల్లడు. వేఱొక యాడపిల్ల ముగ్గురన్నదమ్ములు సంతానమంతులే. తా
నున్నయింటికి సమీపముననేగలరు. తల్లివీరిచిన్నతనమున మృతినొందు
టచేత తండ్రియే వీరినెల్లారుముద్దుగా పెంచెను. ఈవవురలో నామెపై
గలప్రేమ తండ్రికపారము తానుమృతినొందెను. కాలమునకొ సూర్య
తోసమానమగు వంతామెకిచ్చెను. భర్త శిరశ్ఛేదకుఁడని యామెపేర
నే యాధనము వ్రాసెను. కుమార్తెతోపాటు నాదివ్యభవనము గూ
డా నామెకొసంగెను. నేడామె యున్నదాభవనమే. భర్తయొక్క సంపూ
ర్ణగుణములన్నియు నా పతివ్రతామణి యెఱుఁగును కావుననే ఆతనియ
భిప్రాయమున కెన్నడభ్యంతరముచెప్ప నెఱుఁగదు. భర్త అంతకాను
వత్సరములక్రిందట మహాస్వతంత్రుడుగానుండెనువాఁడు. తనకుఁగలసర్వ
స్వమును, దత్తతజేసికొనిన వారివలన రాబడినసర్వస్వము కొన్నివత్సర
ములకే తగలేసివేసెను. పుట్టినింటివారిచేతను తనదత్తతల్లిచేతను పెట్ట
బడుభార్య వంటిబంగార మెల్ల నొక యూరునూసనులలో కర్చుపెట్టి
యుండెను.

ఒకసమయమున బ్రహ్మపురమున వేయిరూపాయిలును ! విజ
యనగరమున నైదువందలరూపాయలును విశాఖపట్టణమున నెనిమిది
వందలరూపాయలు ఋణముజేయ నవియెల్ల తనపిల్లనిచ్చినమేనమామ
తీర్చివేసెను. క్రమముగా పాండిత్యము విశేషించినంత దగ్గరనుండి
సద్గుణములును కనిపెట్టను వచ్చిన దగ్గరనుండి కీర్తియు. లోకజ్ఞానము

కలిగినప్పటినుండి సాధుశీల్ యను భార్యపైననురాగముకల్గినదగ్గిరనుండి నాపిల్లయు వసిసి సంసారమ స్థాపించున్నవి. గాని నిరంతరము పతివర్తనగలవారనియు, నెక్కడ నున్న సద లోకమనియు తన కవసరము లేని కార్యములను నెత్తిపై సనకున్దురనియు గృహస్థ ధర్మములు సంపూర్ణముగా నెరుగరనియు నమె నిత్యము విచారించు చుండును. యామె డామెతో చనువిచ్చి మాటలాడినప్పుడు వాని గురించి పరులు చెప్పుకొనుట వినినప్పుడును అతడన్యులతో సంభాషించుచున్నప్పుడు తనకుగలవిచారములన్నియు మరచి వానితోడిదే లోకమనకొని సంతసించు చుండెను. ఆమె చనువుకున్నదే గాని మిక్కిలిచదు వెరుంగునదిగాదు. భావమంత యునిల్పి యుత్తరము మంచిమాటలతో వ్రాయగల పాండిత్యమును, సులభమైన పద్యముల కర్థమునూహించి తెలుసుకొనునంతటి తెలివితేటలు గలవు. భర్త యంతటి యుదారస్వభావురాలు గాకపోయినను భర్తయువారను సరికట్టు సంకల్పము గలది మాత్రము కాదు. బంధుపోషణమును పతిభక్తియు; నప్పటిన ర్తనమును మృదువాక్యములు గృహకృత్య నిర్వర్తనమార్గములు ఎవ్వని నెట్టిరీతులచూడవలయునో యనునంతటి తెలివితేటలు గలదై యున్న నాయువతీలలామము ఆసమయమునందంత తెలుపుచేరవేసుకొని కూర్చున్నది. అక్కడ కిరగలికిగిందనుగల మత్తియూరులదొంతి తీసి తిరగలిమీదనున్న నిప్పుల్లో నెట్టిరిప్పి ఆకులవొంతులోనుండి కొన్ని యూరులు తీసి కట్టుకొనుచు యేమిదోపక తనలో తానిట్లు అనుకొను చుండెను. నిజమైన పతివ్రతగల కాంతలిక చేయవలసిన పనులేమున్నవి. ఇట్టివేగదా?

అట్లు యాయము యూరులు గుచ్చుతూ తనలో నిట్లనుకొను చుండెను. ఎంతపెంకిపిల్లవాడది. నత్యవాన్నరాయణమూర్తికి దండము పెడతాదట వాళ్ళనాన్ననమ్మనీ; ఆపిల్లకుబుద్ధియున్నదిగాని, వాళ్ళనా

న్నకు బుద్ధిపుట్టలేదుగాబోలు. యెక్కడనుంచిప్పు డింతవరకూ నక్ష్య
నారాయణవ్రతముచేయలేను. ఈసారి తప్పక చేయవలయును. వాళ్ళ
నాన్నగారావెంటనే వ్రతము చేస్తాను. అదేమిపాపమో వ్రతములని, నో
ములని, జపమని, తపమని, దైవమని, అమ్మవారని, ఇలాటివనమ్మ
రు. నేనెప్పుడైతే నోరుజారియున్నాను నీమొఖ అది తొంబదితొమ్మిది
సమాధానములు చెపుతారు. ఎన్నిసమాధానములు చెప్పినాసరే ఈప
ర్యాయము వ్రతముచేసి తీరవలయును. నామాట ఎదిసాగనిస్తారుగను
క నేను పూనికొందును. ఇంతవరకూ సింహాచలము వెళ్ళదామనుకుంటే
సాగలేదు. మూలనున్న ముండలుసహితము పదిసార్లువెళ్ళివచ్చిరి కా
నీకెంతువ్రతము లున్నవి. వరిసింహాచలం అభిషేకంచేస్తామని యెప్పుడు[illegible]మొ
క్కితిని. ఇంతవరకూ చేయలేకపోగా! పిల్లకు మొక్కునేటివరకూ
తీర్చలేదు. తప్పకుండా సింహాచలంవెళ్ళడమొకటి, అభిషేకంచెయ్య
డమొకటి సత్యనారాయణ వ్రతము చెయ్యడమొకటి వచ్చినవెంటనే
కొంగుపట్టు పట్టి నెరవేర్పించుకుంటాను. మాకిది ఒక్క సంకల్పము.
500 రూపాయలు కర్చుపెట్టితిరుగుచున్నారు. ముక్తియా? భక్తియా
దేశములుచూస్తారట! యేమిలాభంచరా! పోనీ కాశీ గయ ప్రయా
గ ఈక్షేత్రములు వెళ్ళకూడదా! దేశములు చూడకపోయిన వాడుమను
ష్యుడుగాడని చెపుతారు. ఎన్నిమాసములైనదిత్యాన్నాళ్ళు,, సభలకని
దేశములు తిరగడానికని పత్రికలకని చందాలకనఎక్కడలేనిడబ్బువస్తుం
ది. ఎవరియభిప్రాయమెట్టిదో వెఱ్ఱి యాలోచనలన్ని చేయుచున్నాను.
వివిధదేశములు ఆయాదేశాచారములు, వారివారి వేషభాషలు, వారివా
రిప్రవర్తనములు, వారివారినీతులు, ఆచారవ్యవహారములు, వారివారి
శాస్త్రములు, తెలుసుకొనవలెనన్నాను సంపాదించుట యెంతపని నా
మాన్యులకు చిక్కుతుందా.

తెలివితక్కువవాళ్ళ తిరుగుచుండెను. గాంధీమహాత్ముడు, లజపతి

రాయి, దాసు, మూళిన్య, షౌకతాలి మహమ్మదాలి, జిన్నా, మోతీ లాలు, అంతదాకేలా, ఆడవాళ్ళుచూడు సర్వదేవి సరోజనీదేవి, యెంతపూజ్యులై వర్తించుచుండిగో పైదేశములదాకా పోవనేల? మనదేశమున నెందరు దేశాభిమానపూరితులై, కారాగృహముల పడియుండిరి. చూడూ, యేమిజరుగదని. కొండా వెంకటప్పయ్యపంతులుగారు దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు. టంగుటూరు ప్రకాశంపంతులుగారు. ధనప్రాణములు ధారబోయుచున్నారు, ఈపాడుముండజాతికట్టి, బుద్ధులు పుట్టునా, యింతతినడం, కులాచారములని, తగువులని ధర్మములని పెట్టుకొని కిరాతులవలె దెబ్బలాడడం, ఇంతేగదూ, చదువా, సామూ, వీళ్ళకు అప్రస్తుతమనునదియే లేదుగదా, దేశభక్తియని, దేశమని, మనము మనుష్యులమని మనము జేయవలసిన పనులివ్వియని, తెలియుటయెట్లు? గావుననే ఈముండజాతి యింతఅధోగతి పాలుగాబడినది. అనాడు, కణపర్తి బసవయ్యగారు మార్గసహాయాచార్యులుగారు లేచి కొంతవరకు శ్రీమతీసుకొన్నారు. అవెనుక కొన్ని సంవత్సరములకు, నిరజనశాస్త్రి యని, అంజనేయశాస్త్రి యని, కొందరు బయలుదేరిరి. వస్తాకిమీాడాయన, కొంతపైకితీసుకొనివచ్చిన వాండెల్ల నన్నగిల్లిపోయనతరువాత, రామశాస్త్రి వీగులేచి ఈపాటియాలైన నాడుచున్నారు లేకపోతే అదిలేదు. చమవుకోరు! నాలుగక్షరమముక్క లేధర్మాశుమ్మనిమూలముగా నైనసువత్తే తగనంతగర్వము! ఈపాడుజాతికి మంచిదినములు మరిపట్టవు! అటు అతను, ఇటు ఇతను, కొంతవరకూ పూనుకోకపోతే ఈజాతిమూల బడవలసిదే! కాని మునుపటిముండాకొడుకులులాగ గాక వీరు కొంత దేశీయాభిప్రాయములు బట్టి సంచరిస్తూవున్నారు. వీళ్ళభిప్రాయములబట్టి సంచరించడము ఈ ముగ్గురువల్లనే గలిగినది.

తరువాత మరికొందరు నూతనులు బయలుదేరినారు గాని

ఇంకా బాగాపైకి రాలేదు. వస్తారు. ఈజాతి బాగుపడేదినములువస్తే జాతి కొరకు దేశముకొరకు పాటుపడేవాళ్లు పూర్ణాయుష్మంతులై ఆపదలు లేకుండాయుంటారు. సంతోషముగా పనిచేస్తారు, సర్వేశ్వరుడెంతకాలము కష్టపెట్టించును. ఇంతనుండి కరుణారసపూరితవీక్షణము లీజాతిపైని ఈదేశముపైన విడవడా, ఇంతలో ఈబాబుకూడా లేచినారు. ఇందుకు సంపూర్ణమైన పట్టుదలయుండ వలయును. పట్టుదలలేని కేకార్యమును గానేరదు. తగినంత పాండిత్యము, అందుకుతగినంత వాగ్ధాటి. అందుకు తగినట్టు లోకానుభవము, అందుకుతగినంతవిమర్శనము, అందుకు తగినంతనేర్పు, అందుకుతగినంతయోర్పు అందుకుతగినంత పలుకుబడి, అందుకుతగినంత సత్ప్రవర్తనము యన్నిగలవాడుగాని దేశమున కెన్నటికిని దోడ్పడ జాలలేడు. మాయాయన కిన్నియును గలవుగాని నేర్పుయింకను చాలదు. ఎదీ ఇంకచిన్నతనముగాదు. అదిపూర్ణలోకానుభవమునగాని చేకూరదు! సామాన్యమా అన్నియొక్క మనుజున కెన్నదుండవు. ఇన్నిగుణములు గలవాడొక్క మహాత్మునొప్ప మరియితరులకెట్లు లభియించును. ఆయమ్మ పూర్వకాలమున నెంతతపస్సు జేసినదో అట్టిమహాత్మును భర్తగా దొరకెను. అందర కలవడుమన్న నెట్లలవడును. పుణ్యమున పురుషుడును, దానమున బిడ్డలని మనపెద్దలను చుందురు. అట్టిగుణవతి యిల్లాలుగా బట్టియే ఆమహాత్మును సర్వభారతదేశమున వన్నెకెక్కి అందరిచేత పూజింపబడుచుండెను. నావంటి గయ్యాళియేమైన నెట్లుసాగును. కొన్నిమాసములైనదో లేదో ఎన్నోనిష్ఠూరపు మాటలాడుచున్నాను. ఆతడుకొన్ని వత్సరములు కారాగారమున బంధింపబడి యుండెను. ఆయమ్మగనుక అడుగులకు మడుగులొత్తుకొని సంచరించుచు నున్నది. ఇంకనొకముండకూతురైన ఆభర్తనెంత దెప్పునో మొతతిట్టునో ఆహా ధర్మపత్నులన్నచట్టివారే; ధర్మపత్నులు వారిచరిత్రములే భవిష్యత్కాలమున, పురాణములు.

ఎవరదిఅక్కడ, ఏమయ్యా! వుత్తరము లేమున్నవాయని యడుగునంత నే గుమ్మమువద్ద నిలువబడిన టపాలబంట్రోతు ఇందండి అమ్మగారు ఉత్తరమని యుత్తరమిచ్చి పోయెను. చటాలున నరుగుమీదకువచ్చి పోవుచున్న నాబంట్రోతును బిగ్గరగా బిలచి ఒక కవరిమ్మని అణావా నికియ్యగా నాత డిచ్చిన కవరుపుచ్చుకొని వేగవేగ కవరుచించి యుత్తరమిట్లు చదివెను.

సుగుణవతియగు ప్రియురాలికి యాశీర్వచనములు.

హిందూసుందరీ ! నీవస్తూరితో వ్రాసిన యుత్తరమును చూచి యమందానందము పొందితిని! నీవీమధ్యనాకు వ్రాసినయుత్తరములవల్ల కస్తూరియెంతయూ బాగుగ కుదిరినదని ముచ్చటపడితిని! మీ చెల్లెను చూచితిని! తల్లిపిల్లలు సురక్షితముగానున్నారు! సుగుణముల చేత నీకక్కగావలసినదనుచూ! ఆ భాగమట్లుండ నేనొకవిచిత్రనాటకము నిచ్చటనాడుచున్నాను. ఇక పన్నెండురోజులలో తప్పకవచ్చెదను! ఈనాటకమునకు పాత్రలన్నియును మనజాతివే! తారాశశాంక బిల్హణీయాదులను మించినకథ! మా శాస్త్రిగారియింటికికూడా వెళ్ళినాను! ఆ మెవృద్ధాప్యమునకు వచ్చినది! నిన్ను ముద్దులాడినానని చెప్పుమన్నది! ఆమాట వచ్చిచెప్పి చూపించెదను. కనులుగలవానికి మనసంఘమునగల దురాచారములు, దినమున కరువది పుంజీలు కనిపించును చిరంజీవిని తెలువనిఘుడియ లేదు. కంటియెదుటనున్నది. నిన్ననామిత్రుడొకడు గోవామామిడిపండు తెచ్చియిచ్చెను. ఫలముచూచుసరికి అమ్మజ్ఞాపకమువచ్చినది. కాగితముచుట్టిట్రంకులో పెట్టితిని. నేను వెంటనే రాలేదన్న తప్పునకు లజ్జించుచుంటిని. ప్రాజ్ఞురాలవగు నీవునానామాన్యపొరపాటును పొరపాటుగా తలంపవని నాయాశయము. చూడుమూ, జన్మించినదేశసేవసేయుట యేమానవధర్మము. కావుండినకులసేవమై

నను కర్తవ్యము. మహాత్ములయొక్కయు మహాత్మురాండ్రయొక్కయు జీవితములు నీచేత జదువబడుచున్నవేగదా !

ది. 10-8-23

ఇట్లు
నీప్రియుడు

పాపమ్మా రాజీవనేత్రి యుత్తరమును పదిసార్లు చదివెను. సులభముగా నెట్టివానికైనను ఒకమాటుచదివిన అర్థముగాగల యుత్తరమన్నిమార్లు చదువుటకు ఆయుత్తరమునగల యక్షరములు వరుని లిఖితములు గనుకగదా! సాగరంబునకంత ... వారిరాసి కంతములేదు. అదియునంతమైనది. పలుమార్గులా యుత్తరమునుగాంచి అతిసంతసముపొందెను. అందు 4 విషయములు ఆమెకుఆనందవార్ధిలో దేల్చినవి. నీడజాడలుగనిపెట్టి నాప్రియుడచే ... చెల్లెలు మోస్పువడసినదిగదాయనునది ప్రథమము. తనతండ్రి చెల్లెలునన్నుముద్దులాడితినని చెప్పుమన్నదట వచ్చిచెప్పి చూపింతు ననుమాటలోనున్న ముఖ్యార్థము. పిల్లపై నిగలసంతతానురాగము ... ఆరోగ్యము ఇవి, ఇక తక్కిన మాటలా; యథావిధులే. తన ... భావనను నందు పొందుపరచుకమ్మ. దానికి నిజముగా భాగ్యము ...వారలుండిన సుమారు వేయిపుటలుండునుగదా ! ఏమిన్న్యాదుపైనమాటలు ఎంతలేని భావము, ఎట్టికూర్పు నాప్రియకేతగునని యాసుందరీతిలకము సంతతానందవార్ధితరంగములను దేలుచున్నయది. నాన్నవద్దనుండియుత్తరమువచ్చినంతనే చదివిన మాటలన్నియును జ్ఞాపకముంచుకొని తానాయుత్తరము పట్టుకొని చదువుటపిల్లకు యాచారము. మాయమ్మ సత్యన్నారాయణమూర్తి దగ్గరకు వెళ్లుసరికి యుత్తరమువచ్చినది. ఇది సత్యన్నారాయణమూర్తిదయయే. అప్పక నామనోహరుడరుదెంచు. నిముసాలమీదచేయించెదను. మాయమ్మవచ్చి యుత్తరముచదువును. అని రవికయందాయుత్తరముదాచి యుంచెను. ఏమోవిచిత్రనాటక

ము. తారాశశాంకవిజయబిల్హణీయములమించినట్లున్నకథయు ? ఇది యేమో సంపూర్ణముగా తెలుసుకొన వలయును. ఇకపన్నెండురోజులు వాయిదాయున్నది. అదుగో వచ్చుచున్నది. రారానాయనా నాన్నగారుత్తరము వ్రాసినారా రా, అని ఎత్తుకొని నాయనెంతసేపైనదిరా, దేమునికి దండముపెట్టావా నాన్ననురమ్మనుమని ఇదిగో యుత్తరము.

౭

కా ర.

వేసవికాలమున విశేషజనము గాక 10మందికూర్చుని పోయినచో, పడవప్రయాణము మనోహరముగా నుండుననుట కావంతయు సందియములేదు. అంతేగాక కాలవవడ్డున, దరిదాపులతోటలుండినయింతకన్నగావలయు విశేషమేమి! అట్టిమనోహరమార్గము పాలకొల్లునుండి నరసాపురమునకు పోవుకాలువమార్గము, తప్ప రెండవదికాదు. ఆదినమున సాయంత్రము నాలుగుగంటల కిరువురు మాత్రమే పడవనెక్కిరి. వారి సన్నని గ్లాసుగోమల్లుచొక్కాలు, చేతిని పేన్నేత్రాలు, కళ్ళకలంకారముగుబిళ్ళజోళ్ళు, కాలికి నల్లజోళ్ళు, చేతిని సిల్కుబొట్టురుమాళ్ళు పైని సన్నని సిల్కుకండువాలు, నల్లని సన్నంచుగల సన్నధుపంచెలుగట్టి, తమాషాకాప్రుపువిన్నా, చేతిచిటికెనవ్రేలను వజ్రపుటుంగరము లనబెట్టి సగర్వభావయుక్తులై యున్న వారిచర్యగాంచగా జమీందారుపిల్లలుగాని, లేక యున్నతోద్యోగవంతుల కొమరులనిగాని మూఢులు చెప్పకపోరు. వారిరువురుమాత్రమన్నదమ్ములనిచూపరులనుకొందురుగాని, సొంతసాటుకారముకాదు, అందునొకని చెల్లెలను రెండవవాడు చేసుకొనుటవల్ల బా

సమరుదులగు టట్లుండవారిరువురును మేనమామ మేనత్తకొడుకులు. వారిముఖారవిందములు చూపరులకు భ్రమింప జేయుచున్నవి. గాని యొకడు చామనిచాయశరీరముకలవాడు, రెండవవాడు తెల్లని శరీరచ్ఛాయగలవాడు. అందు తెల్లటివాడు రామారావు. ఆతనితండ్రి సబ్బ—లక్టరుపనిచేసి పించనితీసుకొనుచున్న లక్షాధికారి. ఆతనికా రామారావు తప్పమరిసంతానములేదు. రెండవవాడు వానిమేనత్తకుమారుడు సుబ్బారావు. వాని చెల్లెలునే రామారావునకిచ్చిరి. రామారావు బావమరిది యగుసుబ్బారావుతండ్రి నాటిజర్మనియుద్ధమునందు మృతిపొందెను. ఆతనితల్లికూడా మరణించెను. అంతదగ్గరనుండియు మామగారి ఇంటివద్దనగా తాతగారింటివద్దనే యుండిరి. ఇరువురు సహానముగా బియ్యే చదువుచూ వేసవి శెలవులలో తమ స్వంతగ్రామమునకువచ్చి పాలకొల్లు వచ్చి, నరసాపురం మయుదు నెళ్ళుచుండిరి. స్వకుమారునికంటె సుబ్బారావుపైని వాని మేనమామకు విశేషముగు ప్రేమను. కారణమే మోమాకంతగా తెలియదుగాని, ఆగ్రామవాస్తవ్యులగు సజాతీయులకు, వారికినిసంబంధబాంధవ్యములుగాని, భోజనప్రతిభోజనములుగాని లేవు. అదిసమకూర్చుకొనవలయునని, ఆనాగభూషణరావు ఇనెస్పెక్టరుగా నున్నదిమొదలు, కంట్రాక్టరుపనివచ్చిన వరకు, కాకినాడ, బందరు, రాజమహేంద్రవరం, అమలాపురం, గుంటూరు, విశాఖపట్టణం, విజయనగరం మున్నగు పట్టణములలో ప్రయత్నించెను గాని సాగలేదు.

అందుచేతనే అతనిమేనల్లునకింతవరకూ వైవాహికములేదు. ఈతనికి తగినసత్కులముల పిల్లను జేయవలయునని సంకల్పించుకొనెను. సాగకవచ్చినది. ఈమా సబ్కలక్టరుగారగు కారణమున ఆగ్రామమున వీరు చెంచెలినసంద, సందనిం పందిగానుండెను. ఎవరైన మనిషిని చంపివేయవలెనన్న చంపివేయుగల యంతటి పలుకుబడితోను సమర్థతతో వర్తించుచుండిరి. వారిమాటకు ప్రతియుద్యోగస్తులు జవదాటరు. అ

స్థితిలోనున్న వారిరువురు నా డింగీలో సిట్లుపీలానముగా గూర్చుని యుండిరి. రెండవ వారెవ్వరును లేరు. కలాసులు డింగీలాగుచుండిరి. లాగుటతో నరియా......

“జోడుకొయ్యలోడమీదే సిరిసిరిమువ్వ,
జోడగ్గిపెట్టెలంపినానే సిరిసిరిమువ్వ.”

అని వారు పాడుచు నా డింగీలాగుచుండిరి. వారిరువురు సిజరుసిగర్లు కాల్చుచుండిరి. అందు సుబ్బారావునకు రామరావున కిట్లు సంభాషణ జరుగుచున్నది.

రామా—సుబ్బారావు తుదకా సంగతేమైందిరా.

సుబ్బా—స్వాధీనము కానట్టు కనబడదు.

రామా—నీ మొఖం చేతగానివాడవు.

సుబ్బా—బాగుంది యేమి చెయ్యమంటావు.

రామా—ఆ వెధవను మరిగింది గాబోలురా?

సుబ్బా—అహా! వాడు చూచుకుంటున్నాడు.

రామా—మన మూరుకోవలసినదేనా?

సుబ్బారా—వూరుకొనక చెయ్యవలసిన కర్తవ్యమేమున్నది.

రామా—కర్తవ్యమా నీవు ప్రయత్నించుచున్నావని యూరుకుంటినిగాని లేకపోతేనా?

సుబ్బా—ప్రయత్నించుచున్నానులే మరి సాగినది కాదు.

రామా—తంతే సరి! అక్కడనుండి, మనసామ్మే.

సుబ్బా—ఎవరిని.

రామా—వాడినే.

సుబ్బా—వాడిని తన్నడ మొక గొప్పయా అరనిమిషం మీద.

రామా—తంతే మళ్ళీవస్తాను.

సుబ్బా—మరి యేమి చేస్తాము.

రామా—లేకుండాచేనేస్తే మరిబాగుండును.

సుబ్బా—నిజమే! లంజ! అంతనుండి స్వాధీనమయిపోతుంది.

రామా—ఇకనువ్వు పరస్పరముగా నూరుకో. వాడి సంగతి నేను చెవుతాను.

సుబ్బా—కాని.

రామా—దానిని నేను స్వాధీనము జేస్తాను గాని, వుంచేసుకుంటావా.

సుబ్బా—తప్పకుండా—

రామా—తరవాత పాపముదాని చెడగొట్టబాడమనుమా.

సుబ్బా—మరిచెడకొట్టుటేమిటి, అది స్వాధీనమైతే మరి పెళ్ళిచేసుకోను.

రామా—నిజమేనా.

సుబ్బా—ఇందుకుతప్పితే మాత్సశోహం.

రామా—మాత్రిదోహిం మాటగాదు. మనస్సుచూచుకో.

సుబ్బా—ఎందుకు కానిస్తు చూతాను.

రామా—సరేకాని, నీవంటావు మరచిపోతావు! నేనావనిలోనుంటాను.

సుబ్బా—ఉండవోయి.

రామా—మరియీపవిత్రావనమాత్రిమొక్కడ నెత్తకును. పరస్పరముగా నూరుకో మని రామారావును సుబ్బారావును మరకొన్ని మాట్లాడుకొనుచు నాడింగీమీద కూర్చుని నానావిలాసములు చేయుచుండిరి. మెల్లగడింగీ నరసాపురం సాయంత్రి 6గంటలకు చేరుకున్నది. డింగీ కొయ్యనుకట్టివేసిరి. నరసాపురంనుండి కొన్ని డింగీలు పాలకొల్లు వెళ్లుటకు బయలుదేరినవిగాని, ఆడింగీ అప్పుడేవచ్చెను గనుక బయలుదేరలేదు. రామారావు సుబ్బారావు, వూరిలోనికి పోయి గంటకావ

చ్చినది. ఇంతనాడింగీలన్నియును పాలగొల్లుచేరిపోయినవి, ఒకడింగీయైనలేదు. ఆహా ను ఆసమయమున నే యొకనూతనపురుషుడు ఆడింగీవద్దకు వచ్చి ఒరే కలాసు; ననుడింగీమీద కూర్చునిచ్చెదవాయని యడుగు నంతలో వారిద్దరువచ్చిరి. వీరూరు తమదియని యానూతనపురుషుని ప్రశ్నించిరి.

నూతనుడు—మాది నెల్లూరండీ.

సుబ్బారా—ఇక్కడకేమిపనియుండి దయచేసిరి.

నూతన—మాతమ్ముడు చెప్పకుండా వెళ్ళిపోవచ్చెను వెతుకు తుంటుమి.

రామా—కనిపించెనా?

నూతన—నున్న రాజమహేంద్రవరమువచ్చెనట! నిన్న నరసాపురంవచ్చెను! ఈవేళనిప్పుడే ఏదో డింగీపై పాలగొల్లు వెళ్ళెనట. నెలరోజులనుండి వెతుకుచుంటిమండీ!

రామా—మీరు వేగం వెళితేదొరుకుతాడు! పాపండింగీ లన్నీ వెళ్లిపోయినవి. మాడింగీమీద కూర్చోండి.

నూతన—అల్లే, ఇక్కడఅయునున్నరకు డింగీలు వదలివేస్తారా!

సుబ్బారా—సుమారు గంటలోపుగా విడిచిపెడతారు. మా స్వంతకలాసులు మాస్వంత డింగీగనుక నుంచితిమి. కారులున్నవి. వెళ్ళలేకపోయేరా ? కారుమీదఅలిరండీ;

నూతన—తామెవ్వరు బ్రాహ్మణులా ?

రామా—కాము

నూతన—తమయింటిపేరు.

రామా—గొడపల్లివారు.

నూతన—తమపేరు.

రామా—రామారావు

నూత—అతనుమీతమ్ముఁడుగారా.

రా—కాదు మాబావగారు.

మా—వారిపేరు,

రా—సుబ్బారావు

మా—సరే అని ఆసింగీపై కూర్చుని యుండెను. వారుకూడా డింగీనెక్కి కూర్చుండిరి. తనసంచిమాత్రము తలక్రిందపెట్టుకొని యా నూతనపురుషుడు చుట్టకాల్చుచు పరుండెను. అందులో రామారావు త మరెవ్వరండీ యని వానినడుగగా కోమట్లమని చెప్పినంతనే యాతిడిక వానితో మాట్లాడనంత యనవసరము లేకపోయినది. కలాసులు,

,, మా కెందుకీ భారమయ్య ; దేవ మా కెందుకీ భారమయ్య,,

అనిపాడుచూ డింగీలాగుచుండిరి. చల్లగా గాలివేయుచున్నది. లో తుగా డింగీనడుచుచుండెను. పాప మాషావుకారు మార్గాయాన నిమగ్నుడగుటచేతగాబోలు పండుకొనియెను.

రామా—వాడీపేరు.

సుబ్బా—ప్రకాశము.

రామా—ఆ వెధవ దరిద్రుడు వాడిపై కన్ను వేసెను.

సుబ్బా—వాళ్లువాళ్లు నొకజాతిగదూ.

రామా—మనము మాత్రము గాదూ.

సుబ్బా—వాళ్లువాళ్లు ఒకవహి. మరిచితివి.

రామా—అలాగనను.

సుబ్బా—దానికి చిన్నప్పుడే భర్త చచ్చెనుసుమా.

రామా—ఇంతివరకూ జాగ్రత్తగానే యుందిరా.

సుబ్బా—ఈ వెధవ దానిని మరలువేసాడు.

రామా—చేతగాని మాట్లాడకుమరి. అంతకుముందునుండి నీవు ప్రయత్నము చేయుచుండలేదా ?

సు—చేస్తున్నాములే.

రా—వాడింటిపేరు.

సు—కే॥ పాత్రికాళంగావాలిరా.

రా—లంజకొడుకును 10 రోజులలో చంపుతాను చూడుమరి. అక్కడనుండి యదియేమిచేస్తుందో చూస్తాను.

సుబ్బ—అందాకవచ్చినగాని సంగతులు కుదురవు. అని వారు జేబులలోనుండి సిగరెట్లుతీసి నోటబెట్టిరి. అగ్గిపెట్టిలేదు. మరిచిపోతిమిరా! అగ్గిపెట్టెనుకొన్ని మని రామారావు సాహుకారిగారిని లేపెను. సాహుమాతను నిదరపోవుచుండెను. సుబ్బారావువానినికొట్టి లేపనాతడు త్రుళ్ళిపడిలేచి ఏమండియుని అగ్గిపెట్టి నిమ్మని అడిగిపుచ్చుకొని వారు సిగిగెట్లు కాల్చుకొని పాతకును చుట్టముట్టించుకొని బాతాకానీకొట్టుచుండిరి. డింగీలాగువారు ఆగాలిలో నా వెన్నెలలో పాటలుబాడుచుండిరి. చుక్కానిదిప్పువారలు మొగముపెట్టుకొని కూర్చునియుంటచే వీరిమాటలాతనికినిని యుండలేదు. సాహుకారుగారును రామారావుసుబ్బారావులునూఅక్కడతోటల ప్రస్తావనచేయుచుండిరి. ఇంతనా గాలిరివటలవల్లకలాసులుపాడుచున్న పాట చల్లగా వినుపించుచున్నది. ఆకలాసులు రకరకములపాటలు బాడినారుగాని ఆతని చెవికింపుగావినిపించలేదు. అంతకలాసు భారతమాతపాటలు బాడినారుగాని ఆపాటసాంతమైనప్పటికి పాలకొల్లురేవువద్దకరగిఆగినది. మువ్వురుదిగిపోయిరి. అప్పటికి రాత్రి 8 సుమారైనది. ఆతడూరు దిరుగబోయెను. అంతవరకూ మువ్వురు సమముగనేవెళ్ళిరిగాని ఆసందిలో దివ్యమైనయొక మేడలో వారు ప్రవేశించినానందునుండి మరియొక వీథిచేరికొనియూరేయెల్లతిరిగి ఆకోమటి తానేకార్యమునకొరకు పాలకొల్లులోదిగెనో ఆకార్యమువాని కాయూరులోన నానాకూలముగానందున ఇకనిక్కడయుండుటధర్మేతరమని వెంటనే పడవలరేవునకువచ్చి యటవిడదవోలు

పోవుమేలుబోటునెక్కి తానుపోయెను. ఆతని భోగభాగ్యములు మనకు దెలియవుగాని సుబ్బారావు రామారావులవంటివారుగానే కనిపించుచుండుటచేత నీతడుధనమునసో! వర్తకమునో! ఎందునో! సమర్థుడగునని చూపరులుపోల్చకపోరు.

౮

పన్నెండుగంటలకు తలుపు.

రాత్రిపన్నెండు గంటలైనది. ఇరువు రామార్గమున పోవుచుండిరి. ఒకడుస్థూలకాయుడు రెండవవాడు కొంచెము సన్నముగానుండెను. ఆస్థూలకాయుడు నిజముగా కోకవస్త్రాదులాగుండెను. వానివేషభాషలన్నియు నీచముగానున్నను మరికొన్ని గురుతులవల్ల బ్రాహ్మణుడనకతప్పదు. రెండవవాడు బ్రాహ్మణుడుగాడు గాని తెలగాబిడ్డవలెనున్నాడు. వారిరువురు మాత్రమామార్గమునుండి వచ్చుచున్నారు. పన్నెండు గంటలరాత్రిసమయమున నితరులెవ్వరుందురు. అట్టిమార్గస్థులుందురు. ఆమార్గస్థులైనను వారికి కంటబడలేదు. ఆమార్గమునకు నాదిపమువారిరువురే. వారురాజమహేంద్రవరమునుండి మారుపేరులాకుదిగివచ్చుచున్నట్టు మాత్రమునిశ్చయింపవలసియున్నది! వారిలోవారొకరికొకరు ఒరేయని పిలుచుచుకొనుచున్నారు! వారుగ్రామమింకను చేరునట్టులేదు. వారా బోటుదిగి అప్పటికొక పావుగంటమైనది. మరిగంటనడచినగాని గమ్యస్థానముచేరరు. వారిప్రసంగములు ఒకదానికొకటి సంబంధింపకున్నందున వారిస్థితి నాసమయమున ననుమానింప తగ్గదేగాని కొన్నిమాటలలో తెలివియున్నట్లులే మాటలాడుచున్నారు. అంత ప్రమాదములేదుగాని బోధపడుచున్నది. వారిరువు రేకమైన పదిమందిని

కొట్టగలరని మాభిప్రాయము. అందు ఆవస్థాదావలెనున్నవాడు పశుప్రాయుడు. రెండవవాడు వానికి మించినంతటివాడు. వారిసంభాషణమున కొన్ని వారికే యర్థముగాని సంగతులున్నవి. పరులకెట్లర్థమగును. నిడదవోలునుండి రాత్రిపన్నెండుగంటలకు మూరుటేరుమేలుబోటు వచ్చును. అది మరుడ పన్నెండుగంటలవాన్నరకు మనుజులనెక్కించుకొని తెల్లవారుమేలునకు టపాసిచ్చును. పన్నెండు గంటలలోపునే వచ్చి నరసాపురం పాలకొల్లునుండివచ్చిన మేలుబోటు దానికిటపానందియ్యవలయును. గాని పన్నెండులోపునగాని వచ్చి మూరుటేరు చేరు. నరసాపురంబోటు నిడదవోలునుండి వచ్చినమేలుబోటుకై వేచియుండవలయును. వచ్చునా వెంటనే పాలకొల్లునరసాపురంబోటు వారుదానిపైనుండిదిగి దీనిపై నెక్కుదురు. నిడదవోలు పోవువారు దీనినుండిదిగి దానిపైనెక్కుదురు. వాళ్లుటపాలు మార్చుకొందురు. నిడదవోలునుండి బోటునీడ్చుకొని వచ్చిన కలాసులు నరసాపురంబోటు నీడ్చుకపోదురు.

నరసాపురంనుండివచ్చిన కలాసులు నిడదవోలు పోదురు. గాన నొకవాపుగంటకుముందు మూరుటేరు లాకులవద్దకు నరసాపురంనుండి వచ్చిన మేలుబోటువచ్చును. వారునిడదవోలునుండి వచ్చుచున్న వారగు కతమున పన్నెండుంబావకు సింటికిరాలేరు. ఈయువ్యక్త పరిస్థాపనతో తూలిపోయి నడుచుచుండిరి. వారివ్యవహారమును పరికించగా నిజముగా గమ్యస్థానముచేరుదురని తలచవారటకొనరు. వారుకిత్తంరాత్రిబయలుదేరి పగలెల్ల రాజమహేంద్రవరమునుండి సాయంత్రం 6 గంటలకు నిడదవోలు మేలుబోటునుండి వచ్చుచుండిరి. వారుకిత్తం రాత్రి 12 గంటల మేలుబోటునుండి తెల్లవారునకు రాజమహేంద్రవరము వెళ్ళియుండిరి. కాని వారుస్వగ్రామమున నొక్కనవలుమాత్రమే లేరు. మనసాంబశివరావుగారు మకాముజేసిన పండితమండలి యును గ్రామమున నొకవీథిలోనుండిన నొకయిల్లు ఆరాత్రి పావుదక్కువ

పన్నెండుగంటలకు తెరవబడినది. ఆతెరువబడిన యిల్లును నాడా తెల్ల వారజామున పాలకీలో తదుపరి యిల్లున నొకటే. దీపము మాత్రము లే దు. ఆగుమ్మమునకుముందు పెద్దవర్లైపందిరిగలదు. గుమ్మము వద్ద ని రువురు ఇట్లుమాట్లాడుకొనుచుండిరి. ఇప్పటికి పదినెలలువచ్చునని నీకెల్ల దెలియును. నాతో నట్లుచెప్పి వెళ్ళినారుగనుక, దయయుంచుము అని ఆసుందరి నాతడు ముద్దుబెట్టెను. నాయందు మీదయయే యుంచుడ ని యీవిరిబోడివానికి మోసమానెన. నేనుచెప్పినమాటమరవకుడుఅయ్యగారు అట్టివారే నుమండీయనుని అని చెప్పెను. దైవమున్నాడు కాదాయని అతడనెను. వాడాబింబాధరినింకొకమారు ముద్దుబెట్టెను. అది వాని చెక్కునొక్కిమరియొక మారుముద్దుబెట్టి తలుపువేస్తాననియెను. మం చిది యని వాడుతప్పుకొనివచ్చి మెల్లగ తనస్థానమునకు చేరుకొనియెను. ఒంటిగంటన్నరయైనది. ఒకడువానితానుకూ అన్నా అనిచెప్పి మరికొం తముందునకు పోయెను. తరువాతనున్న వాడిందొక తెరచిన తలుపు తట్టి పదిసార్లు బిలచెను. చటాలున వచ్చి తలుపుతీసెను. వాడులోనికి పోయెను. తలుపుమూసివేసినారు

తెల్లవారినది! ఆడవాళ్ళు పాచిపనులు చేసికొనినారు! ఆదిన మున, పండితమండలిలోనే మనసాంబశివరావుండెను. సాంబశివరావు ఆనాటి సాయంత్రముననే తన బావగారింటికి వెళ్ళి అప్పటి కప్పుడే వచ్చివేసినాడు! తనబావగారియింటివద్దనే యుత్తరమువ్రాసి అన్నూరు టపాలో వేసెను! వాళ్ళబావ నీపెళ్ళాం నీకూతురు నిమ్మళ్ళంగా యు న్నదాయని జ్ఞాపకం చేయుటవల్ల ఆదినముననే భార్యవ్రాసిన యుత్తర మువల్ల తనకాదినమున తీరిగానున్నందువల్ల. వెంటనే జవాబువ్రాసి పంపెను. అప్పటికి మూడురోజులైనది. సాంబశివరావు అన్నూరువచ్చి 7 రోజులైనది! ఆయుదయమున నతను లేచుసరికి అరగంట జాస్తియైనది లేచి కృత్యములు నెరవేర్చుకొనుసరికి ఒక నౌకరి కేకవేసియిచ్చెను! అది

...మున గనకెక్కడనుండియు నుత్తరములులేవు, రేఖగాని వారపత్రిక లురావు. ఆవేళ నొక్క యాంధ్రదినపత్రికమాత్రమే యున్నది! ఇంద్దె ననుండైనా లేదాయని యనుకొనుచు పైకివరుచింపి! రెండవది! మూ డవది! నాల్గవది! ఐదవది! వరసగా చూచుటకు విధేయత. అను పె ద్దయక్షరములతో నున్నది ఇదిగదాయని నిశ్చయించి ఇట్లు జదువనారం భించెను.

తాము వ్రాసిన వుత్తరము మాత్రమున్ను గురించి వ్రాసినది మాత్రమగును! అది నాకే యందినది! మీ వ్రాతనుబట్టిచూడగానన మాన పాండిత్యధనులనియును! నిరంకుశ కవులనియును! సంఘసంస్కార బద్ధకంకణులనియును! విమర్శనాపరులనియును, ముప్పది4 వత్సరములు మించని ప్రాయము గలవారనియును! రసికవతంసులనియును. తెలుసు కొంటిని. తాము వ్రాసిన సంగతులలో నొక్కటియైన నసత్యములేదు నేను మీవలన తెలిసికొన్న విషయములు మాత్రమే క్రొత్తదిగాని వారు న శిష్యప్రాయులగుటకదియే కారణము. నామేలుకొరకు మీరు కలుగజేసికొనిన దయాపూరితమగు యుపారశ్రమకు విధేయతపూర్వ కముగా మీపాదములకు శిరసాష్టాంగనమస్కార సహస్రములు. తమనామము తెలుసుకొని తమ మూర్తి స్వప్నము చూతునో య ని నామనమెతయో తొందరపడుచున్నది. మీ యాశీర్వచనము నచిరంజీవినగుదునను నమ్మకము సంపూర్ణముగాగలదు. రావు..... తెలివైనవాడే. మనిషినిపోల్చెను. బ్రతికిపోయినాను, పాపము బాల్యు డు అనుకొనుచున్న యంతలో గున్నమ్మ, వెండిగిన్నెతోపట్టుకొ నివచ్చినది. రెండవపళ్ళెములో వితంతు దోసెయు పెరుగుపచ్చడిని తె చ్చినది. ఇరువురు వానివద్ద నిలువబడిరి. గున్నదూ, నీవుప్రొద్దున్నే వ చ్చితివిగా బోలు మాయింటికి? వచ్చి ఒక్కతెను చేయలేననిరమ్మనుమని అత్తయ్యపిలచినది వచ్చినాను, అయ్యో నిష్కారణముగా మిమ్మిద్ద

ని శ్రమపెట్టుచున్నాను గానా ! యనుసరికి గున్నను నేను మూడు నాలుగురోజులనుండివచ్చి ఇక్కడనే యుండామనుకొనుచుంటిని లోక ముగదూ అనివెరచితిని. నిజమే మీయత్తగారును, నువ్వును లోకము నకు చాలావెరచి ప్రవర్తించుచున్నారని నాయనుభవమున నేనుకనిపె ట్టితిని. అని యాతడనుసరికి ఇంక నామాటయెత్తవద్దనుమా ఎత్తితెబా గుండదు అని ఆవితంతు వానిబుగ్గపై నొక్కపోటు పొడుచునంతనే ఏ మే యెంతమోటుదానవు. ఎంతగట్టిగా పొడిచితివి. అని గున్నను వాని బుగ్గసవరించి ముద్దుబెట్టినది. మీయిష్టము వచ్చినట్లు చేయుండి పొడవండి కొట్టండి తిట్టండి, అత్తలచే దెబ్బలుదింటె అల్లునకు ఆయుష్షధికమట, ఒకవరసచేనాకు మీరిరువు అత్తలే, అందుచేనుం కావరసేముంది,గాని ఎవరిచేతనైన నేమనిపింపకండి అనుసరికి ఆవితంతు ఎ తగనునువాడే, యెన్నిమాటలెరుగునే యనువరకు ఎంతగనునువాడు కాకపోతే అనుస రికి , ఎమిఏమి ఎంతగనుచు పాడనిగాకపోతే ఏమిచేసితిని. నాగను దు దసమేమిపోల్చితిరి అని సాంబశివరావును గున్నను యుప్మాయి నా లుగు దోసెలు మెల్లగ దినివేసెను. గున్నను చెంబుతో నీళ్ళిచ్చినదిం వితంతుగ్లానుతో కాఫీనిచ్చినది కాఫీద్రావెను. నీళ్ళతో చేయి మునోరు కడుగుకొని వితంతు పైటచెంగుతో చేతులును, గున్నను పైటతో మూతియు మనుచుకొనుని చుట్టముట్టించుకొని, ఆంధ్రపత్రికా సాహిత్య తానుబంధము చదువుకొనుచుండెను.

ఉత్తప్పుడెన్నిమాటలైన పాటలాడునుగాని పేపరుచదువుచు న్నప్పుడు మరికన్నునైన విప్పడమ్మా, అని ఆవితంతు గున్నముతో రా సోదమని పిలుచువరకు అక్కయ్య వెళిపోతానే అమ్మకోపం పడుతుంది నామాటవిను అనుసరికి అమ్మతో చెప్పిగాదు నిన్నుతీసుకొని వచ్చినాను నువ్వు అల్లావాగచేస్తావని అమ్మచెప్పిందిగాదు. నాయంత్రం వెళ్ళుదు వుగాని అని యుంచబోవ నదియుండదని ఇరువురు ఆగదనుండి తప్పు

కొని దొడ్డికివెళ్లెను. అవిశంతు తన తల్లిదగ్గరకుపోయి చూడమ్మా చెప్పి తీసుకునివచ్చేను సాయంత్రం వెళ్లుచున్న గాని అంటే వెళ్ళిపోతుందట. ఆ లావ్వనేను బాగాచేయలేను, ఇవిచేస్తుందట, వదిన చెప్పినది చూచినావా యనుసరికి ఇప్పుడు వెళ్ళకమ్మా సాయంత్రము గానిపోతే రేపువెళుదువు గాని మేము పెద్దముండల మయిపోయినాము. మావంటలు మాభోజనాలు ఇప్పటివాళ్ళకు పనికిరావు. బూరెలు గారెలు ఒబ్బట్లు అప్పాలు లు పచ్చిపప్పు చంద్రకాంతలు తిమ్మనం మాకాలంనాడు వండేవారం. ఇప్పుడావంటలు పోయినవి. ఆలాగ తినేవాళ్లు పోయినారు, నేను చక్రిపొంగలి, పులిహోర, దధ్యోజనం, నేతిపునుగులు, అల్వా, సగ్గుబియ్యం క్షీరాన్నం, పుర్వాలు, ...లాలు, పూరీలు అదేమో దిక్కుమాలిన పేరులు నూరుతిన్నా కడుపునిండుతూ దాకాలనిస్తుందా. అవిమైన నాపిల్లలు తింటాడా ఒకటి రెండింటితో పం. ఒకటి ఇంతకాఫీదాక్షివనప్పుడేమైనాను పుట్టుకుంటాను. లేకపోతే అదిలేదు, అన్నమైనపసిపిల్లడంత తింటాను. అందులో బాగుండకపోతే అదీలేదు. మాకావంటలు చేతకావు. నువ్వు పూర్ణమ్మ మాత్రం మేచేతనైన వాళ్లు. మాకోడళ్లు నాకంటెను వెట్టియులైతారాలు. వెళ్ళపోకమ్మ నేనువెళ్లిమీయమ్మతో చెపుతాను అని గునగునలాడుమని చెప్పి గున్నమతల్లితో పూర్ణమ్మ తల్లి చెప్పటకు పోయెను. ఆవిశంతు పూర్ణమ్మ. మసాంబశివరావు. పత్రిక చదువుచుండెను గాని ఈమాటలన్ని వినుచున్నాడు. హా హా లోకముమిక్కిలి ధర్మేతరముగ నున్నదని యాతను సంపూర్ణముగా తెలుసుకొనెను.

ఆకుటుంబముసంగతి యాతనుతెలంచుకొనియెను! వీరిలో పురుషులమాయకులని నిశ్చయించెను! స్త్రీలుగడుసువారనిసిద్ధాంతముచేసెను! తుదికి యెట్లు పరిణమించునో యనుకొనుచుండెను! ఇంతలో నాముసలిదివచ్చి అన్నపిల్ల, మీయమ్మనిను కోపించునా ఇంత కాలము పెరిగిపెద్దవాళ్ళ

మైనా మాగాని మూకోడళ్ళకలాటి మనోమాలిన్యములు లేవు, బాబున్న న్నాళ్ళుంచండి. ఒకర్తె తేమని పదిమాట్లుచెప్పినది! యెంతకాని పిల్ల లక్షా! పైవాడను కున్నారేమక్షా! మీమేనల్లుడు! మాయాయన, వాళ్ళతాత పినతండ్రి పెదతండ్రి కొడుకులు, బసవయ్యకిద్దరుకొడుకులట. ఒకని పేరు వీరన్న. ఇంకో కాతని పేరు సాంబన్న. వీరన్న మా మామ. సాంబన్నవాడితాత, వీరన్నకు మీతండ్రులు నలుగురన్నదమ్ములును, సాంబన్నకు, ఆబాబుతండ్రులు ముగ్గురును, ఆసాంబన్న పెద్దకొడుకు కొడుకే ఈపిల్లకు, మీకు మేనల్లుడవుతాడు. మేముసింహాచలం తీర్థము వెళ్ళేటప్పటికి నాలుగేళ్ళవాడు. సాంబన్నపేరు ఇతనికి పెట్టినారు, సాంబశివ రావుని మూచితివా, అనిపిల్లమ్మనా చేతికిచ్చినది. ఇతనికోసం తల్లితండ్రి. పెంచుకున్న తల్లితండ్రి, మేనమామలు పిల్లనిచ్చినమామయె తవిచారించేవాళ్ళంటే అంతవిచారించేవాళ్ళు, ఇప్పుడు చూచావా, వోమంటోంది, ఎక్కడకెళ్ళినా సవ్వారీయేనట, ముజులబండేట? మోటారుకారేనట వసభలోను ఈబాబుమాటేనుట రాజులుకూడా. ఈబాబుమాట పైనేతిరుగుతారట. మనిషిచూచావా ఎంతనెమ్మదో, ఎంతమాటకారో, ఎంతబుద్ధో యెంతచదువో, గణిస్తున్నాషట యమ్మా, కుండలేకొండలాతాయి. మనకుటుంబానికి వీడొక్కడే పేరుతెచ్చినాడు, ఎవడింత పేరుదెచ్చిన వాడేడి, ఆతల్లియెంత అదృష్టవంతురాలు. ఆతండ్రియెంత అదృష్టవంతుడు. చేసుకున్నభార్య యెంత యదృష్టవంతురాలు నేనెన్నాళ్ళనుంచో చూడాలనుకుండేదానను. ఈనాటికి ఈరాళ్ళుడున్నాయిగనుక చూడడానికివచ్చేను. మనమున్నామని తెలవదట! యెవ్వరో చెప్పితే వచ్చినాడుమనకుటుంబానికే గాను, మనవంశానికే పేరుదెచ్చినాడు ఇలాటివాళ్ళు ఈపల్లిటిముండవ్వారుఎందుకు వస్తారమ్మా! ఈనాటికి కాపని యుండబట్టివచ్చికళ్ళబడ్డాడు. పైవాడను కుంటాన్నాడేమక్షా నాయనమును కొడుకు కొడుకు! గున్నా వెళ్ళిపోకురా! వెళ్ళకమ్మా! అమ్మతో చెప్పుతాను. ఇప్పుడిం

టివద్దయేమి పనులున్నవి! ఆవకాయపెట్టివేసినారుగదా. మరిపనులులే వు. వెళ్ళిపోయెదవునుమా, యని యామునలమ్మ తొలగిపోయెను. ఇంకను 10 గంటలుగాలేదు. అతనాపత్రిక చదువుచూ నల్లేపడు కొనియెను. పూర్ణమ్మగున్నమ్మ లిద్దరును తొంగిచూచిరి. వాడునిద్ర లోనుండెను. ఆతనికినిద్ర గాదని నిశ్చయించిరి. అట్టిమహా లెన్ని యో గలవని వారు సంపూర్ణముగా నమ్మి నిద్రయా, లేక కళ్ళు అల్లుమూసి పడుకొనియుండెనా తెలుసుకొందమని ప్రయత్నించిరి. తాను వారిరువురు చేతులలో కీలుబొమ్మయయ్యెనని వారు సంకల్పిం చుకొనుచుండిరి, తానాసమయమున నొక వాలుకుర్చీయందు కూర్చు ని యుండెను. తన మొగము కెదురుగానున్న ద్వారమునుండి చూచిరి. కనులుమూతబడి యెంతసేపటి క్రిందనో నిద్రబట్టినవానివలె నుండెను. అందుగున్నమ తలుపులేసివేసినది. రెండోగదినుండి పూర్ణమ్మ లేనకతిరిగివచ్చి చప్పుడుకాకుండా కుర్చీవెనుకనిలిచి తలక్రిందుగావంగి చూచెను. కళ్ళుతెరువబడియున్నవి. దొంగాయని బుగ్గచిక్కినది. అబ్బ నిద్ర చెడగొట్టినావని యాతడు పడుకొన్న వానివలెననెను. ఇంతలో గున్నమ్మ వచ్చెను. ఏమునిజమేనా యనెను. పూర్ణమ్మ దొంగమనిషే యని బదులుచెప్పెను. సాంబశివరావు చిన్ననవ్వునవ్వుచునే నేమిదొం గతనము జేసితిని. నీవుమరచిన చెంబుతెచ్చి జాగ్రత్తగా దాచితిని. అం తమాత్రమున దొంగనాయని బదులుచెప్పిన మరి ఆప్రస్తావన ఎత్త వద్దు. అంటే పదిమారులు అదియే పనియా యనిరెండు బుగ్గలు గ ట్టిగా నొక్కి బుద్ధివచ్చినదా యనిపలికెను. నాకాయని ఆతడనెను. నీ కేయని అదిపలికెను. పరుగున గున్నమ్మ సమీపించినది. మాయమ్మా యి మాయిద్దరిలో నెవ్వరిని బోలియుండునని పలికెను. మిమ్మెవ్వరిని పోలదని వాడుబదులుచెప్పెను. బాగుంటుందాయని పూర్ణమ్మ యడిగె ను. ఎవరో సాంబశివరావును ఇంతలోమాటవచ్చిరి. ఆయలుకడువిని

పూర్ణమ్మ గున్నమ్మలు తొలగిపోయినారు. మరిరెండు నిముషాలకు పూర్ణమ్మ అన్నగారు సుందరంవచ్చి, బాబూ! నీకోసమై మునసబుగారు దొరగారు కరణంగారు వచ్చియున్నారు. వస్తావాయని పలికెను. అతను కట్టుపంచితోడనే యున్నాడు. అక్కడ నీళ్ళవుటద్దము వద్దకుపోయి మొగము తుడుచుకొని క్రాపు సవరించి సిల్వరు తొడిగికొని దూది తువ్వాలు బుజముపైవేసుకొని వసారాలోనికి వచ్చెను. వానినిచూచి నప్పుడే వారిసందియము దీరిపోయినది. కరణము గొలుకబ్రాహ్మణుడు. దొరగారు కమ్మదొర, మునసబు తెలగా, కరణము సవనాగరకబుద్ధి గలవాడు, సాంబశివరావునుచూచి దయచేయండియని బలికెను.

సాంబశివరావు చిత్తమనియెను, వారు కూర్చున్న తివాసివద్దకు వెళ్ళుతుండగా మునసబుగారుదిగువగూర్చుండుట యభ్యాసములేదు గాబోలు, సుందరం కుర్చీవేయించుమనియెను, అక్కరలేదండి నాకలవాటున్నదని యాతడనెను. తివాసీపైని కూర్చునెను. బాలుబాలీసు నౌఖరితెచ్చి వెనుకనువేసెను, తమరుదయచేయుటవల్ల మాగ్రామము మేము పావనులైతిమి. సుమండీయని కరణంగారు పలికిరి. ఎంతమాటయని సాంబశివరావనెను. వారిద్దరికీ సంభాషణము జరిగినది.

సాం—తమరు తెలుగుపత్రికవవ్రాస్తుందిగాబోలు?

కరణము—అందునే విూపర్యటనమును గూర్చివ్రాసినారు, ఈవేళనే చదివినాము. ఇక్కడకు తమరువచ్చి 7 రోజులైనది. 12 రోజులుంటారన్నమాట, పండితమండలిలోనున్నారు. ఎవరింటికి వచ్చిరి, కథయేమి, యని పదిమందిని తెలుసుకొని వచ్చితిమి, తమవంటివారు గ్రామంలోకివచ్చి ఈలాగనూరుకో పడంధర్మంగాదుగదండి, తమరురాకముందు మాకొక కార్డయినను వ్రాయవలెను.

సాం—నేను రాతలచుకొనలేదు. రాజమహేంద్రివరంవచ్చి ఇక్కడశాసనములుండెనని వినివచ్చితిని, అక్షణంలో వెళిపోవలసినదే

కెమేరా లేఖకులో నుండెను, మనిషి ఈవేళనే వచ్చెను. మరమ్మత్తుగా లేదట, పదిరోజులకు ఉండవలసివచ్చినకథ ఇక్కడేర్పడెను, వెళ్ళదామన్న యూహ రాజమహేంద్రవరంలో గలిగెను, అందుచేత నెవ్వరికి వ్రాయలేదండి. తెలవక తావేకువాను చేసుకొనెదరా.

కర—చిత్తము.

సాం—సైకిలు తమరు తెప్పించితిరా.

కర—చిత్తము.

సాం—మీవారలిసి మునగ చెట్టు డేనా.

కర—చిత్తము.

సాం—కంచముల మీ కెంకకోయించినదిరా.

కర—చిత్తము

సాం—మాసములు సిండని పిల్లకొంటనుండిరా.

కర—చిత్తము

సాం—ఏమాపిల్ల యేవా.

కర—చిత్తము. ఈభోగట్టాలు తమ కెట్లు తెలుసును?

సా—మీ ముడమచేతిని కత్తిరక్కులు కనిపించుచున్నవి? బట్ట చెంగులు నల్లనిమచ్చలు బడినవి, మీతలపైని సున్నగాకు పడినది. మీ చొక్కాయపైని పెంకపురుగున్నది, మీ పెదవులు పసుపుదేరినవి. అందుచేతనట్లు పోల్చితిని.

కర—చిత్తము, ఇంతబుద్ధిసూక్ష్మత, గావుననే పెద్దవారలైతిరి. మాయంటివారికి, పేరా, ఫ్రూరా, నూతిలో కప్పలవలె పిటబడియుంటిమి! తమనుచూడవలయుననియే వచ్చితిమి. కాలు బయటు దేసదిమొదలు మావూరులో కాలుబెట్టిన వరకూ చదివితిమి. తమకుభోజనము వేళమించలేదుకదా! కాకుండినమునా పృష్ణంగూర్చుంచావాను! సెలవు అని అందరు నమస్కరించి వెళ్ళిపోయిరి. సాంబశివరావును, పుష్కప్త

గామము జేసి గడపదిగువగకూసంపివేసి, వెళ్ళిపోనచ్చేను, వసారాలో నుండి మాట్లాడుతున్న రావుగారిని తెలుపువారనుండి పూర్ణమ్మ, గున్నమ్మ, చూచుచున్నారు. తమలో తాము నవ్వుచున్నారు, ఎంత తెలివితేటలైనవాడే! చేతికత్తి గీతలనుబట్టి, క్షవరముజేసుకుంటాడని పోల్చెను, ఎడమచేతిమీద తిప్పితాడుగదూకత్తిని, అందుచేత, అన్నిటికన్ని చూడేయేలాగు కనిపెట్టినాడో, వాళ్ళచిన్నపిల్లకు పసుపువాత్రి సిరిగావాలి, ఇతడు మద్దులాంటినాకు, పెదవులు పచ్చగానున్నవి. దానికది పోల్చినాడే, అన్నిటికన్నీ ఆలాగపోల్చెనమ్మ నీటిలో జాడలుగట్టి మనుష్యులుండుమంటారు. ఈలాటివారేగావాలి, పాశ్చ్యపత్రికలయందు ఇతనినగురించి చదివిరట. ఈపత్రికలేగదూ వాళ్ళకునూడావస్తవి, ఇందులోనే యుంటుంది అని పత్రిక పట్టుకొని వారిద్దరు దొడ్డిలో వసారాస్థలమునకు చేరబడి చదువుచుండిరి. అందు సుందరంభార్య సుమారు 30 వత్సరములది. సంతానం పాపములేదు. వచ్చినాయనా స్నాననికి లేమని అంగవస్త్రము తువ్వాలుగుడ్డ, విశ్వనాథాయలు, అద్దము పన్ని అచ్చటపెట్టి, అమ్మాకన్నను ఆతలదువ్వెయ్యమ్మ అక్కడ కూర్చున్నారేమిటి, అనగున్నను పరుగునవచ్చెను. పూర్ణమ్మ చదువుచున్నది.

౯

వ్యాసము.

శరచ్చంద్రుడు సుందరముగ నతని కథనేసాటి. హూణభాషయందు బియ్యే పరీక్షయం దుత్తీర్ణుడై నవీనముగా లేచిన భావముల త్యజించి యాచారాచరణ సాంప్రదాయముగ నభిరుచిగలవాడై యుపో

గమలకాసింపక సుఖజీవనము జేయుచున్న జమీందారునంటివాడు. మిక్కిలినుక మారుడు. పతివ్రతావలోకనమన్న నతనికి వేదమువంటిది. ముప్పదిసంవత్సరములకనా మించని యవ్వనుడు. వానికింక వివాహితము లేదు. విద్యాపరీక్షయందు కృతార్థుడైన తరువాత పరిణయమాడ నిశ్చయించుకొనెను. ఉత్తీర్ణుడైనను వానికి 8 వత్సరములకు మించిన సుదతిగనుపింపలేదు. 8 వత్సరముల పసికూనను పరిణయమైనచో పదిరెండు వత్సరములకు అందివచ్చుననియును మరి 4 వత్సరములకు లోకజ్ఞానము తెలిసి నాకిప్పటికిప్పుడిరువదియారు వత్సరములుగా వచ్చువనియు సరియైన దాంపత్యముగా దని తలచి పదియారు వత్సరములకు మించని బాలవిధవను వివాహమాడ వలయునని సంకల్పించుకొనియెను. ఆతనికి తలిదండ్రులులేరు. ఒకముసలిముద్ద మేనత్తగారొక్కతియు కలదు. ఆమె యింటగాయుచుండెను. అందుమూలమున నీతనికి సుఖమునకు బదులు మరికొంత కష్టముగా నున్నది. అంతనా ముసలమ్మకు 10 రోజులనుండి జ్వరము. తానువండియింతగాయుచునా ముసలమ్మకు పోయుచుండెను. పత్యము వండుట, ఆముసలమ్మకు తినిపించుట, బట్టకట్టుట, పక్క వేయుట, కల్లుచాకిరీజేయుట, వానిపనిగానున్నది. 10 రోజులనుండి తాను ఒకపత్రికైనను చూడలేదు. ఒకదినమున తెల్లవారినవెంటనే కృత్యములు నెరవేర్చుకొని వేగకాపీక్లబ్బునకు పోయి కడుపునిండిననట్లుతిని పరుగున వచ్చి ముసలమ్మకు దంతధావనముజేయించి ఔషధమిచ్చి వేరొకమంచముపై నామెను దిట్టముగా పక్కబరచి ఆమె కట్టినబట్టను విప్పించి రెండవబట్టను కట్టి యందుపై నామెను పరుండబెట్టిరి. ఆమె వాడితపక్కగుడ్డలు కట్టుబట్టలు అన్నియును నొకచో జేర్చిమూటగట్టి ఆమూట నొకవద్దబెట్టి ప్రాచిపనులన్నియు స్వయముగాజేసి నీళ్ళుతెచ్చుకొని వంటజేసి వేడినీళ్ళు బోసి ముసలమ్మకు పత్యము బెట్టి పరుండబెట్టి లాంతర్లలో కిరసనాయిలుబోసి సబ్బునస్నానముజేసి 12 గంటలకు భోజ

నము జేసుకొని మంచిదుస్తులు కట్టుకొని వాలుకుర్చీ పైని వేసుకొని ముసలమ్మవద్దకువచ్చి అమ్మా నీకేమిగావలయును. నీవద్ద నుంచితిని తిను ద్రాక్షపండ్లు కిసిమిసిపండ్లు పటికపంచదార ఖర్జూరపు కాయలు అన్నియున్నవి అని చెప్పెను. ఆ ముసలమ్మ నాయనా శరచ్చంద్ర కూర్చో అనియెను. వాడు ఆతలవద్ద కూర్చొనియెను. ఎందుకూ అనియెను.

విను పెద్దముండను నామాటవిను చూచితివా. కామేశ్వరాచార్యునకు ముగ్గురుకొడుకులు. ఆ కొడుకులలో పెద్దవాడు దివానుగిరిపనిజేసి ఈ భూములు పుట్టించుకొని ఈ మేడయిల్లుకట్టించెను. ఆతనికి ముగ్గురు కొడుకులు నేనుపుట్టినాము. అందరికంటెను నేనే పెద్దదానిని. నీపినతండ్రులిద్దరు ప్రయోజకులై పెండ్లియైనా వాళ్ళు కాపురముజేసి బ్రతికి, వాళ్ళుఆయువులేక చచ్చిపోయినారు. ఆబిడ్డలు ముండలై తలవంపులుజేసి చచ్చిరి. నీతండ్రిఅందుకు చివికిచచ్చెను. అంతకుముందే నీతల్లిచచ్చిపోయినది. అప్పటికి వేలంతవాడివి. నేను చేబట్టి బియ్యం చదివించి ఇంతవానిజేసి పోయుచుంటిని. నేను ముసలిదాన్ని ఈ మూడురోజులు ఎన్నికష్టములనుభవించుచున్నానో చూచావా; ముప్పదియేండ్లవాడివైనావు, పెండ్లియును ముచ్చటని ఇంతవరకూ లేదు నన్ను ఈవ్యాధిపెంచకు. నూరుమందిపిల్లలనిస్తామనితిరుగుచున్నారు. నీవుఒప్పకుంటాయున్నావు. ముచ్చటగా దంపతులు కాపురముజేయుచుంటె నిండా నా కన్నులచూపించావు నీకేమి లోటు. కావలసినంతడబ్బు. ఇష్టమువచ్చినన్ని భూములు. నూరుమంది ఉండదగిన మూడంతస్తులమేడ, నా మాటవిను పెండ్లిజేసుకో యెవ్వరులేరు. ఏకాకివి నాతరువాత ఒక్క పురుషుడులేడు మీవంశమే లేదు, నామాటవిని పెండ్లాడి వంశము నిలుపుమనాయనా అని గడ్డము పట్టుకొని కండ్లనీరు పెట్టుకొనియెను. పాపము శరచ్చంద్రుడు ఆ ముసలమ్మ మాటలలో ముఖ్యమైనయర్థములుగల దనితలంచి అంతట తాను మానాము

చెను. దుఃఖించితాను జేయవలసినపనియేమున్నది, ఇప్పుడేమిజేయగల
డు చేయగలవేమున్నవి తానొక్కడు. తననుగురించిప్రయత్నించువారె
వ్వరు తనకుతనె యెవ్వరులేరుగానినుమాయున్నను తృప్తిపడవలయునని
సరేఆలాగునేయునిచెప్పి టేబిలుమీదనున్న 10దినపత్రికలు 8వారపత్రి
కలు పట్టుకొనిమేడపైకిపోయెను.

ఇంతలో టపాలబంట్రోతు పైకివచ్చి ఒకతెలుగు పేపరును,
మూడుత్తరములనిచ్చెను. పుత్తరములు గబగబచదివివేసి, తరువాత
పత్రికలు ఒకగంటలో యేకరుపట్టి ఆంధ్రదినపత్రికలు పదియుమరియొ
కగంటలో చదివివేసి, అప్పుడువచ్చిన తెలుగు పత్రికనందించి, తిరగవేసి,
ఇదిక్రొత్తగాస్థాపించిరి గావలయును బాగున్నదనియనుకొని అందొదవు
ప్రధానవ్యాసముచదివి, ఆవ్యాసము తిరుగవేసి తరువాత కాకితము
తిప్పినప్పటికి (ఇంకనుబుద్ధిలేదా) యనుపైపేరులోనున్న వ్యాసము
నిట్లు చదువప్రారంభించెను.

సభలునిరంతరశ ప్రభావముగా సాగుచున్నవి. వానిపర్యవసాన
మింతవరకానంతమైనుడననామూర్ఖ్యమునకుబోధపడుటలేదు. ప్రాజ్ఞులగు
విద్యార్థులు చిరకాలము గురుకులవాసమొనర్చి విద్యాప్రవీణులైత
మసంఘమునకు జేసినమహోపకారమేమా! ఇంతవరకు బోధపడుటలే
దు. దుర్ఘటదురాచార శృంఖలములచే బంధింపబడియున్న స్వసంఘ
మునున్నతస్థితికి నెక్కించుటకు సోపానముల వంటిసభలలో, మనకు
నత్యావసరమగు విషయములు శాస్త్రీయపద్ధతులను నొకసంస్కర్తమై
నను చర్చించినట్లుగపింపదు. నాకుకృష్ణాగుంటూరుమండలసభలుమొ
దలుకొని, నేటిఅఖిలభారతీయ మహాసభలు మాటయట్లుండ, ది యూ
లిండియా విశ్వజ్ఞలిబరల్ ఫెడరేషన్ను, నందలినైన సంఘదురాచారము
లసరికట్టగల తీర్మానము లింతవరకుచర్చింపకపోవుట యట్లుండ తలప
కపోవుట ద్రోహముగాకపోదు. అధఃపతనమునై నకళంకభూయిష్టమై

దురాచార దరిద్రాధివ్యాధిగుర్భరభారభావములచేత జీర్ణించుచున్న సంఘమునకు సభవారాలమున ధనవ్యయము జేయుటతప్ప నొక్కమహోపకారము జేసితిమని చెప్పగలనా యనుకొనుటలేదని చెప్పుట మాదోషముగానేరదు. నేను గావింపబడుచున్న ఆంధ్రవిశ్వజ్ఞ మహాసభలనైసను విచారింపగా పర్యవసానము ధనవ్యయమో విద్వాంసులమని విఱ్ఱవీగుచు సంస్కర్తలమని మిడిసిపడుచు పెద్దవాళ్ళమని గర్వించుచూ డాబులు డాబుచుంటయే కాని, కార్యము జరుగలేదు.

ఈనూరు మహాసభలోను పునర్వివాహవిషయములను గాని దహన సంస్కార విషయములుగాని యందు చర్చింపబడనని యాహ్వానపత్రికలు ప్రకటించుటకంటె పాపకార్యములుండవని ప్రాజ్ఞులు తలంపక పోవుట పొరపాటు కాకపోదు. సనాతనాచారములనే పరమధర్మమని నమ్మిన ప్రాచీన పండితుల మూర్ఖవాదములను ఆర్యులమని యుత్సాహమందెడు యాధునిక పండితులు ఖండించి స్వసంఘమున నాయార్యధర్మములను స్థాపించుటకంటె ఈసంఘమునకు జేయు మహోపకారము మరియొకటి కన్పింపదని చెప్పుటసాహసముగాదు. పట్టుదలచే పరిజ్ఞానహృదయమున శోకమునోర్చి ధనవ్యయమున కంగీకరించి పర్యటనగావించి చూచిన చెప్ప వ్రాయ వీలులేని దురాచారము లసంఖ్యాకములుగానున్నవి. వానిగురించి నిష్పక్షపాతహృదయులై ప్రాచీన పండిత పండలమూర్ఖవాదములకు వెరవక కాలమాన స్థితులననుసరించి యాధునికవిద్యాధురీణులగు నవనాగరికులు విడువని పట్టుదలతో చర్చించినగాని సంఘమున్నతస్థితికి రాదని మరియొకసారి మనవి జేయుచున్నాను. ముందార్థిక స్థితిని సాంఘికస్థితిని గమనించి తాత్కాలికవిధుల సంస్కరించుట సనాతనధర్మమని యెఱుంగని యాంధ్రుడుండడు. సంస్కర్తలు డాంబిక విధులంజూపి తమయశోవల్లికలు దిగంతముల వ్యాపింపజేసికొనుటయే ప్రత్యక్షముగా గానుపించుచున్నది గాని

వీరీకార్యమొనరించిరని చెప్పుకొనుట కొక్కటికనిపింపదు. పరులవిమర్శ
నములను వెనుకబడుదమని సాంఘిక దురాచారములు మూతముప్పిడి
గానుంచక విడదీసి సాంఘికులమోత్రిలపడవేసి నాయకులైకమత్యము
గా నొక్కిపెట్టుట వారి పరమావధి. దహనసంస్కారమును స్త్రీపునర్వి
వాహ విషయమును ఆర్థికస్థితియు మనసంఘమున నెలకొల్పినగాని మన
దుస్తీర్ణమగు జాతికని చెప్పనెవ్వరు సాహసింపకూడదని మాట. కర్మ
బాహ్యులు తప్ప బ్రాహ్మణులు ఖననము జేయకూడదని సుఖముగా
నోరెరుంగని వారికైనను తెలియుచున్నది. కనుపులరచేతం బట్టు
కొని తినతిండియునుండ చోటునుబండమంచమునకట్టబట్టయులేక సంఘ
ము మలమల మాడిపోవుచున్నది. గావుననే వివిధమండలముల వా
స్తవ్యులు కాంతాసహితులై పరదేశములకుబోయి పరదేశీయాచారము
లను శిరసావహించుచున్నారు. ఇట్లుక్రియముగా నుపేక్షించిన కొంత
కాలమునకు మనసంఘ మూపేరుమీదనుండదని భయమగుచున్నది.
పోషింప మగపురుషులేని స్త్రీలయెట్లు జీవించిననూ సంఘముచేత
మాటబడుదురేమో యనుసంకల్పముచే రంగూన్, టిటాగర్, ఆస్సామ్,
"బెర్హాం, టాటానగర్, కర్గపూరు, ఆగ్రా, లుజిడి, మున్నగు చోట్ల
కుపోయి తుదకా ముష్కరులకూరకృత్యములకుమారుమాట చెప్పనో
పక ఆంధ్రజాతీయుల గోలుపోవుచున్న దెవ్వరెరుంగరు. ఇండ్లలోనుం
డిన పూర్వసువాసినులు చేయుచున్న పరమదురాచారములు పంద
లకు తెలియవుగాని నిజమైన వైమనస్కులైన గృహస్థులకు తెల్లమేగదా?
పరువు ప్రతిష్టలతో కాలయాపనము జేయవలయునని సంకల్పబద్ధమా
నసులైన పాపిష్ఠకోటి వితంతులగు పుత్రికలుగాని సోదరీలుగాని వదినె
లుగాని మరదళ్లుగాని పినతల్లులుగాని తల్లిగాని జేయుచున్న పరమదు
రాచారములకు తలలెత్తలేక సంచరించుట కనులార చూచుచున్నా
ముగదా? బాలవితంతులు జేయు శిశుహత్యమాటయటుండ నందువల్ల

న జాతీయాభివృద్ధి యెట్లు కష్టసాధ్యమగుచున్నదో గమనింపవలసినది. ముఖ్యమైన విషయము. కాటికికాళ్ళుజాపుకొను సలిమిండకొడుకులు భార్యలు పోయినవరుసగా పది వైవాహికములు జేసికొనుచు విధవలగు తమపుత్రికల నట్లేయుంచి ఇంటిచాకిరీలు జేయించుకొనుచు వారిధానములనరికట్టుపాపమే మనజాతిని యధోగతినుండి తప్పించుటకు బదులు మరికొంతముంచివేయుచున్నదని యెరుంగని పండితుని పాండిత్యము మంటగలుపవలసినదేగదా. ఆర్యాచారము బట్టి సనుచుట లగ్రగణ్యులగు బ్రాహ్మణులవైపున్నను చూచి తమకు గలిగినతొంటి మూర్ఖపిశాచమును నూతనసంస్కారమహామంత్రప్రభావము వలన దూరము పరపుకొనకపోవడము కేవలాధర్మనాయకులకుగాక పోదు.

ధనము ! నీతియు ! నిలకడలుమాత్రమే దేశము నుద్ధరింపగలవని జనసామాన్యమునకు దెలియకుండిన మాటెగాని, . నాయకులకింకను దెలువకున్నది ! పంచమ, మహమ్మదీయ, హిందూ, సమ్మేళనములు జరుగుచున్న నీకాలము సహితము, తగులబాడి సభలో దిద్దికొని ఈతగువులు మతాంతరుల నమక్షమునకు మోపియుట కంటె, భారతభూమికి ద్రోహమింక నొకటిలేదు. మనప్రాచీనవైదిక పండితులు సనాతనధర్మములని యభిప్రాయ పడుచున్న వన్నియును,చరిత్రానుసారముగా నాధునిక పద్ధతులమాత్రముగాని ఆర్యపద్ధతులుగానేరవు. ఆర్యపద్ధతులు నవనాగరికాధునికులు నగు పండితులు ఆచరించుకొనవలెనని నెమకుచున్నవిమాత్రమేయని ఋగ్వేదము వల్ల దృఢమగుచున్నది. మరియొకచిక్కు నేడుత్పత్తించినది. మనపూర్వ చదువుల వలన అన్నములేదు. నేడు శిల్పములు, విద్యలు, మున్నగు నవియెల్లను పాశ్చాత్య భాషపై నాధారపడియున్నవి. పాశ్చాత్యభాషయందు ముప్పది వత్సరములకు గాని యుత్తీర్ణుడు గానేరడు, ఈలోగా వైవాహికము, వానికైన విద్యాబంధము, ముప్పది వత్సరములు మించి

న తరువాతనైన వారిలో నెనిమిదివత్సరముల పిల్లలే తటస్థించుచుంత న, వీనికి 40 వత్సరములకు భార్య కాపురమునకు వచ్చిన తనిసి దాంపత్యము గాదు. అందువలన నెందరో యుక్తవయస్సులో నున్న కాంతలు చిక్కుదురను సంకల్పముతోనే క్రయిస్తవ మతము నేతీసుకొనుచున్నారు. దుర్భర నిర్బంధములు కోపలేక నాధులు క్రైస్తవులలో కొందరును, తదితరదేశీయ వాసులుగా కొందరును, అన్యాచారపరాయణులై కొందరును, చెలాయించుటచే ఈ ధర్మజాతి తక్కువవై శక్తిలేనిదై కాలిక జడిన రోగ్యముగల బాల్యవమగు ననుటకావంతయు సందియము లేదను తలంపుతో రెండవ వ్యాసావతారమగు రావుబహాదూరు కందుకూరు వీరేశలింగం పంతులుగారి భావములనిక మన సంఘమూని ప్రవర్తించుట కర్తవ్యమని రాబోవు మహాసభలో చర్చించుట ముఖ్యావధియని మనవి జేయుచున్నాను. అట్టి నా మనవిని, సంఘనాయకులు ముఖ్యముగా గమనింతురని నా సంపూర్ణ నమ్మకము. నేనీమధ్య కాకినాడరేవునుండి రంగూను వెళ్ళి అచ్చటినుండినేరుగా కలకత్తావచ్చి కలకత్తానుండి బయలుదేరి రాంచిలో దిగి, అటనుండి నాటిత్రోవను 20 రోజులకు నేపాలదేశము పోయి 10 దినములట విషయములుకొన్ని చూచి మరుగుడ రాంచి వచ్చి కాసి, గయా, ప్రయాగ, మున్నగు ముఖ్యపట్టణములరసి, నేరుగా బొంబాయి పోయి, ఆడధర్మములు తెలుసుకొని, మదరాసు ప్రాంతము నరిగి సింహళమునుచూచి మదరాసు ప్రెసిడెన్సీలో గల ముఖ్యపట్టణములరసి గోదావరిజిల్లానరసాపురం తాలూకా, పండితమండలిలో పన్నెండురోజులుండ నిశ్చయంకొనినాను. ఈవ్యాసము పండితమండలి నుండియే పంపినాను. నేనరసిన వివిధదేశముల యాచారములు, వివిధపద్ధతులుగా నున్నవి. నిష్పక్షపాతబుద్ధితో గమనించిన ఆ ధర్మదేశీయ విశ్వజాతీయార్థిక, నైతికపథులలోకాక, భారతీయ ధర్మమున నున్నతి గోరుచున్నారని చెప్పనగుపోవ

మగుచున్నయది. వివిధదేశాచారములను శీర్షికతో సింకనొకమారీ పత్రికలోనే వ్రాసి మాపత్రికాపాఠకులకు నివేదించుకొందును గాన,

ఉ. మీరినకాలమెల్ల మితి ♦ మీరినదంచు దలంచి ప్రేమ్మదై
వారగసంఘసంస్కరణ ♦ భారములెల్లడమోయనెంచి మే
ల్తీరుపులన్మమల్గుదుర ♦ దీరిచి శ్రద్ధవహించి వేగమీ
సారిసభాముఖంబునను ♦ సద్విధులెల్లను చర్చజేయుడీ

యనుకవిశేఖర మహామహోపాధ్యాయ శాస్త్రుల్గవారిపద్యము నిందు నుదహరించి విరమించుచున్నాను. ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

ఇట్లు స్పృంగపురి సాంబశివరావు.
ముకాం. పండితమండలి గోవానది.
సాకేన్. కోటిపల్లి, చీపురుపల్లితాలూకా,
డిస్ట్రిక్టు. వైజాగ......

ఈవ్యాసమాశరచ్చంద్రుడు ఒకమాటుచదివి, పట్టరాని సంతోషమున నింకనొకసారి జదివెను. ఈవ్యాసము సాంబశివరావు పండితమండలిలో ప్రవేశించిన దినమునే పంపబడినది. దానిజూచి ఆశరచ్చంద్రుడు పరమానంద భరితుడయ్యెను. వానికి సంతసమును, తొందర గలిగినది. పాపముగలిగి తానేమిచేయును. ఏమిజేయుటకాతనికి తోప లేదు. ఇట్టివ్యాసము నింతకముందు నెవ్వరును వ్రాయలేదని యాతడు నిశ్చయించుకొనెను. ఇప్పుడు సాంబశివరావు పండితమండలియందే యుండెనని మరింత పొంగిపోయెను. సాంబశివరావు వ్రాతలితడెనిమిది వత్సరములనుండి చూచుచుండెను. ఇట్టి వ్యాసమితడెన్నడును వ్రాసి యుండలేదు. వీనినిచూడవలయునని తానెన్నోమాటలు నిశ్చయించె

ను. పాగినదిగాదు. ఇంతదగ్గరకు వచ్చినప్పుడుకూడా చూడకపోవడము ధర్మేతరమని నిశ్చయించుకొనెను. గాని ముసలమ్మను విడిచిపెట్టి రావడమతనికి యిష్టములేక పోయినది. ఈరెంటియందేది ప్రధానమైన పనియని తలచెను. రెండును వానికిస మానముగానే కనిపించినవి. అప్పటికి 2 గంటలన్నరకావచ్చినది. మేడదిగి ముసలమ్మ వద్దకువచ్చి, అమ్మా అమ్మా యని పిలిచెను. వాని కా ముసలమ్మ మేనత్తయైనను తల్లితండ్రిలేని కారణమున నామెయే తల్లియని చిన్నప్పటినుండి, అతనామెనమ్మాయని పిలుచుచుండెను. అందుచేత నట్లుపిలువ నా ముసలమ్మ ఏమినాయనా యని పలికినది. శరీరమెల్ల చెమటచే తడిసిపోయినది. ఆ బట్ట విప్పించి రెండవబట్టకట్టబెట్టెను. ఒక గుడ్డచే శరీరము బాగుగాతుడిచివేసెను. ఆముసలమ్మ కొంతతానే లేచెను. అచ్చట వాల్కుర్చీపై కూర్చున్నది. సైకలెక్కి పరుగున కాఫీక్లబ్బునకువచ్చి తానుటిఫినుపుచ్చుకొని వేడిటీ వెండిమరచెంబుతో తెచ్చి ముసలమ్మకునిచ్చెను. ఆమె పుచ్చుకొని నీకెంత శ్రమవచ్చినది కొడకా,, మరిజ్వరము రాదురా, జ్వరముపోయినది. ఎప్పటివలె నుందినాయనా అని ముసలమ్మ చెప్పగావిని సంతోషించి, గంటకు బ్రతుకుతానంటావు గంటకు చచ్చిపోతానంటావమ్మా యని పలుకుచు సైకలుతో నొక ఇంటికి వెళ్ళి యా యజమానుని చూచి అన్నయ్యగారూ. అక్కయ్య నొక రెండురోజులింటికి పంపరూ. అని యడిగెను. తీసుకువెళ్ళనాయనా, మీయమ్మ కెట్లున్నదని యాతడడిగెను, జ్వరము ఈదినమురాలేదు. ఈవేళతో పోయినది. నేను ఒకదగ్గరకు వెళ్ళవలసిన పనివచ్చినది! రేపాక్కాపొద్దేలేదుఎల్లుండికివెళ్ళిపోవస్తానుజ్వరంతోనున్నదిగదూఒంటిగానుంటే చలినీరుతాగివుతుంది అందుకు అక్కయ్యను పిలవడమునకు వచ్చినాను. ఇప్పుడే వెళ్ళుతాను అన, సరే వస్తుందిలే నువ్వు వెళ్ళుమని యాయజమానుడన, అట్లుగాదు నుళ్ళినా మనస్సిటేవుంటుంది. నాతో

పంపండిఅన నాయజమానిలోనికి వెళ్ళి తమ అక్కనుపంపెను. ఆమె యు ముసలమ్మయేగాని అంతముసలదిగాదు, సైకలొక చేతితో పట్టుకొని తానాముసలమ్మతోగూడ నడుచుచు ఇంటికివచ్చె. అమ్మా యూరికివెళ్లి యెల్లుండికివస్తాను. ఇదిగో అక్కయ్యా యు తీసుకునివచ్చితిని అన నాయనా ఇందాకచెప్పిందగ్గరకేనా తీసుకునిరారా, నేనుచూస్తాను, ఆలాటివాళ్ళను చూస్తే పాపములుపోతవి, అని పలుక సరేయని బయలుదేరెను. తాను దుస్తుంధరించుకొనుసరికి, ఒకగంటకాలము పట్టినది. యీదుస్సకరమైనది! పండితులరెండిలక్కడికి సుమారు రెండుకోసులు మాత్రమే. సైకలుతో పెనుగొండనుండివచ్చిన వారిరగంటలో రావచ్చును. అతడుసైకలుతోనే బయలుదేరిన నాలుగునుర 4 స్నరకు వచ్చును. తానిదివరకూ నవరించుటతోడనే నరపోవుచున్నది. నల్లని బూటు తొడుగుకొనియెను. అరు ల్లలజోడు వేసికొనియెను. కొత్తగానుకోమల్లుకట్టును, సిల్కుకమీజుతొడుగుకొనియెను. అందునెక్టైయు మర్చబడది. నల్లపేనలుకోటు వేసుకొనెను. నల్లటోపీపెట్టుకొనియెను సిల్కుపోకట్టురుమాలు జేబులోనున్నది. నల్లనిబోట్టుముక్కునుమట నున్నది. బంగారుగొలుసుతో వాచీజేబున సమర్పబడినది. నిమ్మళంక మగు చంద్రబింబమువలె ప్రకాశించు నాతనిమోము చేతులును వానిశరీరచ్ఛాయను చూపించుచున్నవి. సుదరులలో నతడే మొదటివాడు. తుమ్మెదలవలె మీసము మినమినలాడుచున్నది. సన్నముగా కొంచమెత్తుగానున్న యతడు సైకలుదొక్కుకొని వచ్చుచుండెను.

౧౦

శరచ్చంద్రుడు

సాంబశివరావు సామర్థ్యవిశేషములు మాపాఠకులు సంపూర్ణముగాపోల్చియేయుందురు. సాంబశివరావు మాటలాడుచున్నప్పుడు సామాన్యముగా గొడనవారుమాట్లాడుటకు సందుండదు గుక్కతిరగకుండామాటలాడగలవాడు. సభలోనిలువబడి రేకయూపిరిసినిర్దుష్టముగావివిధవిషయములలోనెంతసేపైననుమాటలాడుటయందగ్రగణ్యుడు. ఈయనమహావక్తయనిగా నొకమారు సారస్వతమహాసభలో ప్రముఖులవలన బిరుదనుపొందినవాడు. మాటలాడుచున్నప్పుడామాటలు ఎంతసేపు విన్నను తనివి దీరక మహాసమర్థులు సహితము విందురు. వానిమాటలు విని మెట్టి కామినులయినను భ్రమింతురనుట కావంతయయినను సందియములేదు. వానికిగలగుణములు వర్ణించుటకుచాలాకాలముపట్టగలదు. వీరినివాసస్థలము సంతపల్లి. ఈతడుక్రమక్రమముగా పెక్కండ్రుగురువుల పాదసేవవలన, ననేకవిద్యలునేర్చిన మహామేధాశాలి. ఈతనునవలలు నాటకములు ప్రబంధములు వ్రాసినాడు. అనేకమహాసభల కగ్రాసనాధిపత్యము వహించి అనేకమహాసభలనుపన్యసించిన నిరుపమానచారిత్రకుడు. నూతనధర్మావలంబి మున్నగు విషయములు మేముచెప్పనక్కరలేకనే మాపాఠకులుపోల్చగలరు. ఈతనొక్కప్పుడు పురాణభాషాసంప్రదాయ మెరింగిన హిందువునివలె తయారగును ఒకప్పుడు మహాపండితునివలె వేషమూనును. మరియొకప్పుడు పైన కండవాలేకనుండును. తనకొకనియమములేదు. మంచిచొక్కాయినే దొడుగును. గుండీలుపెట్టడు. నూతనులవలెక్రాపునుంచెను. దువ్వడు. ఒకప్పుడు దినమునకుకట్టచుట్టలుకాల్చును. ఒకప్పుడుచుట్టముట్టకొనడు. వరనగా కొన్నినాళ్ళు తాంబూలమువేయును. కొన్నినాళ్ళు

తాంబూలము మొగమునే చూడదు. ఒకప్పుడుసిలువుబొట్టు వేరొకప్పుడు చుక్కబొట్టు, ఒకొప్పుడడ్డబొట్టు ఒకప్పు డసలేబొట్టుపెట్టడు.

బహువికారవు కాంతియైన నొకదినమున ప్రేమించును. అచ్చరయైన నొకరోజున కింటగాంచడు. పైని కండవాలేకనే యొకప్పుడుబజారునకు పోవును. ఒకప్పుడు బనారసు కండవావేయును. అంగవస్త్రము నొకప్పుడు విలువగల పుట్టమింకనొకప్పుడు చన్లాయొకప్పుడు టోపీయొకప్పుడు, యేమిలేక యేయొకప్పుడు, గాని ఏవేళచూచినను మాటలాడుచున్నప్పుడు, తప్ప, సర్వకాలముల ఆకసమువంక నేత్రములు పెట్టియాలోచించుచుండును. ఒకప్పుడు దరిద్రునిమాటను శిరసావహించును. ఒకప్పుడు మహారాజునైన లక్ష్యపెట్టడు. ఒకప్పుడు ప్రాణము కోసియిమ్మనిననిచ్చును. ఒకప్పుడు తన్నుకొనినను పూరిపుల్లనొనగడు. ఇట్టి భావములనలన వానిమోముచూచిన విమర్శకుడు తప్పక కవియని పోల్చగల లక్షణములన్ని వానినాశ్రయించినవి. తాను తొలికవిత్వమున కెంతప్రాముఖ్యత నొసగెనో ఇప్పుడు విమర్శనకంత ప్రాముఖ్యత నొసగెను. పూర్వాచారములకు పూర్వమెంతదాసుడుగా నుండెడువాడో నేడంతశత్రువుగానుండెను. భాషాదేవి వీనికుమార్తెయే. మాణిక్యమ్మ వీనిభార్యయేయని మాపాఠకులు పోల్చియే యుండగలరు. ఆదినమున మునసబు గ్రామకరణం పెత్తనదారులతో మాటలాడి అంపించునరికి సుమారు 12 గంటలు కావచ్చినది. గున్నడు తలదువ్వి వానిని స్నానముచేయించినది. తానుభోజనము చేసుకొని వచ్చునరికింకను స్తంభమువద్ద పూర్ణమ్మ వ్యాసమింక చదువుచున్నది. సాంబశివరావటకు వచ్చియైనదా యనెను. దానికోసమే. యిరువురుముకనిపెట్టితిమనసాంబశివరావు వ్యాసము మాటయనగాగున్నడు. అదేమది మునినవ్విబదులుచెప్పి ఎంత పలుగాయులు, మీరు, అని సాంబశివరావు అనవేగమా ఇన్నన్ని దేశములు తిరిగినేర్చుచున్నారూ, యన నిక్కడనుండే బుట్ట

లబెట్టుచుంటిరి యని రావుగారు పలుక, నిద్దుర పట్టలేకపోతిమని గున్నడన్నది, పూర్ణమ్మ చదువుచున్న వ్యాసము ముగిసినది. గున్నడులోనికి పోయి పక్కబాగుజేయుచుండ వేరొక జాలుతల దిండుపట్టుకొని పూర్ణమ్మ వచ్చినది. తలవిప్పు గున్నను చేతికిచ్చు సమయమున రావుగారు పాన్పుదరికిజేరి మంచము ఎంత వెడల్పుగానున్నది. ముగ్గురు పడుకొనుటకు సరిపోవునట్లు గనిపించుచున్నదనియెను. ఆమాటవిూద, పూర్ణమ్మ ముగ్గురెక్కడైన నొకమంచమువిూద పరుంటారా అని ప్రశ్నించినది. పరుండినా తామూ, యని గున్నడన్నది మూడవవారెవ్వరు మనమిరువురముంటిమని పూర్ణమ్మ అనువెంట నీమధ్య చోటిస్తే నేనుంటాను అని సాంబశివరావు పలుకువెంటనే వారిరువురు నవ్విరి, సాంబశివరావు చమటలు గ్రిక్కుచూ మంచముపై పరుండెను. వెలిగించిన చుట్ట తెచ్చి గున్నను నోటికందించినది. సాంబశివరావు పోంకి నిద్దరపట్టకున్నది అనిబలుకుచు వెంటనే ఎంతగడుసుపిల్లడమ్మ; అనిగున్ననువాని బుగ్గముద్దుపెట్టినది. అరెండవబుగ్గ నాదియని పూర్ణమ్మ ముద్దుపెట్టినది. మీముద్దులు మీకిందంకేయని తిరుగా వారిరువుని సాంబశివరావు ముద్దుపెట్టెను. ఏదేన లనుమానింతురని వేగమే ఆగదినుండి తొలగిపోయి రెండవగదికి పోయిరి. ఒకవాల్కుర్చీపై గున్నడును రెండవకుర్చీపై పూర్ణమ్మయు కూర్చుని గుసగుసలాడుకొనుచుండిరి. ఇట్టి మహాదానందసమయమునందు మనసాంబశివరావునకెట్లు నిద్దురపట్టినదో మాకు తోచదు. సరేగదా, అది నిద్రగాదని మాపాఠకులు పోల్చుకపోరు. అప్పటికి ఒకటిన్నర కావచ్చును. గున్నమ్మ తననిరుపమానమాధుర్యమయమైననోటితో విస్పష్టముగా సంధులు విడదీసి ముక్కకు ముక్క తెగినట్లు ముద్దుపళనిగృహీతమగు రాధికాసాంత్వనమున నిళాకృష్ణులను గదిసబెట్టి రాధయనుకొనుచోటున గలపద్యవరస ప్రారంభించినది. పూర్ణమ్మ వినుచున్నది. పాపము వాళ్ళవదినెలుగాని, అన్నలుగాని,

చదువెరుగనివా రగుటచేతను వారు చదువుచున్న పొస్తకముపేరైన నె రుగరు, పొస్తకము పూర్తియగు సరికి 2 గంటలు పట్టినది. ఇరువురు వచ్చి సాంబశివరావును చూచి నిద్రగాదమ్మ మాయపిల్లడు అని తల పట్టుకొని కదిపిచూచిచూచి, నిద్రయేనమ్మ జేశాలుదిరిగినదానరి, అని పూర్ణమ్మపలుక, పోనీ అన్నందిని లేచుసరికి అల్వా చేదామురా, అని ఇద్దరు అన్నమునకు పోయిరి. పొదు అతడు మూడుగంటలకు పడుకొని 4 గంటలకు లేచుసరికి సుమారు 40 మంది వాని సందర్శనార్థమై కూ ర్చుండిరి. అకూర్చున్నవారు సగము మంది తెలగాలు, మిక్కిన వారు కమ్మవారు, లేచి చుట్టవెలిగించుచున్న సమయమున, ఒకచెంబుతో మంచినీళ్ళు, పళ్ళెముతో అల్వా, పట్టుకొని గున్నమున, ఒకచేతితో కాపీ, తాంబూలవు పళ్ళెరము పట్టుకొని పూర్ణమ్మవచ్చెరి. అతను చుట్ట వెలిగించుకొని కాల్చుచుండెను. తెచ్చినవి మంచముపద్ద గల కానుటేబిలుపై పెట్టి కూర్చుని యుండిరి. పూర్ణమ్మ యెంతసేపు కాలుస్తావు. అని నోటచుట్టలాగి పారవేసినది. పిట నోరుగడుక్కొని అల్వాతీసి ఇంతపూర్ణమ్మ నోటను ఇంత గున్నమనోటపెడుతూ తాను దినుచుండెను. ఇటులనే వారికా యుల్వా దినిపించి తానింత తినెను కాపీ దానినోటికింతయు దీనినోటి కింతయు నందించి యున్నది తాను పుచ్చుకొనెను. అందరుచేతులు కడుక్కొనిరి. నేనుతాంబూలము వేసు కొనలే నని చెప్పి చుట్టదీయుచో యెను. వారే తాంబూలము వేసుకొని ఇరువురు తిమలపాకులు తమ్మిలు నియ్యగా నోరు చూచి అటేవను చు అద్దమువద్ద నిలువబడగా వారిరువురాతని వెనుకకు వచ్చిరి. పొంకి యని ఇరువరకు రెండు చెంపలు కొట్టి తన రసికతమూపించి నన్నని పదునునూలు పంచ కట్టుకొని తెల్లని ప్రూలుబనియను తొడుగుకొని రోల్డుగోల్డు స్పెటికలు పెట్టుకొని ఈవలికి వచ్చెను. అంతనే వారెల్ల నొక్కసారి లేచిరి. అయ్యాయొూ కూర్చొండి, మునకట్టి యభ్యంతర

ము లేదన, కరణంగారు మాకు తమరతిథులు, కదా, యన కానీమన మందరము సోదరప్రియులమని యనుసరికి, నిజముగా మీవారు మేము సోదరప్రియముగానే యుంటిమని మునసబుగారనగా. అట్లుండిన గాని భారతజాతీయత తెల్లముగాదని పలుకుచు స్థంభంబునకు చేరవేసి నబాలీసు నానుకొని. కూర్చునియెను. అప్పటికి నాలుగుంబావు కా వచ్చినది. చేతనున్న యగ్గిపెట్టెని చుట్టలువారు కూర్చున్న దగ్గర నుంచగా, పెత్తనదారు, ఇక్కడ చుట్టలేనా ఏమండి, ఈచుట్ట కాల్చండి అని ఒకచుట్ట నివ్వగా నాచుట్ట కాల్చుచు రావుగారు వచ్చినవారిని సంతోషపెట్టనై అనేకవిధుల కలగూరగంపవలె కలిసి మాటలాడు చుండెను. వారాతని పాండిత్యమునకు నిరంకుశ మగు ధోరణికి, వాక్పటిమకు, సందర్భశుద్ధికి యుక్తులకు విమర్శనలకు పరమానంద భరితులై యుండిరి. గొప్పవారమని గర్వించు పండితులు నలుగురైదుగురు వైదికులందు కూర్చుని యుండిరి. వారాతని ధారాశుద్ధి కబ్బురము నొంది సంస్కృతమున సంభాషింపవారిని మించునంతటి వ్యాకరణభూయిష్ఠమైన యనర్గళధారతో గుక్క తిప్పకుండా మాటలాడ వారతని పాండితీశక్తికి పరమానంద భరితులైరి. ఆయింటి యజమానుడగు సుందరముని గని, అందునొక పండితుడు వీరుమీకేమగునన మాపినతండ్రి మనుమడని చెప్పగా వారు అలాగ మీవంశము మూడు తరములకూ పేరుతెచ్చి రయ్యా గాని ఇంతవేగము వీరిని వెళ్ళనివ్వకండి. అని యాపండితుడు బలుకుచుండగనే నేను బయలుదేరి సుమారు తొమ్మిది మాసములు కావచ్చెనండి పన్నెండురోజులకు వచ్చెదనని ఇంటికి జాబువ్రాసి పంపితిని. అందు సిద్ధముగా 7 రోజులుముగిసినవి. వేగము బోవాలి యను నంత సుందరం ఆప్రస్తావన ఇప్పుడెందుకు చూతాము లే యని మేము విని వాడుక వినడమేగాని పుట్టిన దగ్గరనుండి చూడలేదండి. మేమున్నామని వీ డెరుంగ నే

యెరుంగడు. వచ్చి 8 రోజు లైనది. మూసము వరకు కదలడు.

తరువాతసంగతి నాలోచించవచ్చుననుచున్న నింతలో సైకలు గంటధ్వని వినిపించినది. ఆందొకరు లేచి మునివాకిలికిచని చూచి యె వరో యుద్యోగస్తులు అని లోనికివచ్చెను. పోలీయుని కరణమును సం ... ందరంగారి యిల్లుఎక్కడనని సైకిలిదిగి యాతడడుగ నిరయుని ...లో చెప్పగా, సైకలుచేరవేసి, లోనికివచ్చెను. అచాలీసునటు కూర్చున్నవారే సాంబశివరావుగారని తెలచి, రెండుచేతులు ముకిళిం చి, ఫాలమున కంటుట్లు జేర్చి నమస్కరించి నిలువబడునరికి దయచే యండి, కూర్చోండి, యని సాంబశివరావు వేలుచూపెను. ఆచోటు న నమస్కరించె యాతను కూర్చునిమెను. సాంబశివరావు సుందరము వైపు చూచి పాదప్రక్షాళనకు నీళ్లు తీసుకొని రాండి యని చెప్ప నాతనులో నికేగెను, వాని దివ్యాకారము అక్కడనున్నవారికి మతిచెడగొట్టుచు న్నది, విధాతగర్వములు మార్పుచేయుటకు మన్మథునిచేత పట్టుదలగా సృష్టింపబడిన యాదివ్యాకారము పురుషులనే భ్రమింపజేయుచున్న స్త్రీలేమగుదురోగదా! యాంతసుందరంచేత జేబనునీళ్లు పాదప్రక్షాళణ మాతను చేసుకొని, నంతనే, సాంబశివరావు లోనికేగి కాఫీయేమైన మిగిలియున్నదాయనుసరికి, యున్నదని చెప్ప వెండిగ్లాసుతో సాంబశి వరావు పూర్ణమ్మచేత గ్రహించి మనవారే నేనెప్పుడు చూడలేదు, అని దానిప్రశ్నకు బదులుచెప్పి యిని నాకాఫీనివ్వ అతనుదాగి, కూ ర్చునియెను, సాంబశివరావును కూర్చునియుండెను.

సాంబ—తమని పేరుగొండగారా?

సూత—పెనుగొండయేనండి.

సాం—తలిదండ్రులు పోయియెంత కాలమయ్యెను.

సూ—నాచిన్నతనంలోనే.

సాం—పాపము వంటమీరేలాగున్నదే?

నూ—10 దినము లనుండి నేనేను,

సాం—మీ మేనత్తగాని మీ యక్కగాని జబ్బుగానుండెనా?

నూ—మా మేనత్తయేనండి.

సాం—ఇంతవరకూ వివాహము కాలేదందుచేత,

నూ—వేరుకారణము.

సాం—తమరు బియ్యేపేసైతిరిగదూ.

నూ—చిత్తము.

సాం—తమకు చుట్టయభ్యాసములేదూ!

నూ—లేదండి.

సాం—తమరు తూర్పుశాఖీయులుగదూ !

నూ—చిత్తము అను వారివారిమాటలు చూచి, అక్కడనున్న వారు ఇదివరకూ వీరు వీరి నెరిగినవారా యనుకొని యెరిగియుండిన నిట్లుఏల నేలని తలంపుచుండిరి. ఆనూతిన పురుషుడత్యాశ్చర్య నిమగ్నుడైనన్ను గూర్చినవిషయము లీతనికెట్లుదెలియును, అనుకొనుచూ రెప్పవేయక వానిపరికించుచుండ పట్టజాలసివాడై (కరణం) అయ్యా నా సందేహము తీర్పరుఅని నమ్రీభావముతో, సాంబశివరావు నడుగ ఆతడడుగబోవు విషయము గ్రహించి, ఏమియులేదండి ఆతను సైకిలు దిగుటతోడనే,పరమేశ్వరియనెను. పెనుగొండ కన్యకాపరమేశ్వరికియుని కిస్థానముగాన నటతప్పనెవ్వరు పరమేశ్వరా! యనిగాని పరమేశ్వరీ యనరు. అందువలన పెనుగొండ వాస్తవ్యుడుగాపోల్చితిని.

చేతికి ధర్భముడియుంగర ముండెను. తలిదండ్రులులేనివాడుగా నిశ్చయించితిని. వ్యాధిలక్షణములన పైరెప్పగాని క్రిందరెప్పలుగ నియుబ్బును. ఈతనికి రెండురెప్పలుబ్బియున్నవి. అందుచేతనే వండుకొనుచున్నట్లు తెలుసుకొంటిని.

తలిదండ్రులుపోయి యుండెను. అక్కగాని, మేనత్తగాని విధ

వాండ్రింటనుండవచ్చును. వారిరువురు నుండిన వీనికి వంటలటస్సింప దు. ఇందునొకరుండుటచేతనే వంటలటస్తమగును. జబ్బుగానుండి యుండవచ్చునని యనుమానించితిని.

లోనున్నసిల్కుచొక్కానుండి ఒంటిజన్నిదపుపోగుండి గనిపించెను. ఉపనయనము నూతనమేగాని పెండ్లిలేదని యనుమానము పొందితిని.

ఈతను బాల్యము మన వైవాహికము చేసికొనక పోవడంవల్ల పట్టుదలయేమైయుండవచ్చును. అపట్టువల హూణభాషా విద్యార్థులే పూనుదురు. ఈవయస్సునుబట్టి బియ్యేయగునని తలపెట్టితిని.


మట్టగాల్చువారికి దంతములు కనదేరియు నలుపెక్కియుండుట యాచారము. అట్లుకనబడమిని అగ్గావేసుకొని యుంటిని

పాదప్రక్షాళనానంతరము నీళ్లు నోటవేసికొనిన కారణమునవూ శాఖవారని నిశ్చయించితినని వాని తెలివితేటలకు మర్మజ్ఞానమునకు వా రపరిమితానందమును పొందిరి. మనోరంతనేవు పరిష్కృతభారతదేశవిష యములు గూర్చియు ఆధునికదేశధర్మములను గూర్చియు దేవాలయ ములను గూర్చియు ప్రస్తావించిరి. సాంబశివరావు వైష్ణవుడని తమకు తెలుగుపత్రిక ఈవేళ సందేశమన్నమాట. అనంతరము లోనికి వెళ్ళివచ్చి, తమపేరు శరచ్చంద్రుడు గదండీయని బలికెను. చిత్తమనిరి. అప్పటికి ౫-౬ పావులేకనైదున్నరకాలము గావచ్చినది. యిరువురును వేచిరి. తక్కినవారందరు నమస్కరించి శెలవుతీసుకొని వారిద్దరును లోనికిపో యిరి. శరచ్చంద్రుడు మోమునగడిగికొని కోటుపాగాలొయ్యాను తగిలిం చి మగుడదాహము పుచ్చుకొనియెను. నౌఖరుసైకలులోన పెట్టెను. వారిరువురు రెండు యుచితాసనములపై నివసించిరి. ఇంతలో పిలుపు వినబడినది. సాంబశివరావు లోనికిపోయి తాంబూలము తీసుకొనివచ్చి వానికిచ్చి తానును వేసుకొనియెను. ఇరువురు ప్రస్తావనమేమి చేసుకొను నట్లులేదు. తలుపుసందులనుండి హాసదవ్యాకోలములను వారుచూడక

మానందభరితులగుచు యున్నుండగా మన్మథాయత్తచిత్తులై అనురాగసాగరతరంగముల నీదులాడుచుండిరి.

అంతలో సాంబశివరావు యింటి కంతీసి తాను వ్రాయుచున్న సాంఘికచరిత్రయను నొకదానిని వానికిచ్చి తాను ఇంకొక గదికిపోయి కూర్చునునంతలో పూర్ణమ్మయు గున్నమ్మయు వచ్చి వానితో నేమేమో ప్రస్తావించిరి. వారిమాటలకెల్ల నాతడు సంక్షిప్తముగా సమాధానము చెప్పెను. ఆసమయమునగల యామాటలు యామాధురులు విని యువ్విళ్ళూరుచుండగా పోలీసు ఆశరచ్చంద్రుని గురించి మాటాడిరి. ఆతనిని గురించి తనయూహానుసారముగా భావించి వారికిచెప్పెను సాంబశివరావు వారురుపురను చూచి ఆతని సిక టికెట్లు కనిపించెనని వారు నవ్వుచు నూరకొనిరి. కాదు చెప్పుమని తాను నిర్బంధము పెట్టెను. అందులో పూర్ణమ్మ నాకంటికి తని నేనెప్పుడి గా నుండెనని చెప్పినది. గున్నమ్మా నీవుచెప్పుము పాలాగునాకు తెలిపింపలేదు. దానికి నావిషయమై మాటలాడవద్దని యాతడు బలుకునంతలో గున్నమ్మ మొగమిట్లు పెట్టినది. దగ్గరకు దాని రానిచ్చి చెవులోనేమో చెప్పి తృప్తిపరచెను. మరిద్దరొకరై తిరగదూయుని పూర్ణమ్మబయటుకొని లోపలకు పోవుచుండ నా చేయిపట్టుకొని వద్దనిసునవ్వుచెట్టి యేమో చెప్పెను. ఇదికాదని అన్న పూర్ణమ్మపలుకు నంతలో అదేనక్కయ్యా యని గున్నమ్మచెప్పెను. ఆమాటపై నది నమ్మి ఇంతేనాయని నాతడు చటుకున శరచ్చంద్రు వద్దకువచ్చి చాలాభాగము చదివితిరేయనునంతలో మీరేమెచ్చవలెనా చదువును తమతెలివితేటలవద్ద నాలాటివాళ్లు కోటిమందైనను తృణమునైన జేయరని సిరునవ్వుతోను గలసి వంతెనవద్దకు షికారుబయలుదేరిరి. వీధిబోవుచుండ నాడవాళ్లుగోసకుబోయిరి నరే గదమగవాళ్లు

సహితము కూర్చున్నవారులేచిరి గాని ప్రథమమునుండొకదున్నపోతుకాలుమీదకాలువేసుకొనికాలు తీసివైవను తీయలేదు. సాంబశివరావు వానిచూచియే పోయెను.



5 రూపాయలు

మీహృదయము మంచినిశ్చితమైనదే! నా యనుభవమున మిమ్ముబోలినవారిని చూడలేదు. కొందరుగలరుగాని, వారునుందొక కాంతనుప్రేమించినవై వాహీకము మానుకొనితుదకు నఫలీకృతమనోరథులగుదురు. మీరట్లుగాక భావికాలవిషయమును గమనించి, ఈసంఘమునకు ఈవిషయమున మార్గదర్శులై, చిరకీర్తినొందసంకల్పించిరి. మీసంకల్పము నన్నుమందానందము పొందించుచున్నది. తమకీసంకల్పముమానములోపుననే తీరకలదని నాకొకయూహపొడమినది. నా సంకల్పమెన్నడురద్దుకాలేదు. సర్వేశ్వరుడు దీనినెట్లుజేయునో తెలియదు. నేనుమీదర్శనమునకురాలేదను కోపమునొందకనన్ను మీరరయవచ్చినందులకు సానుకూలమీకార్యమైనను జేయుటనాపరమావధియని సంపూర్ణముగాతలచితిని. అనిసాంబశివరావనెను.

శరచ్చంద్ర—ఎంతమాట; తమకృతములగు వ్రాతలతోనాకు సుమారుఎనిమిదివత్సరములనుండి పరిచయమున్నది. అప్పటినుండియు మిమ్ముచూచుసంకల్పము నన్నువిడువలేదు. తమవ్యాసమును తెలుగు పత్రికలోచూచితిని ఎంతవేగము వెళ్ళిదర్శనం చేస్తానాయని తొందర గలిగినది. మీపర్యటనను గురించిపశిటరుస్తానమున చూచితిని. వ

న్నిండో పేజీని మీ వ్యాసముచూచితిని. రెండిటియందుమీరీపండిత మండలిలోనుంటిరనేయుదహరింపబడి నది. కృతార్థుడనై తినని తలంచితిని. మాయింటతమ కాలు పడుట కంటెయదృష్టము పట్టుటయేదుర్ఘటముగ దా. మామండలములోనికి దయచేసినమాటయట్లుండ నమీపమున కువచ్చియుచూడకపోయిన తప్పుగదాయనియు, కృతఘ్నతయనితల చితిని, అనునంతలోకనుచీకటిపడినది. సాంబశివరావు రాండియనిఆయె దుటనున్న యొకతోటలోనికిపోయి ఆకులచేనట్టముగానున్న యొక చింతచెట్టు పాతనినెక్కుమని తానునూయెక్కి పోయెను. మాటలాడవద్ద ని సాంబశివరావు సంజ్ఞజేసెను, శరచ్చంద్రుడుఏమిపరిమాదకార్యమో యనిభయమందుచుండెను. పట్టపగలేయాచింతచెట్టునెక్కిన చూపరు లుపోల్పలేరుకనుక చీకటిపడ్డనికనెట్లుపరులు పోల్పగలరు. పోల్పలేరని భావుతనలో ననుకొనియెను. శరచ్చంద్రుడిట్టిపాట్లుపడినవాడు కాడనివా నిముఖమునలన సాంబశివరావు గ్రహించెను. అంత10నిమునములకి రువురుకాంతలువచ్చుచుండిరి. కొంతదూరమునుండియే అటునిటుచూచు కొనిప్రస్తావించుచుండిరి. కొంచముదూరముగుటచేవారిప్రస్తావనలుసాంబ శివరావునకు వినిపింపలేదు. ఇకవినిపించునకు ఁనుచూ వారియాగమాన మునకు వేచుండదగ్గిరబడిరి. అప్పుడీరీతిగా వారిరువురు బలుకుకొను చుండిరి.

పూర్ణ—మాబాగా దొరికిపోతినే.

గున్న—దొరుకుటయే మంచిపనియైనది.

పూర్ణ—నిజమేసుమా.

గున్న—మాకోపముగా నున్నాడుసుమా.

పూర్ణ—ఇకనా వెధవకోపము మనను జేసేదేమిటి.

గున్న—మనకంటెబాబుపై మరింతకోపముండవచ్చును.

పూర్ణ—తప్పకయుండితీరును. నేందే జరుచుచున్నాను.

గున్న—ఆవెధవకు దొరుకుతాడా.

పూర్ణ—వాడుచచ్చినా దొరకడు.

గున్న—ఎంత తెలివితేటలైనవాడే.

పూర్ణ—సందేహమేమి ఇట్టివానిని మనమికచూడము.

గున్న—ఏమిమాటలే యెంతనీవువిన్న వినవలెననియే యుం
డును.

పూర్ణ—మొకమో! ఎంతనేవుచూచినా తనివితీరదు.

గున్న—క్రియలకు దొరకకుండాయున్నాడే.

పూర్ణ—సరియిక నదేగాదా.

గున్న—బాగాచెప్పేవు ఇన్నిగాగా లేనిదదే కొరలయగునా.

పూర్ణ—నీచెవులో చెప్పినదదేనా.

గున్న—నీతోడదేనమ్మ.

పూర్ణ—ఎంతలేసివాళ్లు పడిముక్కుతారే.

గున్న—ఎవరికోసరం.

పూర్ణ—నిజంగా మనలాటివాళ్ళం ఇలాటివాళ్ళ పరువుదీయు
చున్నాము.

గున్న—బాగాచేప్పేవు.

పూర్ణ—ఆయిద్ద రొకరినొకరెరుగరట ! ఆలకించితివా.

గున్న—మరేం. ఆతనితో నెలాగు మాట్లాడినాడో చూచావా

పూర్ణ—ఆదేచెవుతాను. ఆతనిసంగ తెల్లాకనిపెట్టెను.

గున్న—చూడకేమి! యెంతచక్కనిమనిషో;

పూర్ణ—హాహా యెవర్తెకు ఆభాగ్యముపట్టునో.

గున్న—యేమో.

పూర్ణ—మాయన్నయ్య నెలనాకాకదు నివ్వానివట్టువేసి
నాడు.

గున్న—నెలవరకూ ఉంటాడన్నమాట.

పూర్ణ—ఆ! యుంచితీరాలి.

గున్న—ఉండనియ్యమ్మ కళ్ళవేసుకతీరుతుంది.

పూర్ణ—మరి రెండు రోజులుపోనిస్తూ.

గున్న—మనమా వెధవనిక కంటితో చూస్తే మాదిగివాడికి పుట్టినట్లే.

పూర్ణ—ఇందాకచూ చేవుగాదూ, కరణంగారే మునసబుగారే దండాలు పెడితే ఈవెధవ మీసాలుతిప్పుకుంటూ కాలుమీదకాలు తీశాడుగాదు.

గున్న—వాడుతియ్యకపోతే అయిపోయింది. తాగుముచ్చ వెధవ.

పూర్ణ—వాడిపెళ్ళం అడిగిందే. ఇంకాపదిరోజులుంటారటో బూచట్టంగారుఅని.

గున్న—యేమన్నావు.

పూర్ణ—ఇంతవేగం పంపమన్నాను.

గున్న—ఏమంది.

పూర్ణ—మా బ్రాహ్మనింట పుట్టవలసినవాడు. మీయింట పుట్టినాడు. అంది.

గున్న—ఇప్పుడుతీసుకోరావాలయన్నాను. నాకొల్లుమండింది. బ్రాహ్మణులకడేగాని మనకడపుట్టి కూడదుగావాలి.

పూర్ణ—ఊరుకోదే యేమంది.

గున్న—మీరుకదలనిస్తాగాయుంది.

పూర్ణ—ఆమాట నూరుకోలేను గదా.

గున్న—నే నూరుకుంటానూ! కోరుకుందూ, మూడురాత్రులు వమలుతాయూ, అన్నాను.

పూర్ణ—చచ్చింది ముండ.

గున్న—కాదులే సావిడిలో కూర్చున్న ప్పుడు కిటికీలోనుంచి చూస్తుందే;

పూర్ణ—ఇప్పుడు సంసారైంది. మూరుమనవు ముండ.

గున్న—కుదిరాకే, అది మారుమనువుది. వాడు తాగుబోతు.

పూర్ణ—అందుకే ఆముండకంత గర్వము.

గున్న—సరి యిక వస్తున్నాయిలే.

పూర్ణ—పొరపాటుపని జేసితిమే.

గున్న—అయిన దానికిక చింతయెందుకులే అనుకొనుచు మరికొంత ముందునకు పోయిరి. ఒకపావుగంటలో తిరుగు ముగ్గురై బేగిరా అమ్మ ఈపాటికి వచ్చియుంటారు, అనుమానపు మనిషి. ఇంత దొంగను మరి చూడలేదే, ఆ పెళ్ళాము విడిచిపెట్టి ఇన్నినాళ్లు ఎలా గున్నాడో గాని తోమ్మిమాసము లట.

పూర్ణ—ఆపెళ్ళాని నెంతపరీక్ష జేసి జేసి వదిలినాడో,

గున్న—పరీక్షయెందుకు ఇట్టివానికి పెళ్ళమైతే దానికాబుద్ధి లెందుకు పుడతివి, మనిషా పశువా.

పూర్ణ—అది నిజమే అని ఆ చోటు దాటిపోయిన కొంతసేప టికి వారా చెట్టు దిగిరి. శరచ్చంద్రుడు భయకంపిత గాత్రుడగుటచే కొన్ని మాట లాతడు వినలేదు గాని, సాంబశివరావును గురించివారు మాట్లాడుకుంటున్నారనియు నన్నుగూర్చికూడా మాటలాడుకొనినారని యాతడు పోల్చుకొనియెను, ఆమాటలలో నున్న ముఖ్యార్థము వానికి బోధపడుట లేదు. తననుగురించియు, నన్నుగురించియు, వీరు మాట లాడిరి. అనిమాత్రమే శ్రీశరచ్చంద్రు డెరిగెనని గురితించెనుగాని, ఈ కాంతలకు ఇందుగల సంపూర్ణార్థము బోధపడలేదని సాంబశివరావ నుకొనెను. వీనికి వేరుగానీ మాటలను వందించి మరిగొనక తొలగున

చెప్పిన గాని కార్యము సాఫల్యము గాదని తలచెను. వారిరువురు ఎప్పటివలె పం తెసకుపోయి తిరుగుముఖమైరి. వేగమింటికి చేరుకొనిరి. చాలాసేపు చేశారేమని యింటియజమాని యనగా చాలాదూరము పోతిమని యాతడు ప్రత్యుత్తరము జెప్పెను. భోజనమునకు నీళ్ళుపడి వేసి, మల్లుకట్టుకొని, సాంబశివరావు నాయనమ్మా రావచ్చునాయను నరికి, రానాయనా యని యామునలమ్మ బదులుచెప్పెను.

వారిరువురు రామలక్ష్మణులవలె లోనికిపోయిరి. ఇరువురు నిము సములమీద భోజనములుచేసి ఈవలకువచ్చిరి. వచ్చుసరికి నడవలో మంచముపై పక్కలువేసియుండెను. రావుగారు చుట్టనుగాల్చుచు, గుప్పుగుప్పున పొగవిడుచుచుండిరి. పాపమా శరచ్చంద్రుడు తొలిగిపో యిన బాగుండదని కూర్చునేయుండెను. వానిహృదయము గ్రహించి తమకు పొగకూడ పడదాయని రావుగారు చటాలున లేచిపోయిరి. అయ్యో! అయ్యో! మీరెందుకు లేవవలయునని బలత్కారముగా శరచ్చంద్రుడు వానిదండలుపట్టుకొని కూర్చుండబెట్టెను. రావుగారు కూర్చును నింతలో తాంబూలము నిరువురు వేసుకొనిరి. వారికిని వారికి రాత్రి పన్నెండుగంటలవరకూ రాజకీయము, భాష, కవిత్వము, వివిధ దేశవిషయములు ఆంధ్రదేశవిధానములు, ఆంధ్రుల పరివర్తనల గురించి సంభాషించుకొనిరి. శరచ్చంద్రునకి నిద్రపట్టెదనిసాంబశివరావు గ్రహించెను. మరియొకచుట్ట వెలిగించి అవలకులేచి వెళ్ళెనో యేమో గాని తెల్లవారు 4 గంటలకు సాంబశివరావు మంచముమీద లేనందుకు కారణము శరచ్చంద్రుడూహించుచున్నంత 4న్నర కావచ్చినది. సాంబశివరావు గబగబవచ్చి మీకుచాలానిద్ర 10 మార్లుపిలచితిని. పలక లేదు. మరిలేపుటబాగుండదని ఒంటిగానేపోతిని. అయిననూ పల్లెటూళ్ళలోనంతగా భయాలులేవని పలుకరి నయ్యో గట్టిగాకొట్టి లేపలేకపో యినాగా మామునలమ్మగారు కనిపెట్టికొని కూర్చునుటవల్ల రాత్రులు

నిద్రలేదండి. అందుచేత సంతసించి పట్టియుండవచ్చును. గట్టిగాకొట్టిలేపి న బాగుండును. ఎంతమాట ఒక్కరు వెళ్ళిరని శరచ్చంద్రుఁడు బదులు చెప్పెను. ఆయింటివారికెవ్వరికిని తెలివిలేదు. వారట్లు మాటలాడుచుండగనే సాంబశివరావు నిద్రపట్టిపోయెను. ఒకదివ్యసుందరి తలుపుతీసుకొని చీపురుకట్టపట్టుకొని నసారాలోనికివచ్చుట శరచ్చంద్రుఁడు చూచెను. దానివెనుక మరియొకతెయు తరువాత నింకనొకటియు మరియొకటియు వరుసగావచ్చి పాచిపనిజేయుచుండుట తాను కప్పుకొనిన వస్త్రపుపంచిరంధ్రములనుండి చూచుచున్నంత వారపనులుతీర్చుకొనిచనిరి.

సాంబశివరావు ఆదినముసహితము 7 గంటలకు పక్కపైనుండి లేచెను. ముందువారు నడచుచుండిరి. రెండుచెంబులతో నౌకరివాఁడు నీళ్ళుపట్టుకొని వెనుకవచ్చుచుండెను. ఎదురుగా నొకపురుషుఁడు ప్రత్యక్షమయ్యెను. వానిపరిచయము సూపాకులకు గలదు. ఈతనే సాంబశివరావు వెళ్ళుచుండగా దినములు మూఁడవును తాలుపై కాలువాడించుచున్న పురుషుఁడు. వీని పరిచయము ఇంతకుముందుకూడా సూపాకలకు గలదు. నిడదవోలునుండి వచ్చును మూరుటేరుగోదిగి ఆనాఁడు పన్నెండున్నరకొకనితో కూడి మతిదప్పి వచ్చుచున్నవాఁడుకూడా నితఁడే. ఇతను రాకకుముందు నెవ్వడో యొక పురుషునితో మాటలాడి తలుపు వేసుకున్న కాంతకు మగఁడుసహితముఇతఁడే ఆసమయమునవేళ తాను రా అన్నాయని యొకఁడుజెప్పి లోనికిపోయి పదిమాట్లు తలుపుదట్టి భార్యచేత తలుపుదీయించుకొని యాగదిని చూరించవాఁడితఁడే. వీనియింటికే ఆనాఁడుపూర్ణమ్మవెళ్ళిన సాంబశివరావు చెంబుపట్టుక వచ్చెను. ఆరాత్రి మొదలుకొని పూర్ణమ్మను పాపమాతఁడు కంటితోనైన చూడనికోపము సాంబశివరావుపై వానికి కలదేమో, యేమోయని సాంబశివరావు నాతెడడిగెను. అందుకు సాంబశివరావు బాదిచాలాదూరము. సపువస్త్రమవా; వద్గ్రంథకాలక్షేపమమేమైనచేయుటాడను. వస్త్రముపై దేశము

కెట్లు వ్రాయబడెదవు. ఈబిభీషణ ప్రభుత్వమునకొక పోలీసుకానిస్టేబు
ల్ బూటుతో తంతే మనవస్తాదులన్నియు దమ్మిడీకి మారునా యని
సాంబశివరావుపలుకుటకు వానికొక యుపాయముగానంగట్లుండ వీనితో
వైరముసహించుట ప్రాణాపాయమేయని తలంచి వానిమాటలలో
నగల సమర్థతనుచూచి పాపమాతడు మూర్ఖుడైనను వీనిమించిన స
మర్థుడని నిశ్చయించి మాఱుమాటాడక తొలగిపోయెను. కాని వీనివల్ల
నపాయము రాకమానదని సాంబశివరావు స్థిరపఱచుకొని వీనిపైనొక
యుపాయము తెచ్చిపెట్ట సంకల్పించుకొనియెను.

శరచ్చంద్రుడు వాసితో సాంబశివరావుపలికినపలుకులకు ఆశ్చ
ర్యపడి యెంతదూరమునకు మాట్లాడినాడండీ యనుసరికి కాదుమరివ్వా
రులట అంతనిర్లక్ష్యము దౌర్భాగ్యపు వేధనకు అనియిరువురుకలసి కా
లునకు పోయివచ్చి దంతధావనము జేసికొనుచుంతలో టపావిప్పి యుత్తరముల
న్నియు నదివివేసినుగాని అందునొక యుత్తరము మాత్రము ముఖ్యమైన
ది. అదిచదివి వేరుగానుంచి వారపత్రికలు యేకరువుపెట్టుసరికి కిన్నరకావ
చ్చినది. ఈలోగా వానిని యెన్నిసారులుపిలిచినను వెళ్ళలేదు. పత్రికా
న్వేషణమైనది. జవాబువ్రాయవలసిన యుత్తరమొక్కటే గలదు. అది
మాత్రము పైనుంచెను. సాంబశివరావు విడిచినపత్రిక మెల్లను శరచ్చం
ద్రుడు చదువుచూనే యుండెను గనుక ఇరువురును ఒక్కసారే లేచిలోని
కి వెళ్ళునరికి ప్లేట్లు అమర్చబడి యున్నవి. అవి కాళీజేసి కాఫీత్రావి ఈవలకు
వచ్చిరి. కిటికీలనుండి వారిభోజనములకై రాలుమనగున్నమ్మ పూర్ణ
మ్మలుచూచుచున్నారు. తమరు మాయింట కాలుపెట్టరు అనిసాంబశి
వరావుతో శరచ్చంద్రుడు నగముభయముతో బలుకనింతలో మనిషిప
రుగునవచ్చి యెందుకో కబురుపంపిరి, యనియనగా, నొకరేనిలువబడు
మని ఏమోవ్రాసి అనియును ఏడూ రాయిలును వానిచేతికిచ్చి వెంటనే
వెళ్ళుమని చెవులోనేమో చెప్పిపంపెను. వాడు వేగమింతగంజి అన్నము తి

నిపోయెను, ఏమంటిరి నన్ను నొకసారిరమ్మంటిరా మీరుఇప్పుడు వెళ్ళ
రుకదా. వెళ్ళవచ్చును రేపునేనుతప్పకవస్తాను. రావలసినకార్యములు
న్నవి. మాట్లాడదాము రండి. ఏరయ్యమనలోబియ్యేప్యాసైనముండకొ
డుకులు, ఆంధ్రులలో10మందికనిపించుచున్నారు అనివానిమాటలకు
మరికొన్నిసమాధానములు చరిత్రపూర్తిచేశివేసినారా. ఎలాగుందిత
మాషాగానున్నదా. యనిమరియొకపుస్తకం చూచిరామచవారేవ్రాసి
రి. అనియొకపుస్తకమువానికిచ్చెను, ఆపుస్తకముబట్టుకొని తానావసా
రాలోనికుర్చీపైకూర్చుని చదువప్రారంభించెను.

సాంబశివరావు పడుకున్న గదికిని వసారాకును సుమారు నూరు
గజముల దూరముండును. ఆగదిలో సాంబశివరావు మంచముపై చు
ట్టకాల్చుకొని పడుకొనియెను. పూర్ణమ్మ గున్నమ్మలిరువురును పరుగు
నవచ్చిరి. గావెంటనే పెద్దత్తా మంచినీళ్లు తెచ్చిపెట్టుదూ యనెను.
పాపమా మాటలోనే వెనకకు పోయెను. ఈలోగా గున్నమ్మతో నే
మో మాట్లాడెను. ఇంతలో దానిరాకను గ్రహించి యూరుకొనియె
ను. మంచినీళ్లుద్రావి కొన్నినీళ్ళు గున్నమ్మపైట దడిసిపట్టు పైనుమ్మె
ను. గున్నమ్మ సీదరించుకొనుచూ ఎంత చిత్తనివాడివి యని బట్ట
పిరాయించుకొనబోయిన యంతలో పూర్ణమ్మతో మరికొన్ని మాట
లాడెను. ఇంతనిరువురు నిలువబడి యుండిరి. పెద్దవాడివని యనిపించు
కొని ఇట్టిపనులేమి యని అన్నపూర్ణ బలుకగా నీతోడు సుమా ఇం
తకుముందు లేవు. మీవల్లనే నాకీ దురభ్యాసమైనది. ఇంతకుముందు
నే నెరుగను. ఇంకా గున్నమ్మ నడుగు ! నామాట యబద్ధమేమో !
యని సాంబశివరావనగా ! గున్నమ్మ నిజమే ఈలాటి పనులింతకు
ముందు లేవు. నను చూచి నేర్చుకోలేదు. నేర్చుకుంటూయున్నాడు !
నోరుంటే తలగాస్తుంది. యని గున్నడు అత్తయ్యా మాటలాడే! మీ
యిద్దరు మాటలువింటాను. అని బలుకు నరికి యేమిమాట లాడను

నోరు మూసుకొని మాగున్నను నేర్చుకుంటుంది మెల్లగానూ. అన సాంబశివరావు మీగున్నను నేర్చుకొంటుంది. మెల్లిగా నాదగ్గరేనా ? మీ చెల్లెలుకు మేష్టరవును నువ్వేనా యేమి ! ఏమి చిన్నత్తా నీకునీ విద్యల నేర్పించినది ఖాయత్తయ్య యేనా. నేర్పినవా రెవ్వరు! మా రామానుజం మామగారా పాపమాయనకే రాదట నీకేమి నేర్పును. అని నవ్వెను.

అన్న—ఇదెక్కడి మనిషమ్మ! లోకమల్లా మంటబెట్టినాడు ! నీకెట్లు తెలుసును ! చెప్పవు ! అని పూర్ణమ్మ చేతులు పట్టుకొనినది.

సా—మీరనుకొననే విన్నాను ! నాకేం దెలుసును ! నీచెంబు నాటిరాత్రి నువ్వును మీ చెల్లెలు మాటలాడుట లేదా.

గున్న—అమ్మయ్య యెంత దొంగే; అప్పటిదగ్గిరనుండి తెలిసే యున్నావా.

సా—నిన్న శియముగా.

పూర్ణ—కొందరేమి అలాగ.

సా—వాళ్ళ కర్మానుభవం.

పూర్ణ—నిజంగా అంటే.

గున్న—పోనిలేనత్రా ఏమిమాటలు.

సా—పాపము ఒత్తిలాంటిది. యేమి యెరుగదు. అమాయకురాలు.

గున్న—అమాయకురాలనే నీవన్నట్లు.

సా—నువ్వమాయకురాల వంటే ప్రిపంచం మండిపోతుంది.

పూర్ణ—కాదుగాని, మీరున్నన్నాళ్లు సరదాగా నుంటుంది ! మీరు వెళ్ళిపోతే యేలానో.

సా—నాతో వెళ్ళిబోరాండి.

పూర్ణ—అంత అదృష్టమా.

సా—అది యదృష్టములేనిమాట యనిపించుకొనదూ.

గున్న—నిజంగా నేనమ్మ నీవు వెళ్ళిపోతే యెలాగునుంటాము.

సా—నాకంటె మంచివాని నప్పజెప్పి వెళ్ళిపోతాను.

గున్న—ఎవరు.

సా—అదుగో.

అన్న—అయ్యో, అయ్యో,,

సా—కబురుల కేం లే, కళ్లుకంచాలమీద నోరురామ రామ.

గున్న—కబురులు కేం గాని అక్కయ్యా చూచిరా;

అన్న—ఒంటిగంట వేళండి. భోజనానికి ఆయనని లేవమని చె ప్పండి. పాపం ఒంటరిగా కూర్చోలేనమ్మ ఈమాటలన్ని సాగవని అతని మొకంమీదయే మోపుస్తకం బాదివేసినాను. ఈకాలంలో అమాయకు లు బ్రతుకలేరు. మరి అతనినిభోజనమునకు లేపు. లేవమ్మ. శీఘ్రప డెఅనిఇద్దరుదొడ్డికిపోయిరి. శరచ్చంద్రుడునుసాంబశివరావున్నస్నానము నకు లేచి నిముసాలమీద భోజనము జేసిరి. తాంబూలము లమర్చబడి నవి. మునివాకిలికివచ్చినగాలివేయునని సంకల్పముతో సాంబశివరావు ఈవలకు వచ్చునరికి మార్గస్తునినోట నొకమాట వినిపించినది. ఇకవాని కి మతిలేదు. తుళ్ళిపడెను. బయకంపితశరీరగాత్రుడై పిచ్చిపట్టినవానివ లె నీవలకువచ్చెను. వానిముఖచంద్రబింబము మంధ్యందినమార్తాండ బింబమున మించినట్లున్నది. మోమునుచూచి గున్నమ్మయు, పూర్ణ మ్మయు ఆశ్చర్యపడిరి. నవ్వు వానిమొగమున వెతికిననులేదు. పెదమల దరుచున్నవి. ట్రింకుతీసెను. కొన్నిరూపాయలు జేబులో వేసికొనియెను. నిరుపమానమగు దుస్తులు ధరించికొని శరచ్చంద్రా; సైకలు పంపుకొ ట్టు బట్టలుకట్టుకో యనితనుగబగబ డ్రెస్సుకేసొచ్చెను. రెండుగంట లుదగ్గరమైనది. తలమాడిపోవుచున్నది. అనిపాంథులుప్రయాణముచా లించుకొని చెట్లనీడలను గూర్చుని సమయము. అట్టిసమయమున జ

మీదా గపిల్లలవలె ముస్తాబులై వారిరువురు బయలుదేరునరికి కిటికీల నుండి చూచుచున్న వారిదగ్గరకు వెళ్ళి ఇప్పుడేమా బాప్ప గారి యింటికి వెళ్ళివస్తామన ఇంతియెండలో నేమికర్మమని వారనుచుండగా నిజము చెప్పగా పెనుగొండవెళ్ళరేపు రాత్రికివస్తామనిచెప్పి యొప్పించి యిరువురు ఆతొందరపోయి అటుబండిదిప్పి మారుటేరువరకు రోడ్డునన డిపించి అటునుండి బండితిప్పి వెనుక సాంబశివరావు జాగ్రతగా బట్టుకొని నిలువబడ శరచ్చంద్రుడుబండి దూకుచుగా చొక్కనొకగంటలో గమ్యస్థానముజేరుకొనిరి. తనలో నెక్కడదిగడమోయని సాంబశివరావు భావించెను. గాని తుదికెక్కడదిగుటకు నిశ్చయించలేదు. పవలు 8 గంటలపదినిముషము లకు గమ్యస్థానము చేరుకొనియెను.

౧౨

నాటియుత్తరము

ఎక్కడచూచినన నేమాటలు. వూరు గుబ్బుమని పోవుచున్నది. మంచికుఱ్ఱవాడురా పాపమనువారును. నిన్న కాఫీహోటలులో గంట సేపు మాటలాడినామనువారును ఎంతఘోరమనువారును అవమానము మేనల్లుడంటే మరియంతయభిమానమనువారును సర్వేశ్వరుడే పంపున రమ్మనుమనెనో తెలవదనువారును పాపము 25 వత్సరములవాడనువారును లోకము దానిచిత్తము ఎవరికెట్లు తిన్నగానున్నదో అట్లను చుండిరి. ఇట్టిస్థితిలోనున్న పాలకొల్లులో ఇనస్పెక్టరుగా నొకబ్రాహ్మణుండెను. వానిబసకుమన సాంబశివరావునుశరచ్చంద్రుడునుచనిరి. శరచ్చంద్రుడనిఆయినస్పెక్టరుగారెరుగనుగానిఆసాంబశివరావునుమాత్రం 10 వత్సరముల క్రిందటనెరుగును. ఆయినస్పెక్టరుపేరు గోపినాథుడు.

గోపినాథునికి [illegible] రా ఎప్పుడు దయచేసిరి. [illegible] సాగా నున్నారా, అని [illegible] చేయండియని అన్నా [illegible] ! [illegible] పెనుగొండ. నేను పెనుగొండ [illegible] నుంచే చూశామని [illegible] పరిహారం లేదు [illegible] చెప్పగా అన్నా ! [illegible] బస, [illegible] ఇంకా నటువంటి [illegible] ? [illegible] దాము. పడుకుంటావా ? [illegible] చతబస్తీ ! బొడ్డబావాయ [illegible] ! [illegible] అని [illegible] 10 [illegible] వాళ్ళ కంపుతో ! అన్నా ! [illegible] పోయాను. [illegible] 7 సంవత్సరములు [illegible] ! [illegible] ! ఆహా ! యని [illegible] వసారాలో [illegible] ము గనబడ్డా దన్నా ! [illegible] ! [illegible] పని దగిలింది. [illegible] ! [illegible] యీవూరు, నాన్నమ్మ, [illegible] ! [illegible] పెద్దకేసు జరిగినది. [illegible] ! అవును. [illegible], [illegible]. [illegible] పించనుగదా !

మరేమి ? [illegible]

చంపివేయడమే! యేలాగున. ఒకదానిపై నిద్దరు కన్నువేసినారు. ఒకడు దరిద్రుడు గాని బాగుంటాడులే. వానిపై దానికి రంగు. రెండవవాడు కలక్టరుగారి మేనల్లుడు. వాడేమి ప్రమాదము చేస్తాడో అని ముందు వీడే తెలిసికొని చంపివేసెను. మంచి బాగా ఆలోచించిరి. వడిసినట్టులేయుంది. ఇవి మీయనుమానములు గాని నిజము గాదుగదా! కాదు కాదు. అందరనుకొనుసంగతి. అయితే దీని రహస్య మిదిగాదు నేను కనిపెట్టినాను. ఆకుర్రవాడేమైనాడు. ప్రస్తుతం అరెస్టుచేసినాము అనుమానముక్రింద. పాపం వాని కెవరైనా యున్నారా? ఎవరు లేరు. దిక్కుమాలినవాడు. మీకేమిటి లాభం. యేముంది. ఈలా గిది జరిగియుంటాదన్నా! చెప్పదూ. ఈకూపీ లాగుదాము. చచ్చినవాడి కెవరైనా యున్నారా? యెవ్వరు లేరు మేనమామే! వాడు లక్షాధికారిగదూ, ఆహా! వాడు వంతు అంటు కుంటాడని వాడికొడుకే ఈపని జేసినాడు. వాడు మూడురోజులక్రింద రాజమహేంద్రవరం వెళ్ళి వైరిస్తే వాడు పన్నెండుగంటలకు వస్తాడు. మంచి యినస్పెక్టరులాగే యున్నావు. వాడుండకపోవడమే సొగసు. వాడితరఫువాళ్లు ఇక్కడ నెవ్వరు లేరా? వున్నారులే! రామారావు గాడేనా? వాడే నీకేం దెలుసును. నాకు దెలియదు. మొన్నటిరాత్రి తాగి, రామారావొకడు, పండితమండలిలో నొకవస్తాదట వాడొకడు. మరియొకడు, మారుటేరునుండి వస్తున్నారు. నేను చూచినాను. మాదరోచ్చగులురా! మనవాళ్ళలో నిప్పు డేలాటివాళ్ళు తయారైనారనుకున్నావు. ఆవస్తాదున్నాడు, వాడు బలేమైనమనిషి. వాడెంతకైన దగును. వాడిని పట్టివేసి ఇల్లు తణికీచేతురు రంగులన్ని తేలిపోతవి. అన్నా త్రాగివచ్చినారని అన్నాను. నన్ను సాక్ష్యమునకు లాగేవు సుమా! నేను పోవాలి. చిన్నతమ్మునికి సంబంధములకు తిరుగుతున్నాను. దిక్కుమాలినవాడు వాడినిపోషించేవారేమి? లేక, లేక ఒక్క

పిల్లడు నీకున్నాడు. పోతామన్న పాలకొల్లు చూచేశాము. నరసాపురం పోయి రేపు వస్తాము. ఇనస్పెక్టరు అన్నా వెళ్లుమని సైకిలుతో సూపరింటెండెంటువద్దకు పోయెను.

ఇనస్పెక్టరు, సూపరెంటు, ఇరువదిమంది పోలీసుకానిస్టేబులు తుపాకులు పట్టుకొని సాయంత్రం నాలుగుగంటలకు వస్తాదిల్లు ముట్టడించిరి. వస్తాదుగారు లేరు. వెంటనే నీభర్తయేడి యని వానిభార్య నడిగిరి. నాకు తెలియదని యామె పల్కినది. ఇంటినుండి పొమ్మనిరి. తొలగిపోయిన నది గ్రామకరణం మునసబు బారుకేలువచ్చిరి. ఇల్లు సోదాచేసిరి ! నిన్ననే రక్తముతో తడిసిన యొక దారుగలకత్తిపెట్టె వారికిదొరకినది. మరియేమియు వానియింట చిక్కలేదు. సాయంత్రి మైదు గంటలకు తనికీయైనది. వారందరు గలసి రోడ్డుపై నుండి సైకళ్లతో పోవుచుండిరి. తుదకీరోడ్డు నెక్కేటప్పటకు ఆరుగంటలు కావచ్చినది. కానాపై వస్తాదుగారు ఒక కత్తిని, రివాల్వరునులోన సంధించుకొని కూర్చుండిరి. వానిని దూరముగా కానిస్టేబులు చూచిరి. ఇనస్పెక్టరుకు సంజ్ఞజేసిరి. వాడు సూపరెంటుతో జెప్పెను. వీరినిచూచి వస్తాదుగారు ప్రక్కకు తప్పుకొనుచుండెను. తనయిల్లు తనికీ యగుట యాత డెరుంగును. గాని తనవద్ద నున్న యాయుధములు మంచివిగావని తప్పుకొనుచుండ, నాగు మనిరి. వా డాగలేదు. పోలీసువారు పరుగెత్తిరి. వాడును పరుగెత్తుటకును ప్రయత్నించెను. ఇందేనో ప్రమాద ముండెననియు వాడు నాకొరకే వచ్చెననియు సిద్ధాంతముజేసికొనియెను, నిలువక పరువెత్తెను. సూపరెంటు యాజ్ఞయైనది. అందునొకడు ఫైరు చేసెను. వాని మోకాలు ఎడమప్రక్కకుతికి దగిలినది. పడిపోయెను. పట్టుకున్నారు. మొలలోకత్తియు జేబులో పిస్తోలును కలదు. వాని పట్టుకొని నరసాపురం తీసుకొని పడవమీదుగుండా పోయిరి. వారువచ్చుచున్నది రాధారీపడవ, మేలుబోటులో రామా

రావు దిగుబని అబోటు వద్ద నెల్లరును కాచిరి. రామారావు ఈవార్త మారిటేరులోనే వినియెను. తోసివేస్తారని స్థిరపరుచు కొనియెను. ఒక టికెట్టు [illegible] జీవితముపై నాశ విడుచు కొనియెను. అతని [illegible] తప్ప మరేమియు లేదు. అది [illegible] చేతినుండియూడదీసి తనవద్దనున్న కత్తి [illegible] పడవమీద నేపండుకొనియెను.

ఆసిదత్రి పెద్దదై పోయినది. మేలుబోటుపాలకొల్లులోనాగినది. మె [illegible] రామారావు [illegible] పడవలో బాగుండెనని ఇనస్పెక్టరు [illegible] పడియున్నవాని యాకృతి [illegible] ఇకనేమున్నది ఆశవమును వేరొక [illegible] మరియునాటికి ఆసుపత్రిలో [illegible] సాంబశివరావు రాత్రి [illegible] నాతడు కూర్చునియె [illegible] పోల్చుకపోరు. రూఢియైనది. రామారా [illegible] చంపించెనను. వాడుకమరియు నాటికి [illegible] పాలకొల్లు [illegible] అల్లుకొనినది. పోలీసు యు [illegible] చేకావలసిన [illegible] చినారు. వాయిదాయిక [illegible] రోజులున్నది. [illegible] కలక్టరువద్దనుండి నరసాపురం [illegible] వచ్చినది. 11 గంటలగునకి శరచ్చంద్రు [illegible] మీదశరచ్చంద్రుడు విడి [illegible] సాంబశివరావు సైకిలుతో పంటితమండ [illegible] శరచ్చంద్రుడే [illegible] శరచ్చంద్రుడు ప్రకాశరావు [illegible] అన్నను [illegible] పెట్టెను. ప్రి [illegible] అన్నను తిప్పి వెంటనే

పాపమతను స్పృహదప్పి చెమటలెక్కి పడుండెను, తనపోకట్టురుమాలుతో శరచ్చంద్రుడు వానికివిసిరిచమట ఆర్పెను. ప్రకాశరావునకు స్పృహలేదు. అట్లే వాని గనిపెట్టుకొని సాయింత్రి మైదుగంటల వరకు కూర్చుని యుండెను. ఇరువురులేచి కాఫీక్లబ్బునకు పోయి ఇంత టీ ద్రావిరి. వారీ పన్నెండురోజులు నరసాపురంలోనే యుందురు. పాపమెన్నటికైన బైటబడకపోదని గ్రామస్థులు నిశ్చయించుకొనిరి.

ఇక ముసలివాడు నాగభూషణము గోలయేమి చెప్పుదుము. తానులక్షాధికారి మర్యాదస్థుడు. లేకలేక నొకకుమారుని గనెను. ఎవరుజేసినది గనుక స్వయంకృతాపరాధము తనకొడుకు తనమేనల్లుని ఒకనిచే చంపించెను. అదిబైటపడినది గదా యని వజ్రము మ్రింగి ప్రాణము తీసుకొనియెను. ఎవనిసాధింతురు ఎవనినిందింతును నాపాపమును తిట్టుకొందును, పాపమాతనెత్తి అతనిభార్యకు కోడలకు సమానమైన దుఃఖమే ఇకదుఃఖము లేనిదెక్కడ సర్వదం దుఃఖమయమైయున్నది. మనకమలం తండ్రి డాక్టరు గ్రామంలోలేడు. కమలంముసలమ్మలు మాత్రమే యున్నారు. ముసలమ్మకీ గోలకావలయునా! కాటికికాళ్ళ చాపుకున్న ముండ డాక్టరుగారు రేపు కూనీయగుననగా బయలుదేరినారు నెల్లూరునకు కుమారునివద్దకు. అతనికీగోల యేమిదెలియును. పాపం మధ్యాహ్నంనాలుగుగంటలైనది. కమలమునకుతండ్రివెళ్ళినవద్దనుండియు నిద్రలేదు మనమాకారణము నెట్లునిశ్చయింతము ఈకేసు దగ్గరనుండియు ఆమెకు ఈచిత్రము మాయానాటకముగా కన్పించు చున్నది. మంచముపై ముసుకేసుకొని పడుకొని ఇట్లుదలంచుకొను చున్నది. నాకింతవరకూ బోధపడకున్నది. ఆశనెవ్వరు అంపినారు పేరునులేదే ఆరేయిని నాడుప్రకాశరావు మీనాన్న నీకిచ్చిన యుత్తరమిదుగో యని యిచ్చిన యుత్తరము దిండ్లకలోనుండితీసి తలుపులన్నియు మూసి గెడలువేసి ఇట్లనుకొనెను.

సుందరీ కమలమూ నీవు సూర్యప్రకాశమువలనగాని వికసింపవని నేనుమున్నూటికిని నమ్మితిని. ఈలోకమునసీవుతప్ప నాకురెండవ ప్రేమాస్పదమగు పదార్థములేదని నీవుతప్పక నెరుగుదువు కమలమును వికసింపజేయ తలంపు ఒకదోషాకరునకు కలిగెను. వాడొక కళంకుని మూలమున నన్ను చంపింపనెంచెనని పేరునూరుదెలుపక నాపాలిరక్షకు డెవ్వడో జాబు నాపేరపంపెను, నేజాబుచూచి భయకంపిత శరుదనై యుండ నింతలో రాజమహేంద్రివరము వెళ్ళి రాత్రిపన్నెండుగంటలు మేలుకోవచ్చి పెద్దగోపురంవద్ద పరుండితిని. నాకీస్వప్నము వచ్చినది. నేను ఉదయము స్నానమునకు వెళ్లుచుండగా నన్ను పోలీసు కానిస్టేబు లెవ్వరినో చంపితినని ఇరువదినాలుగుగంటలు చీకటికొట్టులో బంధించిరట నన్నునొక రుషివచ్చి చక్కని శ్లోకవను పంపివేయుచుండ తెలివివచ్చినది. ఆసమయమున నాకలలో నాకు గలిగిన భయమపారము దానివ్రాయనాతరముగాదు.

ఇట్లు నీమనోహరుడు,
సూర్యప్రకాశము.

అటులనే యొకరు నరకబడుట. అకారణముగానీతను బంధింపబడుట. ఒకరక్షకునివంటి పురుషుడు వానివిడిపించుట 10 రోజులలో కల ప్రత్యక్షమైనది. కలలోనే భయముపొందిన తనునిజముగా కారాగృహమున బంధింపబడెను. ఎంతభయముపొందెనోగదా, మూడు రోజులు తిండిలేకుండా నెట్లుండునోగదా, నావైవాహికము నేనెరుగను. నాభర్తచావు నేనెరుగను, నాకు లోకజ్ఞానమువచ్చినది మొదలు ఆ సుందర విగ్రహమును చూచియు, ఆమృదుసూక్తుల వినియు జీవించుచూ నాపతి యతనేయని నమ్మితిని. ఆశించితిని. ఆనందించితిని. జీవించితిని లేకున్న నాకీ లోకమున సంతసము గూర్చువస్తు వేదున్నది. ఒక్కటియైనలేదుగదా నామనోహరుడన్నట్లు ఈకమలము సూర్యప్ర

కాశము నాశించియే ప్రాణముతోనున్నది. లేకుండిన దీనిదలచు వారెవ్వరు నాపాల, నానాథునిపాల, ప్రాణదాతయై పరమార్థమై పరుడునై నిలిచిన యీమహానుభావుని కనులారగాంచి మాపాపవల్లులు ఆదివ్యుదర్శన లవిత్రమువలన నెప్పుడు నిర్మల మొనర్చుకొందుమో గదా, ఎంతమాట జగన్మోహనుడగు నానాథుని యేదుష్టులుచంపనై యుండిరో, ఆదుష్టులే 10 దినములు దిరుగక బలత్కారమున మ్రగ్గుట తాత్కాలికముగాతటస్థించిన వ్యక్తి కాదు మా పాలి దైవము. కారాగృహమునుండి నాముద్దులమూటను తప్పించుట పూర్వము దుష్టశిక్షణ శిష్టరక్షణ, సాంబశివునకు మాత్రముండెడిదని యందురు.

ఈ కలికాలమున నాసాంబశివుడు మాపాలపరోక్షముగా నుండి రక్షింపవచ్చినా ఆదివ్యమూర్తిని, ఆదేవదేవుని, ఆలోక బాంధవుని ఆ యనుపమానగుణుని, యా యనూనకరుణాకటాక్ష సమన్వితుని యా యాదిమూర్తిని, ఆ నిరామయుని, అప్రభావ సంపన్నుని యా యాపదోద్ధారకుని, ఆదుష్టశిక్షితుని, ఆశిష్టరక్షకుని ఆసాంబశివుని, కనులారా చూచు పావన దినమెయ్యదియో గదా! నాడు గజేంద్రుని రక్షించి, మకరిని సంహరించుటయు, ప్రహ్లాదుని రక్షించి, హిరణ్యకశిపుని బరిమార్చుటయు, మార్కండేయుని బ్రోచి, యముని దండించుటయు, వందలకొలది వత్సరములు బట్టెనే. దుష్టులను రూపుమాపి, నా నాథుని రక్షించుట ఆదివ్యమూర్తికి 10 దినములు పట్టలేదుగదా 12 రోజులున్నది. ఈపన్నెండు రోజులు నాపాలి పన్నెండు యుగములుగా నున్నవి. ఈదినములు దాటుటెట్లు రక్షకా! ఎక్కడరక్షకుడు మాపాల గూఢరూపివై కాపాడుచున్న మహానుభావా! నీవు తప్పక నాదిదేవుడవు. నీవే మాపాల సాంబశివుడవు. నీ దేవదేవి గంగ అందుబుట్టిన కమలమును నేను నన్ను దినదినము నంతసమున దేల్చుచున్న సూర్యప్రకాశమును నీవు నిర్మూలము గావింతువే. ఆతడు

సత్పథకామి, దోషాకరులనే తలనిక్కించుకొను నీవు నీపాదము నాశ్రయించి సంచరించి నీ గర్భసంజనితమైన నాకు మనోహరుడు గానున్న వానిపై నీకరుణాదృష్టులు రాకుండునే వచ్చును. వచ్చినవి ఇకనుమాత్రమొక్కటి గలదు అది యేదందువా నీదివ్యమూర్తిని మాదంపతులకు చూపించుట మాకదియే మోక్షము, అదియే స్వర్గము. అదియే జన్మసార్థకము. అదియే, అదియే, జన్మసాఫల్య మనుకొని ఆయుత్తరమును ముద్దాడి రైకలో దాచెను.

౧౩

కే. రా వు.

సాంబశివరావు పాలకొల్లునుండి యూదినము సాయంత్రమునకే నరసాపురము పోయి ఆదినము నాటిరాత్రి పన్నెండుగంటలకు మారు పేరుతో సంగతిని విని తెల్లవారుసరికి రాజమహేంద్రవరమునుండి పగలు రాజమహేంద్రవరములో పని చూచుకొని సాయంత్రము నిడదవోలు రేవునుండి 12 గంటలు రాత్రికి తన బావగారింటికి పోయి అట నుదయము టిఫెను పుచ్చుకొని, పండితమండలిలో జరిగిన గోల తమ బావగారగు సింహాద్రివలన విని, పాప మెంతో హారుణముజేసెను. తుద కేమైనది చెప్పు చెప్పుము. ఎప్పుడు అని ఆశ్చర్యముగా నతనివలన నామూలాగ్రముగా విని 8 గంటలకు అటునుండి బయలుదేరి సింహాద్రియు సాంబశివరావును పావుతక్కువతొమ్మిదిగంటలకు సైకిలుతో వచ్చిరి. వారి రాక యూదినము మాత్రము నిర్ణయమయ్యెను. వచ్చి సాంబశివరావు సత్వాదరముతో నాయింటివారు హడావిడిగా తీసు

కొనిపోయిరి. నౌఖరును చూచి యొకయుత్తరమును వ్రాసెను. వ్రాసిన యుత్తర మిట్లు జదివెను.

శ్రీరస్తు చిరంజీవియగు శరచ్చంద్రునకు ఆశీర్వచనములు.
నీకు నెందుకు సంబంధింపని యాక్సిడెంటువానికి జామీనుండుట. సజాతీయధర్మమేగాని వాయిదావరకూ నరసాపురంలో నుండుట ధర్మేతరము గాకపోదు. ముసలమ్మకు పాప మెట్లుండెనో నీసైకి లిచ్చి ఇతనిని పంపినాను, నీవును ప్రస్తుతము నీజామీనువల్ల విడిపింపబడిన వాడను మీగ్రామంలోనే యుండవచ్చును. వాయిదాకు వెళ్ళవచ్చును.

గ్రహింపవలెను.

ఇట్లు నీమిత్రుడు.

అను వ్రాతలోనున్న యుత్తరమును, సైకిలును వాని కిచ్చి నీవక్కసొమ్మొందా అని చెవులో నేమో చెప్పి వానిని పంపెను. వాడు టీ డబ్బా, కోకో డబ్బా, గోధుమనూక అన్నియు తెచ్చి అమ్మగారి కిచ్చితిని. బాబుగారు ఎంతయైనదని యడిగి ఆసొమ్ము నాకిచ్చివేసినారు అని వాడుచెప్పగా పోనీ మనకుమిగిలినది. అతనొకవెఱ్ఱివాడు సుందరంబాబూ అని పిలిచి వచ్చినవానినిచూచి నీసొమ్మొకటియును నాసొమ్మొకటియునా యన నాతను మంచివాడవులే యూరుకోండు యను నింతలో వానియడావడిచూచి ఇదిమాటలాడుటకు సమయము గాదని యెంచి గున్నమ్మ పూర్ణమ్మ సింహగిరితో మాటలాడుచువానిని వాలుకంటపరికించుచుండిరి. వాడవ్వారిచూపులను చూడకపోలేదు. మొన్నప్రధానయుత్తరమని ఒకవద్దనుంచియు జవాబు వ్రాయమరచిపోయెను. ఆవుత్తరమునకు ;—

బ్రహ్మశ్రీ వేదమూర్తులగు ఆంధ్రవిశ్వజ్ఞ మహాసభాహ్వాన సంఘాధ్యక్షులగు వెంకటాచార్యులుగారి దివ్యసన్నిధానమునకు నమస్కారపురస్సరముగా వ్రాయువిజ్ఞాపనము.

సభ ఇంకను మానమున్నదనియు నన్ను అగ్రాసనాధిపత్యమును వహించుమనియు తాము వ్రాసిన యభిమానపురస్సరమగు లేఖను సహస్ర నమస్కారములతో శిరసావహించితిని. మహామహులగు తాముండ నన్ను నగ్రాసనాధిపత్యము వహింపుమని వ్రాయ నాయెడ ప్రేమము కంటె నాయందు విశేషత లేదను సంగతి నాసత్తువముబట్టి నేను తెలుసుకొంటిని. సర్వసమర్థులగు పండితరామశాస్త్రిగారిని గాని దివ్యమూర్తులగు వీరభద్రాచార్యులవారిని గాని అధ్యక్షులుగా నియమించుట నాయభిప్రాయము. మనసంఘమున వితంతువులకు వివాహములు నెలకొల్పవలయునను తీర్మానమును నొందు నెలకొల్పవలయును. సభాకాలమునకు ముమ్మాటికివచ్చి మీయుద్యమము చూచి కృతార్థుడ నయ్యెదను.

ఇట్లు మీపాదసేవకుడు.

యస్॥ రావు.

అని వ్రాసి కవరులోపెట్టి పైపేరువ్రాసి దీనికి అణాబిళ్ళ అంటించి టపాలోవేయుమని వానికిచ్చిపంపెను. అప్పటికి రెండురోజులతాలూకు పత్రికలు నిలువయున్నవి. వారపత్రికలు నాలుగురోజులకిందటే వచ్చినందున రెండు దినపత్రికలు గంటలో చదివివేసి జోడుకాలినుండి తీసి బట్టలు కొయ్యకు తగిలించి ఇక చేయవలసిన పనులు లేవుగదా యని సరిచూచికొని నన్ను గురించే వీరుమువ్వరు మాటలాడుచుండిరని తలచి ఆగదికిపోయి పెద్దత్తగారూ; దాహము దెచ్చిపెడతారా? అని అది యెవరు మెచ్చుచుండిరి. అని ప్రశ్నింపగా అమ్మో మీరు తెలియ

లేదు గాబోలు అన సింహగిరిచెప్పినాడు. చెప్పినాడు. వానిభార్యయే యూయేడుస్తున్నామెయని పలుకపాపము ఎంతగ్రహచారము పాపము దాయదుగదా! భగవంతుడు దొడ్డవాడు ఇక నామెకుదిక్కులేదు. పాపము స్వామ్యైన నేమైనగలదా. యన అయ్యో! కావలసినన్ని భూములున్నవి. ఏమది ఇట్టివాని కీదౌర్భాగ్యవుబుద్ధి పుట్టినది గ్రామస్తుల యభిప్రాయము వీనిగురించి యెట్లున్నదియని యనుసరికి పూర్ణమ్మ దాహము దెచ్చియిచ్చెను. దాహము పుచ్చుకొని ఆలాగాచస్తేచాలు నని చూస్తున్నారూ; అంతదుర్మార్గుడా యనుసరికి పూర్ణమ్మమాచినారుగారు ఆవేళమీరిద్దరు వెళ్ళుతుండగా కాలూపుకొని మీసము లెట్లు నులుపుకొనుచు నఖలి మకొనుచుండెనో ఇలాంటిగుణములనుంచే ఇంత వరకూవచ్చినది. అనుసరికి ఆలాగునా పాపనుచచ్చిపోయినాడుగనా రామరామ పగవాళ్ళకైన నిట్టికష్టములు రాకూడదు. పూర్ణమ్మ సుబ్బమ్మల మొకములెక్కడ వాడియుండలేదని అంతరాత్మను గ్రహించి బావా పడుకోవోయి! కొంతసేపు నాకుకూడా యూనముగా నున్నది. అని తాను మంచముపై పడుకొనియెను. సింహగిరి వేరొక మంచమున్నగదికిపోయెను.

ఇంతపూర్ణమ్మ వానిదగ్గరకువచ్చి నిలువబడి అతనేడి యనిప్రశ్నింప ఎల్లుండివస్తాడు నేను ఆతనుకలిసి పెనుగొండ వెళ్ళితిమి. ఆదిము వారింటనుంటిమి మరియునాటి కాముసలమ్మను జబ్బుజేసి. ది. ఆ సమయములో వస్తేతప్పగా నుంటుందని రా మానివేసినాను. పాయింత్రము బయలుదేరి వచ్చితి. ఆతనెల్లుండివస్తాడు. అనుసరికి గున్నమ్మ వచ్చియెవరు అనుసరికి సాంబశివరావు శరచ్చంద్రుడు అనిసమాధానము జెప్పెను. వారిరువురు అటతూగుటుయ్యాలలో కూర్చుండిరి. సాంబశివరావును వారును కొంతసేపు లోకాభిరామాయణము సల్లాపించిరి. ఆమాట లెక్కడ పొంపుపడునుట సూక్ష్మము యున్నది.

సాంబ—పాపమాతని నెక్కడపట్టుకున్నారు.

పూ—తోవలోనున్న కానావద్ద.

సాంబ—ఆతడటయెందుకుండెను.

పూ—యేమో.

సాంబ—వాళ్లుతుపాకితో కొట్టవలసి యెందుకువచ్చినది.

పూ—ఈతనుపారిపోయెనట.

సాంబ—వాని కా భయమేల.

పూ—దగ్గిర కత్తి రివల్వారుండెనట.

సాంబ—అవి ఆతనివద్దనారాత్రిమధ్యమార్గమున నెందుకున్నవి.

పూ—ఏమో యెవరిప్రాణము దియ్యుటకో.

సా—అయితే ఇక్కడజరిగినసంగతి అతడెరుగడన్నమాట.

పూ—మధ్యతోవలోనుండే యెట్లుయెరుగును.

సా—వాళ్లువచ్చుచున్నప్పుడు చూడలేదా.

పూ—వాళ్లీతోవను రాలేదు.

సా—మరియెట్లువచ్చిరి.

పూ—రెండవతోవను.

సా—ఇక్కడవాళ్ళకు దొరికినదేమి.

పూ—పెద్దబాడితి కత్తి.

సా—ఎవరింటిలోనిట్టికత్తులుండవా.

పూ—దానినిరక్తమున్నది.

సా—వీళ్లుకోడినిగాని మేకనుగాని కోసుకుండిరేమో.

పూ—వాళ్లుబ్రాహ్మణులుగారు.

సా—ఆతడుకల్లు డ్రాగునట.

పూ—అయిన

సా—మాంసము దినడా.

పూ—ఇంటవండించుకొని దినను.

సా—మరియెట్లు

పూ—యెవరిచేతనైన వండించుకొని దినుదు.

సా—పోనిలేవెధవగోల! పాపపుగోల! రామాయణమూ భారతమూ భాగవతమూ ముక్తా మోక్షమూ యెవ్వనిప్రాణము దియ్యదలంచి గాచుకొనికూర్చుండెనో వాని ప్రాణము దైవముతీసివేసినాడు. రామరామ అదంపతులు చిలకాగోరింతలవలె నుండెడివారికి ఎడబావులైనదిగదా! ఎప్పటికెవ్వరేది యనుభవించవలయునో అదియనుభవించి దీరవలసినదేయని బలుకు నప్పటికి సత్యమని చెప్పెనోయన టంగు టంగుమని పన్నెండుగంటలు కొట్టెనవి. సింహగిరిని పడుకున్నవాని నెవరో లేపునమయమున వారిద్దరాయింటినుండి తప్పుకొనిరి. బాబు భోజనమునకు లే యని ఆయజమాని పిలునవచ్చెను. వారు లేచిరి.

౧౪

వేసైనాను.

అప్పటికి తెల్లవారు జామున 4 గంటలు కావచ్చినది. తనకాదినమెట్టి సంతోషమో, పాపమాత నాగదినుండి వచ్చి తనస్థానమున పరుండునరి కట్టి దుఃఖసముద్రమున మునింగెను. స్త్రీల వాక్యములు సాంబశివరావు వంటివాని హృదయమున నారేయి గరిగించెనే; ఇక తక్కిన వారి మనస్సులెట్లులుండునో యోచింప తగ్గది ఏమియులేదు. పాపమా యువిదబ్రతు కేమగునను సంగతిమాత్రి మాతని మనమునకు విచారహేతువయ్యెను. నిజమేగదా, సత్యసంధులు లోకానుభవము గలవారు, ప్రకృతి తంత్రజ్ఞులు సంస్కారబుద్ధి గలవారట్లుగదా

విచారింతురు. అటులనే రావుగారు విచారించి ఇల్లు నిశ్చయించినారు. ఇది ముగ్గురు మొగపిల్లలను గనినది గాని ముగుదగాదు. మొదటివాడు 12 వత్సరములవాడు, భూములవలన సుమారైదువందల రూపాయిలు రాబడిగలవారు, తిండి కెవ్విధమగు ఇబ్బందియు లేదు. కుఱ్ఱవాడు మొన్ననే ఫస్టుఫారము పేసై యుండెను. దానికేమి, అందులో బ్రాహ్మణులెట్టులైన జీవింపగలరని యాతడు సిద్ధాంతము జేసి తనకు గల విచారమును సంతోషముగా మార్చుకొనుసరికి ఒకగంటకాలము పట్టినది. మరి నిద్రయే పట్టుటలేదు. ఎట్లు నిద్రపట్టును. భోజనముచేసుకొని సింహగిరియును తాను 12 గంటలరాత్రి వరకూ చదరంగమాడిరి. అంతరావుగారు టీ ద్రావిరి. తలకవిసెనూని వ్రాసుకొని తాంబూలము వేసుకొని మళ్ళీ ఆటదగ్గర కూర్చునుసరికి సింహగిరి నిద్ర వచ్చుచున్నదని చెప్పి పడకకు పోయెను. అప్పటికి పూర్ణమ్మ గున్నమ్మలు మెలకువతో నున్నారు తక్కిన వారెల్లను నిద్రాదేవతచే వశ పూర్ణముగా బంధింపబడిరి. సింహగిరి పడుకున్నవరకూ రావుగారు వేచియుండి పడుకున్నవెంటనే భర్తృవియోగముచే తపించువస్తాదు భార్యను పలుకరించుటకుపోయి అప్పుడే వచ్చెను. పాప మిక నాతనికి నిద్రయెక్కడిది. పోనీ యంతవరకూ జరిగినది. ఇకనైననిద్రపట్టవచ్చునే అట్లు పట్టలేదు. రాత్రి తొమ్మిదిగంటలు మొదలు ఒంటిగంటకు సంతోషముతో నుండి ఒంటిగంటమొదలు 4 గంటలవరకూ విచారగ్రస్తుడై యుండి అంతలో పరమానందమును పొందదొడగెను. ఆకాలమున నాతని యానందమునకు మేరలేదు. ఇంతవరకూ భర్తృవియోగ దుఃఖనిమగ్నయగు నాసుదతి జీవితమును గురించి విచారించెనుగదా ? ఇంతలో సంతోషమెక్కడిదని మాపాఠకులు భావింతురుగాబోలు! సంతోషమే కాని దుఃఖ మాతని కాసమయమున నేమూల నుండును. దుఃఖభాజనియగు నాకాంత భావిజీవితమునాతడు స్థిరపరచుకొ

నువరకూ విచారమునే పొందెను. స్థిరపరిచిన యనంతరము నీళ్లు తల చుట్టూనియెను. యే దుర్మార్గుడు స్వజాతికాంతలను కొనగోటిపై నడి పించుకొని నగరవ్వభూయిష్ఠుడై సంచరించుచుండెనో అట్టివానిభార్యను స్వాధీనము జేసికొనుట యట్లుండ స్వజాతికాంతల నాతని మొగమైన చూడకుండునట్లు జేయుటయు, దనుచంపనై గాచియున్న వాడు ఆదినముననే మృతినొందుటయు తనకు జ్ఞప్తికిరాదా! అందునుగురించి యతడు సర్వేశ్వరు కటాక్షము సంపూర్ణముగా నున్నదనుకొని పరమా నందము పొందితీరవలసిన సమయమిదియే గదా! కావుననే ఆతని సం తోషమునకు మేరగల్పింప లేదు. ఇంతలోనే తలు పొకటి తెరువ బడెను.

అప్పు డావిజ్ఞాని చూపు లాతెరువబడిన ద్వారము వైపునకు పోయి యాద్వారముచెంత నిలువబడి యొడల్విరుచుకొను పల్లవాధరి పైని నిలిచినవి గాని రావుగారి చూపులచే నిమగ్న నైతి నని యా సుందరి యనుకొనలేదు కాని నిలచియున్న స్థానమును విడిచి పెట్టి మంచము చేరువకు వచ్చి రావుగారి సర్వావయవములు మూసియున్న పైనిగల సన్ననిసన్నంచుజరీకండువాతీయునరికి నిద్రనుండి లేచినవానివలె తుళ్లిపడి లేచి, అబ్బా! నిద్ర చెరిపితివి సుమా యనెను. అంత సుందరి యిట్లు పలికినది.

సుం—రాత్రి యెంతసేపటివరకు నాడిగి.

సాం—ఒంటిగంటయైనది.

సుం—అంతరాత్రియగువరకు నెందుల కాడవలయును.

సాం—చేయువలసిన పని యేమున్నది.

సుం—చేసిన కావలసినన్ని పను లున్నవి.

సాం—చేసినగదా?

సుం—చేసినయెడలనే?

సాం—వాని కిక కాలములేదా ?

సుం—చదరంగపు టాటకు మాత్రమే కాలములేదుగ బోలు.

సాం—తగిన యాటకాడు దొరకిన తొందరపడతగదా ?

సుం—తక్కినపనులకు తగినవారు దొరకలేదనియా ?

సాం—కాదు. కాదు. ఎందుకైన సమముగుచేతులు గుదుర వలదా ?

సుం—మీకు సమముగు చేతులు లేవా ?

సాం—కాదు. సమచేతులతో నాడిన బాగుండును.

సుం—అం దర్థమేమున్నది.

సాం—అర్థములేని శబ్ద మెక్కడ నున్నది.

సుం—అర్థములేని శబ్దము లనేకము లున్నవి.

సాం—అర్థములేని శబ్దమున కర్థము గొల్పుట పండితుని పని గదా !

సుం—ఏదారు.

సాం—పండితుడను.

సుం—లేనిశబ్దములకు ప్రయత్నించుచుంటిరా ?

సాం—ఆహాహా ! అనునంతలో వేరొక సుందరీలలామ వచ్చి యేమి సంభాషణము లాగిపోయినది. ఎంత చిత్రముగా మాటలాడు చుంటిరి. నాకు వినిపింపరూ ! అనునంతనే తెల్లవారినది. అంత నన్న పూర్ణయు గున్నమ్మయు కృత్యములకు జనునంతనే చుట్ట వెలిగించు కొని చెంబుతో నీళ్లుగొని సింహాగిరియు కాలకు పోవుచున్నవారికి మధ్యత్రోవలో నొక గొకయుత్తర మొసగి చనిరి. వా రాయుత్తర మును విప్పకనే జేబునుంచి, కాల్యకృత్యములు నెరవేర్చుకొనివచ్చి సరి కింక నారుగంటలు కాలేదు. సావిడిముందుగల వాలుకుర్చీపై వసించునంతనే టపావచ్చెను. ఆదినమున నాతనికి టపా మెండమ్యె

ను. వారపత్రికలు విశేషముగా నున్నవి. యుత్తరములును విశేషముగానే యున్నవి. ముందు దినపత్రిక విప్పి కాకితములన్నియు తిరుగ వేసెను. సార్థకము లేకపోయినది. సారస్వతానుబంధములో మంగిపూడి వెంకటశర్మగారికృతమగు పద్యములుమాత్రమున్నవి. ఆపద్యములు తరువాత చదువుదమని సంకల్పించి జేబునగల యుత్తరము దీసి ఈరీతిగా చదువ ప్రారంభించెను.

తాము వ్రాసిన యుత్తరము చేరినది. చదివి యమందానందము పొందితిని. రాత్రి మేలుజోటులో నేను, ప్రకాశరావు నరసాపురమునుండి వచ్చియుంటిమి. అప్పటికి మామానలమ్మ కులాసాగానే యున్నది. తెల్లవారుజామున అకస్మాత్తుగా మృతిపొందినది. పెద్దదగు నామెనుగురించి నాకెవ్విధమగు విచారములులేవు గాని, కర్మ యెట్లు నెరవేరునోయని విచారము మాత్రముపొంది తమ క్షేత్రమున నదియు విడిచితిని. వాయిదా మాత్రము 11 రోజులున్నది.

దివ్యచిత్తమునకు తేవలయును.

చిత్తగించవలెను.

శరచ్చంద్రుఁడు.

ఇటులనే వరుసగా తనకువచ్చిన యుత్తరములన్నియు నొక్కపెట్టున చదివివేసెను. వార పత్రికలన్నియును ఒక అరగంటలో చూచివేసెను. ఇంచుకంతసేపు సంపూర్ణముగా నాలోచించునికి పూర్ణమ్మవచ్చి కాఫీకిరావా అని మెల్లగపిలుచు నాపిలుపువానికి స్పష్టముగా వినిపించునాపట్టున నేటపాయుట్లెఱుంచెను. లోనికిపోయెను. నేతితో నెఱ్ఱగ వేసియుంచిన పెసరట్లదొంతిని పూర్ణమ్మయు గున్నమ్మయు సాంబశివరావును మాటల సందడితో నొక్కొంజేసిరి. జారీచెంబుతోనున్న కాఫీ మువ్వురును త్రాగిరి. అంతగున్నమ్మకును పూర్ణమ్మకును సాంబశివరావునకు నీసంభాషణములు జరిగినవి.

గు—మొక మెట్లున్నది.

పూ—నిజమే, యేమట్లున్నది.

సా—యేమున్నది యుత్తనే.

గు—చెప్పగూడదూ, వింటాను.

సా—శరచ్చంద్రుని మేనత్త మృతిపొందినదట.

పూ—పాపమతనికినంట.

గు—వంటమాటకేమి కార్యమెట్లు.

సా—మనమే యున్నాము.

గు—ఏమున్నాము. భోజనాలకు వెళ్లుటకా?

పూ—ఉత్తర మిప్పుడేగదు వచ్చినది.

గు—నిజమేలే. ఇందుకాలోచనమైన నుండవలదా ?

సా—ఆలోచన మేమున్నది. మనము ముగ్గుర మీదినమున వెళ్ళుదుము.

పూ—గానియందులోకసంగతి నేనుచెప్పుతాను అట్లుచేయండి.

సా—ఎట్లు?

పూ—మాఅన్నయ్యతోను.

సా—మరిచెప్పనక్కరలేదు. మేమెరుగుదుం. అంత తెలివితక్కువ వాడినిగాను. ఇప్పుడే చెపుతాను. మేము ముగ్గురము వెళ్ళి కార్యాంతమున వస్తామని; నామాటలో ప్రియుడులే యని సీవలకువచ్చి చదివి విడచిన యుత్తరము మగుడనందుకొని యిట్లు జదువ ప్రారంభించెను.

శుభము తనపాదములకు నమస్కరించి వ్రాయు యుత్తరము.

నేను తమయాశీర్వచనమున నీదినముననే యఫ్ యే ప్యాసైతినను పేపరుచూచితిని. తలిదండ్రులును సోదరసోదరీలును లేనినన్ను చదివించిన తమ కపఖ్యాతితెత్తునేమోయను విచారము నాకుతొలిగి

పోయినది. నావలెనే తమను కనిపెట్టుకున్న ఆనందరావు ఫష్టుఫారము పేసైనట్టువెంటనే వ్రాయకోరతాను. అమ్మాయి కులాసాగా నున్నదని తలచెదను.

చిత్తగించవలెను.

ఇట్లు తమపాదసేవకుడు.

ముకుందరావు.

పరమానందభరితుడై మగుడజదివి వెంటనే వానికిప మోవ్రాసిటెలిగ్రాఫు నివ్వనై నౌఖరును పంపెను. వాడు వెంటనే తానువ్రాసిచ్చిన కాకితమును బట్టుకుపోయెను. సాంబశివరావుగారికికపనియే మున్నది. అన్నిపనులు నెరవేరుటకు సిద్ధముగా నున్నవి. పట్టువలపూర్వక సంఘసంస్కరణమునకు మూలధనమనుమాట సాంబశివరావు మూలముననే మనము నేర్వదగ్గదిగదా.

౧౬

భావికాల మెవ్వరికి దెలియును.

ఏకాలమున కేది యెటులగునో, యెవరు చెప్పగలరు. మానవప్రయత్నము వేరు దైవప్రయత్నము వేరుగదా! మానవులెల్లను మంచికొరకే ప్రయత్నింతురుగాని చెడుగునకు ప్రయత్నింపరుగదా! మంచికొరకు ప్రయత్నించుకార్యము చెడుగునై పరిణమించు చున్నప్పుడు మానవప్రయత్నము వలన సార్థకమేమున్నది. ఆవంతయు లేదని కొందరందురుగాని, మాసంకల్పమట్టిది గాదు. మంచికొరకు ప్రయత్నించిన మానవుని కార్యము మంచిగానే పరిణమించునుగాని చెడనేరదు

చెడినయెడల తాను ప్రయత్నమందు సంపూర్ణమగు పట్టుదల లేనివా డగుటచేత నదిచెడునే గాని అది భగవత్సంకల్పముగానేరదు. భగవం తుడు మానవులుచేయు సత్కార్యములు చెడగొట్టు పని నవలం బించునన్నకంటె మూఢవాద మింకనొకటి లేదని, కొంచమక్షరజ్ఞాన ము నెరిగినవారెల్ల విశ్వసింపక తప్పదు. చెడుకార్యములు మంచిగా గాని, మంచికార్యములు చెడుగాగాని ఆతనెన్నడును చేయడు. అట్లు జేసినచో నాతను విఘ్నకారియగు. ద్రోహిగాని భగవంతుడుగా నేర డు. ఒకదొంగ ఒకనియిల్లు కన్నము వేయుటకు బయలుదేరెనను కుం దుము. అప్పుడు వాడు కన్నము వేసెను. ఇల్లుగలవారి సొమ్ము పోయి నది. ఇది సర్వేశ్వరునిసంకల్పమా; కానేరదు. ఇల్లుగలవాని యజాగ్ర తయు, దొంగవాని జాగరూకతయుగదా కారణములు. ఇటులనేయొక రోగి మరణించెనందుము, వైద్యుని తెలివితక్కువయు, రోగియజాగ్ర తయు. ఇల్లు గూలెననుకొందుము. పునాదులు వేయువాని యజాగ్ర తయే గదా, ఇటులనే, జాగ్రతయు పట్టుదలయు, తెలివితేటలువీనివల న నెట్టిదుర్ఘటకార్యమైన నెరవేరును. అవిలేనిచో నెంతస్వల్పకార్య మైన నధికముగానుండి, సానుకూలము కానేరదు. అటులనే మనము సాంబశివరావుగారి తెలివితేటలను గురించి ఇంతకుముందు విడిచిన ప్ర కరణముల చదివియుంటిమి. ఒకదినమున నొక మేలుబోటులో నుండి ఇరువురుస్త్రీలు దిగిరి. వారిలో యిరువురును పూర్వసువాసినులే గాని యొకతెమాత్రము యువనలది, రెండవది పదునెనిమిదేండ్ల గల చక్కనిచుక్క, నొసట తిలకమును, కాలికడియములు లేనిహేతువున విధవకాంత యనవలసి వచ్చెనుగాని, లేకుండిన పోల్పనెవ్వరి వశము నుగానేరదు. ఆజగన్మోహిని సుందరను వ్రాయ చిత్రలేఖకుడుగాని, వర్ణింప కవిగాని చాలడని మాయనుభవమును బట్టి మేము చెప్పగల ము. ఇట్టి దివ్యసుందరిని వర్ణింప మానవేమోయని మాపాఠకులొక

ప్పుడు మమ్ము నిందింపకుందురు గాక యని సమాధానము చెప్పుటకొ నుటమాపనిగదా? కేశములు చమరీవాలములని, ముంగురులు తుమ్మెదపిండని, ఫాలముచంద్రఖండమని, చెక్కులు దర్పణములని, చెవులు శ్రీకారములని, నాస తిలపుష్పమని, పెదవులుబింబఫలములని, కన్నులు బేడిసెలని, బొమలుమరువిండ్లని చూపులు తూపులని, మోము జాబిల్లియని, కంఠము శంఖమని పాలిండ్లు దబ్బపండ్లని,దంతములు,దాడిమబీజములని, గెడ్డము, మూడంకెయని, ఆకుచీమలబారని, వళులు తరగలని, నాభి నూయియని, వీపురంభాపత్రమని, నడుము లేదని, పిరుదులిసుకతిన్నెలని, తొడలు రంభాస్తంభములు పిక్కలు మొసళ్ళని పాదములు తాబేళ్ళని చేతులుతూళ్ళని, వేళ్లు పెసరగాయలని, గోళ్లు నక్షత్రములని, పయ్యంట మకరకేతనమని, వర్ణించి పాడినపాట పాడుటమాసంకల్పము గానేరదు. చిత్రలేఖకుడుగాని, కవిగాని, రసికుడుగాని జ్ఞాపకముంచుకొన తగుదివ్యసుందరి యని మాత్రము ముగించెదము. అట్టి దివ్యసుందరీలలామ, జగన్మోహిని, కీరవాణి, యంచయాన నేరుచూచి యనిమిషత్వము పొందను. అటులనే వారివలె పోవుచున్న యొక యిరువురు సుగతులు నొక పూరుషుని సందు నిలువబడి యుండిరి.

ఇటుగలనిరువురు పై వారితో జేరుకొనవలయునను సంకల్పము గలదుగాని వారే కులమువారో యని యనుమానముచే సాహసింపలేదుగాని పూర్వోదాహృతులగు పూర్వసువాసినులు. వీరినిగలిసికొన ప్రయత్నించుచుండిరి. ఇక్కడనొక యనూనప్రజ్ఞానసమన్వితుడితడని చూపగల గురుతులు మొగమున ప్రతిఫలించు నొకపురుషపుంగవుడుండుటంబట్టి వారందులకీయ్యకొనలేదు గాని యాపురుషునితో వచ్చిన యొకసుందరి మాత్రమాతని యాజ్ఞానుసారముగా ప్రయత్నపూర్వకముగా నిట్లు సంబంధము గలిపినది. వారిరువురును గున్నమ్మ పూర్ణ

మ్మలనియును పురుషుడు సాంబశివరావనియు పాఠకులు పోల్చియుం
దురు. అందులో పూర్ణమ్మ యామెనుచూచి బండికొరకా చూచు
చుంటిరి. యనుయడుగుసరికి అవునమ్మా మీరునూ అందుకేనాయని
నంతలో పూర్ణమ్మ మేము బండికొరకుకాదు మేముబండితోడనేవచ్చి
తిమి. బండివాడు చుట్టలకువెళ్ళినాడు. వచ్చువరకు నీడదిగితిమి. మా
బండియదిగో. పాపము మీకుబండికుదురుటలేదు గాబోలు నెందుపోయె
దరు. ఆమెమీతల్లిగారా యనుసరికి కాదమ్మ మామేనత్తగారు పెను
గొండవెళతాము. బండికుదురుటలేదు. మీరెచ్చటకువెళ్ళెదరు. ఆమె
మీచెల్లెలా వారేమగుదురు. మేమును పెనుకొండేవెళ్ళెదము. ఆమె
మాపినతండ్రికూతురు. అతడు మామేనల్లుడు అటులనైనా వారికేదైన
యుద్యోగమా తమరెవరు? అనుసరికి వారికేయుద్యోగములేదు. వా
రుపత్రికాసంపాదకులు. తామెవరింటికి వెళ్ళెదరు. మేము శరచ్చంద్రి
ను వారింటికి పోయెదము. అనుసరికి సరే మేమును అచ్చటకే
వారియింట దివసవారము ఇంకను మూడురోజులుండెను. ఇక్కడకుద
యచేయండి పాపమొక్కయాడవారేవచ్చిరి. పురుషులెవ్వరును రాలే
దా? లేదమ్మా; ఇంటనెవ్వరులేరు? మాయన్నగారు సబినస్పెక్టరుగాన
రసీపురం రోడ్డునసుంటిరి. వాచీమేకరుగా మాకొండవఅన్నగారు నెల్లూ
రులోనున్నారు. మానాన్నగారు నెల్లూరు మాచిన్నన్నయ్యగారినిచూ
చుటకై యెనిమిది రోజులకిందట వెళ్ళియుండిరి. జ్వరము కొంచం
వచ్చుటచేత మాసమువరకూరానన మొన్ననొక కార్డువ్రాసిరి. ఈనెల
నొకకార్డువచ్చినది. ఆకార్డుచూచే బయలుదేరినాము. అంటూవారి
దగ్గరకు వచ్చునింతలో రెండవబండి సాంబశివరావు తోలుకొనివచ్చి
ఇదుగోండిబండి కూర్చోండియని చెప్పువరకందరూ ఆశ్చర్యముపడిరి.
ఆదివ్యసుందరి కమలమని మాపాఠకులుపోల్చి యుందురు. మేలుబో
టు పాలకొల్లునుంచి రాత్రిపన్నెండు గంటలకు మూరుటేరు లాకులువ

ద్దనాగినది. వారిబళ్ళక్కడికి యొంటిగంటకావచ్చినది. రెండుబళ్ళూ దగ్గరగానుండి తెల్లవారజాము మూడుగంటలకు పెనుగొండచేరిరి. వీరువత్తురనిగాబోలు శరచ్చంద్రుడు తలుపుతెరచి యుంచెను. మేడవరండాలో పెక్కుకుర్చీలలంకరింపబడియున్నవి. పదునెనిమిదివత్తుల లైటు వెలుంగుచున్నది. శరచ్చంద్రుడునుసూర్యప్రకాశమును ఈజీచైరుపై కూర్చొనియుండిరి. గంటలుగణగణలాడుచప్పుడై వీరువచ్చుచున్నారనిగాబోలు వారిరువురటుమొగమగువరకు వాకిట బండ్లాగినవి. ముందు బండినుండి సాంబశివరావు దిగినవెంటనే శరచ్చంద్రుడు వినయపూర్వక నమస్కారముచేసెను. ఇరువురు అరుగుమీద నిలువబడు నింతలో రెండుబండ్లనుండి, పూర్ణమ్మ. గున్నమ్మ,కమలమ్మ,ముసలమ్మలు దిగి వరండా చేరుచున్న సమయమున కమలమ్మను ముసలమ్మను ప్రకాశరావు చూచెను. వానికి ప్రపంచము తెలువలేదు. సాంబశివరావును గాని గున్నమ్మ పూర్ణమ్మలను గాని ప్రకాశరావు యెరుగడు నరేగదా వారి గ్రామములు గాని వారి పేరులు గాని విని యెరుగకపోయినను పత్రికాన్వేషణమువలన సాంబశివరావు పేరు మాత్రము ప్రకాశరావెరుగును. అప్పుడు ప్రకాశరావును కమలమ్మ ముసలమ్మలు చూచిరి. అందరు లోనికిపోయిరి. సాంబశివరావు ప్రకాశరావు శరచ్చంద్రుడు వరండాలోనున్న మూడు మడతమంచములమీద పరుండిరి. లోపల సావిడిలో పరచియున్న పరుపులపై నలువురు ఆడవాళ్లు పడుకొనియుండిరి. అట్టిసమయమున నామేడలోనున్న స్త్రీపురుషు లేడ్వురు మనస్సులు మాపాఠకులు గమనింపవలయును గాని వ్రాయ మాతరముగానేరదు. ఆరాత్రి యొకరు పడుకొనిరని యొక్కరనుకొనిరిగాని మొత్తముమీద నెవ్వరికి నిద్రలేదుగదా! కోళ్లు కొక్కొరోకో యని కూయసాగినవి. కాకులు కావుకావు మని యరచుచున్నవి. తుది కార్యమెట్లు గట్టెక్కునో యని సాంబశివరావును, నేను, పూర్ణమ్మ

నెంతట పెండ్లాడుదునా యని శరచ్చంద్రుడును, కమలావలోకన మె
న్నినాళ్ళకు చిక్కునని సూర్యప్రకాశరావును మొత్తముమీద వారి
యాలోచనలు తెల్లవారకపోయినను తెల్లవారినది. ముసలమ్మ తప్ప
తక్కిన ముప్వురు కాకులరచుచున్నప్పుడు లేచిరి. లేచి యిక చేయ
వలసిన పనులేమున్నవి. శరచ్చంద్రునిని సౌధమున నొకయాముపురు
గైనను లేదు. గృహకృత్యములు నెరవేర్చుకొనునని విద్యావతులగు
నమ్ముగ్వురు సౌజన్యవతులదిగాదా? గావుననే వారా కార్యముల యం
దు నిమగ్నులైయుంట తటస్థించినది. సూర్యోదయమైనది. ముప్వురు
యువ్వన పూరుషులు కృత్యములు నెరవేర్చుకొని వరండా కుర్చీలపై
కూర్చుండిరి. సాంబశివరావు ఆంధ్రపత్రికయు శరచ్చంద్రుడు స్వరాజ్య
పత్రికాశరావు హిందూపత్రికను చదువుచుండిరి. అంతకుముందే సాంబ
శివరావు వృత్తాంతములు ముఖ్యమైనవి చదివివేసెను. అప్పటికి యుదయ
మారుగంటలైనది. తనయెదుటగల గడియారము సాంబశివరావు చూ
చెను. ఇక నరగంటవరకూ సైకిలున్నదని భావించెను. అరగంటయెంత
వేగలోయగును అయిపోయినది సైకిలుగంట వాగినది. సైకలుదిగి ఒక
బాల్యయువ్వనుడు ఆమేడవద్దనిలువబడి శరచ్చంద్రుడుగారి మేడయెక్క
డ అనునంతనే శరచ్చంద్రుడును సూర్యప్రకాశమును బిరబిరవచ్చి ద
యచేయుడి. ఇదేమి అనునంతనే చిత్రమని లోన ప్రవేశించి యీరాజీ
నైరుపైనున్న సాంబశివరావుగారికి నమస్కరించి నిలువబడగా సతను
క్షేమమడిగి వేరొకకుర్చీచూపి నారడంకు కూర్చొనవెసెను. రాత్రి
భోజనమెక్కడ రాజమహేంద్రవరంలోనే నాపండిత రామశాస్త్రి
గారూరనుంటిరాయనయింతనే భోజనముకూడా అక్కడేయని యాత్ర
ము చెప్పుటకి శరచ్చంద్రుని డితనేయుని చూపెను. వారిగువ్వరు హూణ
భాషనే మాటలాడిరి. అంతలో సూర్యప్రకాశముకూడ కలసెను.
ముప్వురు హూణభాషను మాటలాడుచుండగా సాంబశివరావు తెలు

గు మీాకురావా యనుసరికి తెలుగుమాటలాడ జొచ్చిరి. సాంబశివ రావును శరచ్చంద్రికను సూర్యప్రకాశమును ఆదిన్యసుందరుని ప్రేమో లవెలవెల బోవుచుండిరి. 23 వత్సరములను డెంబుచున్న యూనూగు మీాసమును తన హూణభాషా ప్రకర్షణమును ప్రతిఫలించుచున్న దుస్తులు తన యనూన సుగణములను చూపుచున్న యాతని సురూప మును వర్ణింప మాలేఖని జాలదు, కంతుని, జయంతుని, వసంతుని, నిరసించు నాసుందరాకారుని రూపలావణ్యవాక్య గౌరవంబులుచూచి భ్రమించుచున్న పురుషులే యపారముగానుండ స్త్రీలమాట లికనటుగ దలపనేల? నొకరుసైకిలు లోపలనుంచెను. నూతనపురుషుడుబంగారపు చైనుతో నున్న వాచీగల నల్లనికద్దరుకోటు కొయ్యనుదగిలించి బంగా రు గుండీలతో విరాజిల్లు పట్టుకమీజు తీసిదాని దాపునుండి బంగారు బిళ్ళగల పట్కాను దగిలించి నల్లపంట్లాముకూడా దీనిచెంతనే జానిపి కాలిజోడును మేజోడును తీసివేసి అందేయుంచి గ్లాసుకోమల్లుపంచికట్టి అల్లిక యూలబనియనుతో తానొక యీజీచెయిరుపై కూర్చుండి అట బడియుండు అమృత బజారుపత్రికపై కనుదృష్టిని చదువదొడంగెను.

వాని దివ్యసుందరము కాంతాలోకమునెల్ల భ్రమింపజేయు చుండగా, పూర్ణమ్మను, కమలమును మాత్రము భ్రమింపజేయలేదు. యెట్లు జేయును. సూర్యప్రకాశమును కూర్చియే చేసి యనుసుకమల మన్యమొగచంద్రబింబముల నరయుటెట్లు? శరచ్చంద్రబింబావర్తమైన పూర్ణిమ యగు పూర్ణమ్మ ఘరు నెట్లు మెచ్చును, గాని యాతని యనూనసుందరము మాత్రము, గున్నమ్మకైక నెనక భాగమును బ్రి ద్దలు జేయుంచినది. జుట్టునుండి నకలింపించినది. నీవి జార్పించినది. గు న్నమ్మకు పుట్టినింటి వారు గున్నమ్మయని పేరు బాల్యమున పెట్టి నను అత్తింటివారు రాధ యని పిలుచుచుండిరి. ముకుందరావునుచూచి నప్పుడే గున్నమ్మయను పేరు గున్నమ్మను తీసివేసి సార్థకమగు రాధ

నామము నేయింకనుండి పలుకుట మానవని. ముకుందచరణారవిందము లింతనుండి గతి యగు నమ్మకము కున్నమ్మకు కెప్పుడు గలిగెనో ఆమె కు అత్తవారు పెట్టిన క్రొత్తపేరగు రాధ నామమును మేమికవాడుట మానవనిగాదా? ఇంత రాధయు, పూర్ణమ్మయు, కమలయును ఒకచేతి తో నుప్మాపళ్ళెము రెండవచేతితో కాఫీగ్లాసును పట్టుకొనివచ్చిరి. పూర్ణమ్మ శరచ్చంద్రుని నద్దను, కమలము ప్రకాశరావు సన్నిధిని రాధ ముకుందుని చెంత నుంచినంతనే సాంబశివరావు, నవ్వుచూ నేను వెనుకకు బడితినని బలుకునంతనే, కాదు కాదని సమాధానము, పూ రమ్మ చెప్పుచూ లోనికిపోయెను. కమలము వెండిగిన్నెతో నుప్మాతె చ్చి సాంబశివరావు మోప్రిలించెను. పూర్ణమ్మ కాఫీతెచ్చి అటబెట్టె ను. రాధ నేరొక గ్లాసుతో నీళ్లను మరియొక పళ్ళెముతో తమలపా కులు వక్కలు సున్నము యాలకపండ్లు లవంగాలు జాపత్రి తివాక్షిణి చక్క ఆంతరంగిలేఖ చుట్టినచుట్టలకట్ట అగ్గిపెట్టెతెచ్చిపెట్టి లోనికిచనిరి. అంత నాలుపురును వుప్మాదిని కాఫీద్రావి తాంబూలము వేసికొనిరి. సాంబశివరావు మాత్రము తాంబూలము వేసికొనియెను. చుట్టకా ల్చుకొనుచు పత్రికమాత్రమింక విడువలేదు. హా హా సర్వేశ్వరసంక ల్పమెట్టులున్నది. ముకుంద శరచ్చంద్రసూర్యప్రకాశముల వలన, రాధా, పూర్ణిమ, కమలములు, పరమానందభరితులై సాంబునికటా క్షములకు పాత్రులై భావిశుభకాలములు దెల్పు మందస్మితసుందర వదనారవిందలై తమసుధారస వాగ్ధారలచే నా మేడసౌధ నా మము సార్థకపరచుట యట్లుండగా వారి కాసౌధము క్రొత్తదిగాక ప్రాతదానివలె సంచరించుచూ వంటలప్రయత్నమును బూను కొనిరి. అట నేమి కరవుగనుక; వంటకు ముసలమ్మ పూనుకొనియెను. తక్కిన పనులా ముగ్గురు నెరవేర్చుచుండిరి. వీరీస్థితిలో నుండగావారు వరండానువిడిచి మేడపైకి పోయిరి. భావికార్యమింత వరకు నెవ్వరికి

దెలియదు. సూత్రధారియగు సాంబశివరావుమాత్రమే స్థిరపరచుకొనియెను.

౧౭

కళ్యాణముగానున్నది.

ఆంధ్రదేశమున గలుగు ముఖ్యపట్టనములలో నొకటియగు రాజమహేంద్రవరము సుప్రసిద్ధమగు పట్టణము. పావనాకారయగు గోదావరి యీపట్టనమువద్దనుండియే ప్రవహించుచుండును. వేయిసంవత్సరముల క్రిందట నీపట్టణము నన్నయ్యభట్టారకుడనుభారతగ్రంధకర్తలలో ప్రధముని తమయాస్థానపండితునిగానుంచిపూర్వోదాహృతమగుభారతమునకు కృతినొందిన రాజరాజనరేంద్రునికి రాజధాని. చిత్రాంగియొనరించిన మహామోహోపాయంబులకు వశీకరుడు గాక భగవద్భక్తులలో నొకడైన సారంగధరుని తత్వమరయక వాని కాళ్ళుచేతులు నరికించినప్రదేశముగు సారంగధరుని మెట్టసుమారు రెండు మయిళ్లదూరముగా నున్నది. ఈపట్టణము సమస్తజాతిప్రజలతోడను, విశాలమగు వీధులతోడను పెక్కుసౌధములతోడను, మిగులవర్తకులతోడను, కావలసినందరు ధనవంతులతోడను వన్నెకెక్కిన సుందరులతోడను ప్రతిలేనిసుందరీజనంబుతోడను, అనల్పకల్పనాయుతులగు శిల్పులతోడను ప్రఖ్యాతిగలిగినపండితులతోను, గణనీయులగు కవులతోడను, నిరంకుశులగు తనసంస్కర్తలతోడను విరాజిల్లుచున్నది. ఆభాగమట్లుండగా రాజమహేంద్రవరము బాలబాలికాపాఠశాలలతోను పెక్కునాటకశాలలతోడను, సాధనశాలలతోడను, వ్యాయామశాలలతోడను, వైద్యశాలలతోడను

దీనరక్షణశాలలతోడను, ఆలయములతోడను గ్రంథాలయములతోడను, అనాథరక్షణాలయములతోడను, దీనజనావనాలయములతోడను, పెద్దకచ్చేరిలతోడను, కన్నులకు పండువునై సకలజనవాసయోగ్యమై యున్నదనుట కొంతయు సందియములేదు. రాజమహేంద్రవరమున గల కచ్చేరీలన్నియును జనసమూహముచేతనున్న ఉద్యోగులచే వర్తించిన వయ్యును సబుకలెక్టరు కచేరీ మరియెంత శోభాయమానమై వర్తించుట సర్వజనవిదితము. ఆకచ్చేరి ప్రహరిలోన నెన్నియో విశాలముగు తిరువులుగలవు గాని మఱ్ఱిచెట్టుమరింత విశాలమైనదిగలదు. ఆ చెట్టుక్రింద నొకచక్కని తివాసిపైని వెండితో తయారుచేయబడిన చుట్టలడబ్బా, అగ్గిపెట్టె తాంబూలవుపెట్టె, పట్టుజాల విసనకఱ్ఱలు రావు బహదూరు కందుకూరు వీరేశలింగం పంతులుగారి విరచితమగు సువ్యాసముల ప్రథమభాగము అందుస్ఫటికలుఉండెను. చెట్టునకు చేరవేసిన పెద్దసుఖముఖజాలు బాలీసుననొక కళాసమన్వితుడగు సుందరపురుషుడు కూర్చొని యుండెను. దక్షిణాది అంచుసన్ననికద్దరుపంచ నొకదానినికట్టుకొనియెను. నల్లనిసారలు తెల్లనికద్దరుచొక్కాయని తొడుగుకొనియెను. ఆచొక్కాయిజేబున బంగారుగొలుసుతో నొకవాచీయమర్చబడినది. గోధుమవన్నెగల జరీసిల్కుకండువా పాగాచుట్టెను. నరసనున్నవానితో నిట్లుప్రసంగించెను.

ప్రకాశరావూ! శరచ్చంద్రు డింతవరకూ సోడా తేలేదే. అనునరికి దుగో తెచ్చుచుండెను. అనునంతలో సాంబశివరావు ఇంతసేపేమి యనునరికి శరచ్చంద్రుడు వెళ్లిమాత్రము వచ్చితిని, మధ్య నెచటజాలము చేయలేదు. అనునంతనే యొకసీసా కొట్టి తానుద్రావినంతనే శరచ్చంద్రుడును ప్రకాశరావు తక్కిన రెండుసీసాలు ద్రావిరి. శరచ్చంద్రా! ముకుందరావు రేపటికి సంభారములన్నియును ప్రోగుచేసియుంచును గదా; క్రొత్తవాడు! చెప్పితినా యనునంతనే హాహా చెప్పితినని

యుత్తరవు జెప్పెను. ఇంతలో కచ్చేరీనుండి యెవ్వరో సాంబశివరావు గారి సముఖమునకువచ్చి నంతలో వారిరువర కీసంభాషణము జరిగినది.

సా—పంతులుగారూ! నవ్వుచూదయచేసి రేదో సంగతున్నది.

ప—నవ్వవలసిన వారమైతిమి గనుక నవ్వువచ్చినది.

సా—పర్యవసానమేమైనది.

ప—నేరస్థుని విడిచినట్లు కలక్టరుగారునుడివిరి.

సా—ఇకి మేము పోవలసినదేనా?

ప—ఆహా!

సా—మంచివకీలువయ్యా! న్యాయవాదులన నిట్టివారుగదా!

ప—మీరు సామాన్యుని నగు నన్ను పొగడుట లజ్జాకరము.

సా—ప్రాజ్ఞులట్లే భావింతురు. తుదకేది పర్యవసానము.

ప—పర్యవసానమేనో తరువాత చెప్పెతాను.

సా—అగుచో శెలవు.

ప—చిత్తము.

మేలుబోటునెక్కి పోవుచుండిరి. అందరు ఒకగడవేరుగా తీసికొనిరి. గాన నొకచోటకూర్చుని యుండిరి. అదేదియో ప్రస్తావనవేసికొనునంతనే యొక పూరుషుడు సాంబశివరావు కంటబడెను. వాని పట్టుబట్ట వేషము ఆబొట్టునరి కబురులుచూచి ఈతడు న్వైష్ణవుడని భావించిగాబోలు వానివద్దకు పిలిచెను. వాడు వచ్చెను. వారిరువుర కీసంభాషణము జరిగినది.

సా—తమదే వూరండీ.

పు—మాది గుంటూరు.

సా—మీ పేరు రామానుజాచారి కదండీ.

పు—అవును.

సా—పండితమండలిలో మీ యుత్తవారేనా యున్నారు.

పు—అవును.

సా—ఇప్పుడక్కడ కేనా.

పు—అవును.

సా—గున్నమ్మ నీభార్యయే గదూ.

పు—అవును.

సా—మల్లిసిగ్గులేక యెందుకు వెళ్లుచుంటివి బంగారమునకా.

పు—అనగా;

సా—నీకింతవరకూ దెలియదు.

పు—తెలియదు.

సా—నీకు పుంసత్వమున్నదా.

పు—ఎందుకు అట్లు అడుగుచుంటిరి.

సా—లేదని నీభార్య అన్నదిగనుక.

వెఱ్ఱివెధవ నీకుపెండ్లిజేసిన వెధవలననవలసియున్నది, సిగ్గులేకా వెళుతున్నాడు. అదిఒక రంకుమగనితో లేచిపోతే పదిమందినీకేమి పోయీకాలమే ముండా అనగా నామగనికి పుంసత్వములేదు. నన్నేమిజేయమందువని గోలకెత్తినది. ఈలాంటివెధవలు ప్రపంచమున నెందరుండిరోగబా అబ్బెటుసరిచూ డాగుంటూరు ‹దర్జా, వెధవదర్జా తన్నేవాళ్ళులేక అని సాంబశివరావు లోనికిపోయెను.

భయకంపితశరీరుడై మగుడనచ్చటకు పోవుటధర్మేతరముగానెంచి, ముందులాకునమెల్లగ దిగిపోయినాడు. అక్కడనుండి తనగుంటూరే పోయియుండవచ్చును. లేకున్ననేమగును. వానితో మనకథకివ్విధముగు పనిలేదు. తెల్లవారిఆరుగంటలకు శరచ్చంద్రుడును సూర్యప్రకాశమును, సాంబశివరావు పెనుగొండచేరుకున్నారు. ఆదినమేముసలమ్మ దివసవారమగుటచేతమున చుట్టుపట్టులబంధువులు పుత్రగములప్రకారం దయచేయించిరి. గ్రామస్థులకందర కంతకముందే చెప్పిరి. ము

సుందరావు యాజమాన్యమైన సమస్తసంభారములు తెచ్చిపడవేసెను. మూత్తముమీద పదకొండు గంటలకు మహేశ్వరారాధనమైనది. బంధువులందరు లేచువరకు రెండుగంటలు కావలశివచ్చెను. మూడుగంటలు కెల్లవారుచనిరి. తరువాత మునలమ్మ వడ్డించినది. అన్నపూర్ణమ్మ, రాధ, కమలం, భోజనము చేసుకొన్నారు. సామానులు నౌఖరీలుతో ముచుండిరి. మునలమ్మ నిముసములమీద ఇల్లు సరిదివేసినది. అప్పటికి మధ్యాహ్నము నాలుగుగంటలకాలము కావచ్చెను. ఆదినము అందరు నలిగిపోయిరి. ఆరాత్రిభోజనములు లేవు. తెల్లవారు వెలుగు మండెను. మయిమరచి అందరూ బండుకొనిరి. సూర్యోదయమైనది గాని పురుషులెవ్వరు లెగలేదు. రాధా, అన్నపూర్ణలు, కమలమ్మ, స్పృహలేక నడవలో బడియుండిరి. ఉదయముల గాయతుసాయింత్రం 5గంటలవరకూ పనియే. ఆరాత్రిభోజనములు మానివేశినారు. పనివాండ్రు అట్లే నిలబడియుండిరి. అంతసూర్యోదయమైనది.

౧౭

టిలిగ్రాము చూచి ప్రయాణము.

మధ్యాహ్నము మూడుగంటలైనది. వేసవికాలము తొలగివర్షకాలము చేరువయ్యెనను నట్లు అప్పుడే కొంచము వర్షముకురిసి వెలిసింకతమున గుమాయింపు విశేషముగా నుండెను. వర్షకాలావిర్భావమున కాగాడ్రమమున కదియే ప్రథమవర్షము. ఒకవాడినుండి గుమాయింపు. వేరొకవాశినుండి ప్రయాణాయాసము. ఇంకొకవాశినుండి నిన్న సమారాధనాయాసము, మూడూ యేకీభవించు కతమున కాబోలు మతిదెలియక స్త్రీపురుషులు పడుకొనిరిగాని మునలమ్మ అప్పుడే లేచి

మోము గడిగికొని మేడపైకి వచ్చెను. శరచ్చంద్రుఁడు సాంబశివరావు సూర్యప్రకాశము మురుంగరావు పడుకొనియుండిరి. ముసలమ్మవచ్చు చప్పుడునుండి గావలయును సాంబశివరావునకు తెలివివచ్చినది. ఏమ మ్మాయని సాంబశివరావు ప్రశ్నింపగా నేమిలేదునాయనా ఇంటికి వెళదామని వచ్చితిని చెప్పటకుగాను. అనగా సాంబశివరావు తక్కిన వారినిలేపివేసెను. అందరులేచిరి. ఈచప్పుడులలో మువ్వురు కాంతలు లేచిరి. లేచివారికేమిపని యున్నది. గోధుమనూక బాగుచేయుట కొఱ కెయు నిప్పురాజవేయుటకు కొఱకెయు, గిన్నెలుపళ్ళెములుదోముట కొఱకెయు, గడంగిరి. ఇంతలో ముసలమ్మయేమి నాయనా యూర కుంటివి. యనిబలుకునంతనే సాంబశివరావు మెల్లిగా అమ్మా యేమి యులేదు. ఈశోధమ వీఁది. ఈతనితల్లిదండ్రులుచిన్నతనముననే మృతి పొందిరి. మేనత్త యీతనిసంరక్షణ నేటివరకూ జేయుచుండెను. ఆమె మృతినొందినది. నిన్నజరిగిన సమారాధనము ఆమెను గూర్చియే ?

వీని సంబంధమునకే మొన్న రాజమహేంద్రవరము వెళ్ళి ప్రధానము జేసి వచ్చితిమి. 10 రోజులుమాత్రమే వైవాహికమున్నది. కార్యము మీరు నెరవేర్చకుండిన నెవరు నెరవేర్తురు ! పదిరోజులు ఉండుమని చెప్పిన పాలకొల్లు దొంగలపట్నము అదియుచిక్కెను వెళ్ళుమనిచెప్పెను. అప్పడములు, వడియములు. ఇవి యవి యున నేల, బోలెడు పనులున్నవిగదా యని భయము, మీరే ఆలోచించి మాకేదైనా దారి చూపవలెను, నంతనే ముసలమ్మ నాయనా మీ మాటలు త్రోయ నాకంతయిష్టములేదు. నేను మాత్రము వెళతాను. పిల్లఉంటుంది అమ్మాయిలందరూ నుంటెరిగనుక సరదాగానే యుంటుంది ! వైవాహికము నాటికి నే వచ్చెదను ! నేను వెళతాను అనునంతనే సాంబశివరావు అమ్మో ఒక్కరు వెళ్ళనేల ? ముకుంద రావూ ! అమ్మగారిని పాలకొల్లుతీసుకొనిపోయి మళ్ళివచ్చే వేళలో

టులో పన్నెండుగంటలకు వెళ్ళిపోరావలయు ననునరికి మునలమ్మ పర వాలేదు నాయనా సాయంత్రము అయిదు గంటలకు సుఖంగా నేను వెళ్ళిపోతాను. అనువెంటనే శరచ్చంద్రుడు తన స్వంతబండిని తయారు చేసి మునలమ్మకొరకుంచెను. పెద్దవాళ్ళు చాదస్తులు గదా వరసపేరు లనందరితో జెప్పి వరికాళం వెళతాను. నాకు ఆపద తొలిగిపోయినది. నాకదే సంతోషము. మళ్ళీ ఇళ్ళతోన చూచాను. పెండ్లివరకూ ఉంటావు. గదా కమలం ఉంటుంది అని చెప్పి అన్నపూర్ణతోను ఆ వెనుక రాధ తోను చెప్పి కమలంతో చెప్పి బండినెక్కి మునలమ్మ వెడలిపోయినది. ఉన్నవారికముప్పరు యువ్వనవతులే. సాంబశివరావునకు మొన్న వచ్చిన పారిసీలు విప్పెను. అందుమూడుజతల కడియములు ! మూడుజతల గొలుసులు , మూడు మంగళసూత్రములు గలవు ! అవియొక వెండి పళ్ళెరములో నుంచి అందుపై నొకరుమాలుకప్పి టేబిలుపై బెట్టెను. శరచ్చంద్రముకుందపరికాశరావులు మిగుల విలువగలనగు వలువలు ధరించి యీజీచైర్లపైని కూర్చుండిరి. సాంబశివరావు లేచి మరిమూ డుచైర్లు టేబిలువద్దను వైచెను. తానొక చైరుపై వేరుగ నుండునంత నే పూర్ణమ్మ నాలుగు వెండిపళ్ళెములతో సల్వాయును !. నాలుగు గ్లాసులతో కాఫీయును తెచ్చి బల్లపయి నుంచునంతనే సాంబశివరావు మీమాట యను ప్రశ్నకు పూర్ణమ్మ తెమ్ముగొనవలయు నా యన హా హా యనునంతనే తక్కిన మూడుపళ్ళెములతో సల్వాయు గ్లాసు లతో కాఫీయు దెచ్చిపెట్టినంత తక్కిన యిరువురు సుదతులతోగూ డి పూర్ణమ్మ మూడుకుర్చీలపై కూర్చున్నంతనే సాంబశివరావు ము వ్వురు పురుషులకు మువ్వురుకాంతలకు మధ్యనైరున నలంకరించి వారితోపాటు తానునూ అల్పాహారము జేసికొనుచుండ నాపని నీరుండంతనే పళ్ళెమునగర లమూలు తీసివైచి అందరును ఈకడియములు ను గొలుసులను ధరించుమని సుదతులనుంగోరు కాన్పెనగమె నెత్తిపేయు

మారుమాటాడక వారా . . . యము . గొలుసులును కాళ్ళకుధరియిం
చికొనిరి. ఘనస్త్రీలనుచూచి శరచ్చంద్రుడు అన్నపూర్ణకు ముకుం
దుడు రాధకు సూర్యప్రకాశము కమలకు మంగళసూత్రములగట్టి
వైచిరి.

పంచభూతములు త్రిమూర్తులు సంతసించి యాశీర్వదించి రా
ముడు నల్లా టంగుటంగు మని గడియార మెనిమిది గంటలు గొట్టినది.
ఆదంపతులు లేచి సాంబశివునికి మొక్కి భాతిని సాంబశివరావు పాద
పంకజములకు నమస్కరించిరి. సాంబశివుండు వారికి జన్నిదములు వేసె
ను. ఈవిధాన మంతయు అన్యులనడుకగనే సాంబశివుని సంపూర్ణసమ
ర్థతను జేయుకృత్యములన్నియు నెరింగినవాడగుటచే సూర్యప్రకాశరా
వు సింహాసనవలె శీవిధముగా నాసమయమున మాటలాడ నుపక్రమిం
చెను. మన సంఘదురాచారపర్వతపరంపర యే మహనీయుని విజ్ఞానవ
జ్రాయుధధారచే నురుమాడబడెనో మృత్యుముగమున చిక్కి నాపాలి
టనేవిజ్ఞాని భిషగ్వరుడై తను పరిజ్ఞానౌషధంబును బ్రయోగించి సాంబ
శివనామమును సార్థకము జేసికొనియెనో ఎవ్వని సంస్కారబీజాభివృద్ధి
నియుద్భవమై కల్పవృక్షముల నీడను కుక్షింభరులై దరిద్రానలమున
మాడుచున్న స్వసంఘము చల్లనిపిల్లవాయువులు బీలిచి సుఖముగా
మనుటకు ప్రయత్నించుచుండెనో ఏ మేధావి పవిత్రచరిత్ర భావికాల
చరితాంతరంగమున ప్రథమస్థానమున చెడని దివ్యాక్షరములచే విరాజి
లుచున్నదో అట్టియాతని దివ్యోపదేశమున గావింపబడిన మామూలు
వైవాహికముల మూలమున నీసంఘమున పునర్వివాహ ధర్మము వృ
ద్ధినొందు తమని సర్వేశ్వరుని ప్రార్థించుచున్నాను. అని యూరకొను
నంతనే శరచ్చంద్రుడు సాంబశివుని కర్పూర మాలాలంకృతుని జేసిన
వెనుక ముప్పదిరు సుదతులు కర్పూరహారతి బట్టి పాడజొచ్చిరి. ఆవేడు
క ముగిసిన 5-6 దినములలో పెనుగొండయందే నూతనముగా స్థాపిం

చిన బాలవితంతు అనుపత్రికకు ప్రకాశరావు సంపాదకుడుగాను ఆ రెండవనాడు ముకుందరావు సహాయసంపాదకుడుగా నుండుననంతనే శరచ్చంద్రుడు కద్దరుబట్టల వ్యాపారము పెట్టుకొని వేరువేరుబసలలో నుండెరి.

సాంబశివరావుగారు రెండురోజులకిందటనే శరచ్చంద్రుడు గారిమేడనుండి ప్రకాశరావుగారి భవనమునకు గొంపోబడి యుండినను ఆదినము ముకుందరావుగారి కోరిక ప్రకారము వారిలోనికిపోయి ఆదినము మధ్యాహ్నమటభోజనముజేసి పడుకొని రెండుగంటలన్నరకు లేచి గున్నమ్మచేత తేబడు వృచ్ఛాదిని కాఫీగ్లాసు నందుకొను ననంతరము తలుపులో వెల్వడిన నూతనమాసపత్రిక చదువుచున్నంతలో సైకలుతోనొక టపాలబంట్రోతువచ్చి టెలిగ్రాము నిచ్చెను. తనే సీలువిప్పి చదువుకొని చిన్నవ్వపోయిన ముఖముతో ముకుందరావునకా తంతి వార్తనుచూపి తనట్రంకులను పరుపును సైకిలునంచి సరుకుగొని ఆరాత్రి పదిగంటల మేలుబోటునకు శరచ్చంద్రాదిన్నపూర్ణలచేతను ప్రకాశరావు కమలలతోడను ముకుందరావు గున్నమ్మలచేతను నమస్కారపూర్వకముగా నంపబడి కోరుతో చనెను.

౧౮

రావుగారి స్వగృహప్రవేశము.

రాజమండ్రినుంచి వచ్చినమేలు టపాను చీపురుపల్లి స్టేషనున ద్ద మధ్యాహ్నము నాలుగున్నరకు నిలుపబడును. చీపురుపల్లిగ్రామమును నకు స్టేషనునకు మూడుఫర్లాంగులుండును. చీపురుపల్లి సామాన్యముగు గ్రామమైనను మనకథాకాలమునకు తాలూకాగా మారియున్నది. చీపు

రుపల్లి తాలూకాలో సంస్కృతకవులు సామాన్యముగా నుండినను సుప్రసిద్ధులగు ఆంధ్రకవులు విశేషముగా నుండిరనుట కావంతయు సందియము లేదు. చీపురుపల్లికి కోటచీపురుపల్లియను పేరుకలదు. అందునుబట్టి ఈగ్రామమునను కోటయొకటుగలదను నంతమాత్రమునేగాక నేటికిని కోటగురుతులు కనిపించుచున్నవి. సుమారు 150 సంవత్సరములక్రిందట విజయనగరమును పరిపాలించిన నృపాలురలో నొకడగు విజయరామరాజుగారి కొక విషమగు అన్నగారైన సీతారామరాజుగారు ధ్వంసము చేయగలిగిరి. ఆకాలముననే సంబాంకోట బొండపల్లి పాలకొండ తీరఘట్టములయందున్నగు కోటలుపోయినట్లు స్పష్టముగా తెలియవచ్చుచున్నది. కోటపోయినదన్న లోటుమాత్రమొక్కటితప్ప గ్రామమున కెవ్విధమగులోపము చేయకల్పింపలేదు చీపురుపల్లి నన్నివిధములైన జాతులవారును కలరు. ప్రస్తుతకాలమున తక్కినవారు సామాన్యముగానున్నను కళింగదేశవాసులగు కళింగవైశ్యులుమాత్రము ప్రబలులుగా నున్నారు గాని గ్రామము కాపులచేతను, వర్తకులచేతను పండితులచేతను మిక్కిలి పేరుసంపాదింపలేదుగాని పూర్వకవులలో తెక్కలిపదగిన వాడ యొక్క ఆడిదము సూరకవి ఈగ్రామవాస్తవ్యుడగుట నాతనిపేరు మీదుగా సుప్రసిద్ధమగు కీర్తిని చీపురుపల్లిపొందినది. చీపురుపల్లి పాలకొండ తాలూకాలలో సుప్రసిద్ధులగు నాంధ్రకవులు గలరు.

వారినెల్లరనిందు పేర్కొనుటకిది తరుణముగాదు. గాని సూరకవి కాలమునకు సమకాలికులగు కొమ్మూర్తి సోమనాధకవి గారు. (సోమనాధరామాయణము) విచిత్రరామాయణ గ్రంధకర్తయు విజయరామచరిత్రవ్రాసిన చాటరాతిలక్ష్మినరుసుగారును మున్నగువారు సుమారు 40మంది చీపురుపల్లి తాలూకాలోనుగలరు. గరుడాచలమహాత్యమును వ్రాసిన బలరామకవిగారును నలచరిత్రమున్నగు ననేకప్రి

బంధములు వ్రాసిన పక్కి అప్పలనరసయ్యకవిగారును, సుప్రసిద్ధమగు గ్రంధములకు కర్తలగు కుప్పిలి వాస్తవ్యకవులును, సుమారు 50 మంది కవులు పాలకొండతాలూకాలోనుండెను. వారు మొత్తముపై జాగ మండలములో నాకాలమున సరిగా 400 నాలుగువందలమంది కవులు కన్పించుచున్నారు.

ఇందుకు నొకకథ నిందు పొందుపరచుట మాధర్మమై యున్నది. చీపురుపల్లికి సుమారు మూడుమైళ్ళదూరముగానున్న నాతబొండపల్లి అడిదము సూరకవిగారు వెళ్లుట తటస్థించినదట! ఈబొండపల్లి సామాన్యముగు పల్లెటూరు. దీనిని కోటబొండపల్లియని కూడా యందురని పూర్వము ఉదహరించియున్న భాగము మాపాఠకులు చదివియే యుందురు. అట్టి బొండపల్లెలోనున్న పెద్దభవనములలో నొకటియగు కొమర్రాజు వీరేశలింగంగారి భవనమునకు ముందు వాకిలిలోనున్న గన్నేరుచెట్టు ప్రక్కనుండు రచ్చరాయిమీద సూరకవి కూర్చొని యుండగా సుమారు 40 మంది కవులు పోగుపడి వచ్చిరి. ప్రస్తావనవశమున ధూర్తకవియగు మన అడిదము సూరకవి, నేనడిదము శూరుడనుసుమా యనువరను, చాటరాతి లక్ష్మినరసు,

చం. అడిదము దీసి,

అనునంత కొమర్రాజు వీరేశలింగముగారు

వ్యర్థునిగ నాపయి జేసి,

అనునంత, తుమ్మలపల్లి పెద్దప్పన్న,

గలట్టి శూరతక్,

అనునంత, అరిగొగి రామకృష్ణయ్య,

వడి పడద్రోసి,

అనునంత, చాటరాతి అనంతరామకవి,

గర్వమును వారక దీసి,
అనువంత, కొమ్మూరి సోమనాథకవి,
నిజం బదెంతమో,
అనువంత, చిన్నప్పన్నకవి,
యడిగి తృణీకరించి,
అనునంత, కొండూరు మహమ్మాయి,
నిజమైన మదీయ,
అనునంత, రామదాసకవి,
కవిత్వధారయన్
అనునంత, సూర్యనారాయణకవి,
విడువని శృంఖలంబులను,
అనునంత కొమ్మూరి తారకబ్రహ్మకవి,
వీనిని బద్ధునిచేతు మిత్తరిన్.

చం. అసిదముఁ దీసి వ్యర్థునిగ నాపయిజేసి కట్టి శూరతన్
వడిఁబడదోసి గర్వమున వారకఁదీసి నిజంబదెంతమో
యడిగి తృణీకరించి, నిజమైన మదీయ కవిత్వధారయన్
విడువని శృంఖలంబులను వీనిని బద్ధునిజేతు నిత్తరిన్.

అని పన్నెండుమంది ఒక్కపద్యమును పూరించువరకు భయకంపితశరీరుడై సూరకవి లేచిపోవుచుండగా నొకగాడిద పరుగున మార్గమునుసరించి పోవుచుండుట కవిగారు దానినిచూచి,

ఉ. గాడిద నీవునుం గవివిగావుగదా యనుమానమయ్యెడిన్
అనుపాదము చెప్పినంతనే అగాడిదకొండుకు బరువెత్తు చాకలి,

ఉ. పాడిదొలంగి తోకతెగి బారిన గాడిదరీతి నెవ్వఁడో
జాడనుతప్పి బాంధవము చక్కగ చేకురెనంచు వేడ్కచే
జాడ నెఱుంగి జెప్పెదని ఛయ్యన సిగ్గని పల్కె నిట్టులన్
గాడిద నీవునుం గవివిగావుగదా యనుమానమయ్యెడిన్.

చెప్పరావడమేమియనగా తుదికి చాకలికూడా కవిత్వము చెప్పగలయీ కాలములో నున్న గ్రామము లట్టిస్థితిలో నుందుచుందుననుట యాంధ్రులకు నేటిస్థితిగాంచిన తలవంపులుగదా గావున నేగాబోయి చీపురుపల్లి రయిల్వేస్టేషనువద్ద నాలుగుగంటలన్నరకు మధ్యాహ్నకాలమునందు నాగినమేలు ట్రెయినులోనుండి దిగిన యొకమాతృపురుషుడు తొంటి గౌరవమును దూరముగా చేసికొనిన చీపురుపల్లి బొండపల్లెలలో నెవ్వియైన కధలుండకపోవనియో తాగురువారియున్న ఆంధ్రకవుల జీవిత చరిత్రమునకు సంబంధించినకవుల విషయము లెరుగుటకు నేమో రెండుకోజులుండి పోవలయునని ప్రయత్నించెనుగాని తనకువచ్చిన తంతివార్త యందుగల జరుగురువాని నటనాపక ధూమశకటమునుండి దిగిన వారిని పాలకొండలాంగ్లనదివరకు గొంపోవగాచియున్న మోటారుకారు సమీపమునకు గొంపోయెను. వానిచూచిన వెంటనే యామోటారుకారుపై నెక్కిన వారికి చీటీలనొసంగెడు యధికారి తమనొఖరునిచూచి సాంబశివరావుగారిని చూచి యేమోచెప్పితాను. మాత్రము ఒకస్థలము నామోటారు నడుపువాని ప్రక్కనుకాళీజేసి ఇటరెండవవారు కూర్చొన కూడదని శాసించి సాంబశివరావుగారివద్దకుపోయి నమస్కరించి తమసామానులు లోనపెట్టివేయించి రాయని అడిగి వాని బదులు వాక్యము వినియైన దయచేయుమని తానానియమించిన స్థలమున వానికూర్చునువరకుగాచి అనంతరము జేబునున్న నొకబూరా నూది సంజ్ఞచేయునంతనే కారువిడిచి పెట్టిరి. కారు మధ్యలో త్రోవలో మరమ్మత్తువచ్చుటచేత నాగిపోయి రాత్రి 9 గంటలకు కోటిపల్లి చేరుకున్నది. దీనినాదిని కోటపల్లియను నాచారమున్నదిగాని వేడట్లువాడకు కోటరాజామని వాడుచుందురు. ఇదిసుప్రసిద్ధపట్టణములలో నొక్కటి. సుప్రసిద్ధసూర్యకులవంశ సంజనితుడగు పూసపాటి విజయరామ మహీపాలునకును అప్రతిహత పౌరుషోదార ప్రభావిభాసితుల

గు రావు శ్వేతాచలపతిరంగారావు వెంగళరావులకు గలిగిన యుద్ధములో మధ్యను పనిగలుగజేసుకొని తనవాడి శరమున విజయనగర ప్రభువును నురుమాడి తనపేరు జగత్తున స్థిరపరచుకొనిన తాండ్రపాపారాయణంగారి నివాసభూమి. ఈగ్రామమే అన్నికచ్చేరీలతోడను అన్నిరకముల విద్యాశాలలతోను పండితులతోను కార్మికులతోను కావులతోను తృణకాష్టజలసమృద్ధితోనున్న [కోటపల్లి] రాజాయుచెరువు సమీపమున నొకభవనము యెదుట కారాగినది. కూలివాడు రెండు ట్రంకులు అరుగుపైజేర్చెను. పరుపు వేరొకడుచేర్చెను. పెద్దది మరియొక పెట్టెవేరొకడును తెచ్చెను. కారు విడిచిపెట్టబడినది. సాంబశివరావుఅరుగుపై నిలుపబడెను చీకటిగానున్నది ఆ లోపలనిట్టి సంభాషణము జరుగుచున్నది.

ఒకటి—అమ్మాయి మనవాకిట కారాగినట్లున్నది బాబు దిగియుండెనేమో?

రెండు—నేను వినుచుంటిని దగిన పిలవగా?

ఒకటి—నిజమేగాని అరుగుపై చప్పుడైనది.

రెండు—ఏదోకుక్కయై యుండవచ్చును.

ఒకటి—కాదమ్మాయి తలుపుతీయుదునా;

రెండు—తియ్యి నేనులేవలేను లేను. పిల్లనుమళ్ళీజ్వరము వచ్చినది- పిన్నీ! ఆపిల్లపడుకున్నదా,

ఒకటి—ఇది పడుకున్నది.

సాంబ—తలుపు తియ్యండి అనుగేక వేయునంతనే ఆయింట మాటలాడిన యిరువురులో నొకయామె అనుగో బాబేయని తలుపు తీసినది.

౧౯

గదిలో ముచ్చటలు.

సాంబశివరావు వేరుగదిలో పరుండి యుండెను. రత్నమ్మ కూతు నెత్తుకొని ఆగదిం బ్రవేశించెను. భావ తెలివి మైయున్నది. భావ నమ్మాయని సాంబశివరావు పిలచెను. నాన్న ! జ్వరమువచ్చుచున్నదని భావ పలికెను. రేపటికి పోగలదమ్మా యని బదులుచెప్పుచు నాబిడ్డ నెత్తుకొనెను. టబ్రింకునుండి గల నాడు కాకితములో చుట్టి పెట్టిన గోవాహామిఁడిపండు తీసెను. అది కుళ్ళిపోయినది. నిన్నటికిప్పటియట్లే యుండి యీదినమునకు కుళ్ళిపోవుటకు కారణమేమా యని దూరముగా నాలోచించెను. ఆలోచించి తనుచేయవలసిన దేమున్నది. పోవగా మిగిలిన ఈబిడ్డకు ఏమి ప్రమాదము వచ్చునోయను భయము వాని హృదయమున నావెంటనే నాటినది. ఎందుకు తీసితివి నాన్న. పెట్టెను ! అని ఆబిడ్డ యడిగెను. నీకు బిస్కత్తునిచ్చుట కమ్మాయని యతడు బదులుచెప్పి వేరొక నీసామంగలపాల బిస్కత్తు యిచ్చెను. అట్లే యాపిల్లతినుచుండ భుజముపై నిద్ర పట్టినది. యింత తల్లికట్టిన ఉయ్యాలలో తానాబిడ్డను పరుండబెట్టెను. తల్లి కొంతసేపు వరకు యుయ్యాల యూపినది. మాని భర్తను సమీపింప తాను కరగ్రహణముచేసి తన చేరువగూర్చుండ బెట్టెను. ఆవెనుక మాబాపు నిన్ను ముద్దుపెట్టుమనె నని చెప్పినది యనుచు తానామె చంద్రబింబోపమానమగు మోము రెండుచేతులతో బట్టుకొని రెండుబుగ్గలపై ముద్దుపెట్టుచూపెను. వెంటనే ప్రతిఫలము గ్రహించి యామె యానంద పారవశ్యరాలుగా జేయు నాదంపతులకు నిద్రేమూలనుండి రాగలదు. జరిగినది అప్పటికి 11 గంటలు కావచ్చెను. మనోహరమృదు మధురవాక్కులతో నిట్లుబలికినది. తామయింట బయలుదేరి నిడవ

వ్రేలున పరిశోధనకును గల విషయములు పత్రికాముఖమున నమగ్రముగా చదివియుంటిని మరి చెప్పనక్కరలేదు గాని తాము నమదర్శనీపత్రికా ముఖమున "సంస్కరణము" అను శీర్షికతో వ్రాసిన వ్యాసమే జరిగిన కథయని పోల్పగలిగితిని. ఆకథలో నాకు కొన్నిసందియములున్నవి. అవి తీర్పప్రార్థించుచున్నాను. అను వెంటనేయబలాశిరోమణీ ! నీవు గ్రహించుటకే నేనాపత్రికాముఖమున ఆవ్యాసము వ్రాయగలిగితిని. అటులేగ్రహించితివి. పిన్నికూడాగ్రహించెనా నీకు గల సందియములు గలచోటులేవియో దెలుపుమన యామె యిట్లుపలికెను. ఈసందేహములు నావికావు. మాపిన్నివే! చెప్పెదనాలింపుము.

ఒకటి—వస్తాదుభార్యకును సాంబశివరావునకును సంబంధమున్నట్లు ఆకథయందు దూషింపఁజెనుగదా; వానినైతికప్రజ్ఞకుభంగముకాదా?

రెండు—పాలకొల్లులో మృతిబొందిన కుర్రవానినెవరుచంపిరి?

మూడు—కత్తియురక్తపుగుడ్డలును వస్తాదింటనుండుటకు హేతువేమి?

నాలుగు—ఆనూతనదంపతులార్వురును కులమునకు సంబంధించియుండిరా?

అనయుంతీ! నీమొదటిప్రశ్నవినుము. దానికి సాంబశివరావుమీద ప్రేమయుండియే లోనగుప్పించినది. పరస్త్రీపరాఙ్ముఖుడగు నాతడు దానిని హర్షించెననుట స్వప్నవృత్తాంతము. కత్తియురక్తపు గుడ్డలు దానింట సంధించుటకే యాతడు మైత్రిచేసుకొనగలిగెను.

నీరెండవ ప్రశ్నఁ జెప్పెదవినుము. ప్రకాశరావును చంపుటకు వారు సిద్ధాంతపడిరి. రావుగారి యుత్తరమువలన వాడు తప్పుకొనెను. కళాయిలు ఒకనిని చంపబోయి వేరొకనిని చంపిరి. ఆచంపుటకు కారణము ఎక్కడప్రకాశరావు పరుండెనో యక్కడికి ముందుచంపబడినవాడొచ్చిచూచెను. లేకపోఘటకు కారణమేమని తర్కించెను. వచ్చు

వరకు నటనుండి వచ్చిన వెనుక పోయెదనని నిశ్చయించెను. అప్పనిదరి పట్టిపోగలిగినాడు. తానేచంపబడినాడు.

యిక మూడవప్రశ్నకు మొగటిప్రశ్నలోనే సమాధానముచ్చెనుగదా? యిక నాల్గవప్రశ్నకు సమాధానమిచ్చెదను. వారింతవరకు సంఘములో నేకీభవించి యుండలేదు. నెలకి నూరురూప్యములవేతనముతో కమలాపాణివల్లభుడగు ప్రకాశము రాధా మనోహరుడగు మన ముకుందుడు కలరు. శరశ్చంద్రుడు ఖద్దరుపావు పెట్టుకొని యున్నాడు. సుందరీ; సాంబశివుడట్లు వస్త్రామసుందరాంగిని ప్రేమించునని నీవెట్లు తలచితివి. జగన్మోహినియగు నన్నపూర్ణ త్రిలోకసుందరియగు రాధను త్రిభువన మోహినియగు కమలను చేజిక్కించుకొనిన సాంబశివునిపై నీకట్టియనుమానమేల గలిగెను. యివినీచిన్ని ప్రశ్నలంటివి. నీ సందియ మెక్కడ! వస్తాదుచేత నా దినమున రివాల్వరును కత్తియునుండుటకు హేతువేమి. అది చెప్పిన కథ సమగ్రముగా బోధబడినది.

యింతీ; విను తానాదినమున శరచ్చంద్రమునతో గూడి పాలకొల్లు నరసాపురములు పోయెనని చదివితివి. యింటివద్దమాత్రము పెనుగొండవెళ్ళి వత్తునని యాతడు చెప్పెను. ఒంటరిగా నేను వచ్చెదనని యు నన్ను జంపవచ్చుననియు వాడు తలచి ఆమార్గముగ గాచుకొనుండెను. తక్కినకథ నీకు సమగ్రముగా బోధపడె నంటివి. మను నంతనే యా సుగుణముల దొంతి మనో నాయకా! నిష్కారణముగా మృత్యుముఖమున జిక్కియున్న నిన్ను సాంబశివుడా పేరిటివాడ వగుటచేత రక్షించెను గాబోలు నని మరొకమారు కౌగిలించి జేర్చి ముద్దుపెట్టుకొనినది. కొక్కరో కో యని కోళ్లుకూసినవి. వారికౌగిలింత లింకను విడలేదు. కాకులరువ దొడగెను. తెలుపుదీయు నరుకు తెల్లవారయుండెను. ప్రభాకరుడు సహస్రకిరణములతో నరుదెంచెను. సాంబశివుడు

కాల్యకృత్యముల నిరవేర్చుకొని కాఫీక్లబ్బునకు బోయి వచ్చువరకు శారదలేచి యున్నది. జ్వరము తగ్గలేదు. జ్వరమూ పిల్లకువచ్చి యాది నమునకు మూడవరోజు.ఏమి మూడునోయని యాతనువిచారించుచునే యుండెను. బాలికశరీరము పరీక్షించెను. వేపపువ్వు దొడగెనా యని భావించెను. నాల్గవదినమునకు స్ఫోటక మంకురించినది. అయిదవ దిన మున శారద జనయిత్రి శైట బడినది. తదాదినుండి మరునాటి వరకు రత్నమ్మ పినతల్లియు సాంబశివరావునకు మేనత్తయునగు చం ద్రికన తన పిల్లవలె మనుమరాలిని కాపాడెను. గాని ఏమి సేయగల దు. తానాదినమంటికి రాకపోయెను. తండ్రియు తనమేనమామయు పిల్లతాతయు నాల్గు దినములు కాపాడగలిగినారు. స్ఫోటకము ఘనీభ వించినది. తల్లి స్నానముచేసి శారద నెత్తుకొనినది. మరునటిదినము రతినమ్మ పినతల్లి యగు చంద్రికన స్నానముచేసి చేరుకున్నది. అ ప్పటికి శారద బ్రతుకునని తండ్రికి యాశలేదు. ఎప్పుడు గోవాకుల్లన దో అప్పుడే తను సందేహించెను. ఆసందేహప్రకారముగానే ముద్దుల మూట ఎల్లవారిచే నిజముగా నేది శారద యనిపించుకొనినదో ఏసాం దర్యరాశిపై సాంబశివరావునకు సంపూర్ణాభిమానమో తల్లికిని మేన మామలకును నేబాలికపై నంపూర్ణప్రేమమో యట్టి శారదజ్వరము దగిలిన పండ్రెండవనాటిరాత్రి 1 గంటకాలమున యిహమును విడిచి పెట్టినది. ఆహా! పుట్టినబిడ్డలు రోగామిగిలిన యీ ఆడుశిశువేమగబి డ్డయని నమ్ముకొని ఆవత్సరమే వైవాహికము సేయ సంకల్పముతో నున్న జననీజనకుల విచారమేమని చెప్పవచ్చును. సంఘసంస్కరణ ధురీణులకేగదా యాపదలు. బాలిక మృతిబొందిన దినమున నాసాం బశివుడు సూర్యభగవానుని చేయెత్తి నమస్కరించి ఓసత్పథగామీ;

సూర్యభగవానుడా; నాబిడ్డను నాకు ఈవత్సరమున నేఈయనిచో సాం బశివరావునుకూడ నీదివ్యతేజమున గలిపికొందువుసుమా యని మొ్రక్కిన ఫలమే గావలయునని రత్నమ్మకా నెల తప్పినది. నేడు మానములట; సంఘసంస్కరణధురీణుల కాపదలు శాశ్వతములా?

౨౦

సమాప్తము.

సాంబశివరావు పర్యటనమును గూర్చియు నాతని మధ్యత్రోవలో జరిగిన కథను గూర్చియు తరువాత టెలిగ్రాపు నఁదుసి స్వీయ మందిరమునకు వచ్చువెంటనే జరిగినయాపదను గూర్చియు, తరువాత తనకుసంతాన ప్రాప్తినిగురించియు మా పాఠకులు సమగ్రముగా చదివి యుండిరి. ఆరేయి తనభార్యయే చేసిన ప్రసంగమువల్ల సందియములన్నియు తీర్చికొనియుందురు. నరసాపురమున శిరచ్చంద్రుడు నుంచి రాజమహేంద్రవరము వెళ్ళి వచ్చిసింహాగిరితో కూడ పండితమండలికి వచ్చెను. పాఠకులు చదివియుంటిరి. కలక్టరుచేత జామీనుపై విడుదలచేయింపగలప్రయత్నమున కనిపోల్పగల పాఠకుల కందునుగూర్చి ఇకచెప్పనక్కరలేదు. ఆరుమాసములు మాత్రమే స్వగ్రామమున నుండెను. తరువాత నాతడు స్వజాతికి స్త్రీపునర్వివాహమును నెలకొల్పవలయునను పట్టుదలకలిగి ప్రతిపల్లెయందు ప్రతిపట్టణమునను నుపన్యసింపవలయునను సంకల్పముతో నట్లుజేయు పైనమైపోయినాడు. అప్పటికి తనయుపన్యా

నములు ముగిసినవి. నేటికి సుమారు 100 పెండ్లిండ్లు జేయగలిగినాడు. ఇట్టిసంస్కర్త జీవితమును మాత్రము మాపాఠకులకు పరిచయముచేసి ఈకథనింతతో ముగించుచున్నాము.

సాంబశివరావు 18..6 వ సంవత్సరం అక్టోబరు 15 వ తేదీ సోమవారం సూర్యోదయకాలమున జననము నొందెను. ఈతడు వుట్టినది పల్లె. అప్పటి కితని పెంపుడు తండ్రి కాలధర్మమునొందెను. అతని భార్య మన సాంబశివరావును అభిమాన పుత్రునిగా దీసికొని పెంచుచుండెను. ఆ వెనుక కన్నతల్లి మరియొక మగశిశువును కనినది. అటులనే వారు ఏడుగురు సోదరులు. వా రందరును స్వతంత్రతకలవారగుటచేత తండ్రితాతలనాటి యాస్తియంతయు కొలదికాలములో పోయినది. దత్తతల్లివద్దనున్న యాస్తిని మన సాంబశివరావొక వత్సరమునకే సంపూర్ణముగా వ్యయపరచెను. కాని మేనమామ భాగ్యవంతుడగుటచేత నభిమానముతో మాత్రము వేరువిధముగా తలంపక చెడిపోవునని జేరదీసి కుమార్తె నిడి వివాహము చేసినాడు. భార్యకు చిన్న వయస్సు. ఆమె పదివత్సరముల ప్రాయములోనున్న యాసమయమున సాంబశివరావున కుండ నిల్లులేదు. భార్య పుట్టినింటనే యుండెను. ఆ సమయమున సాంబశివరావునకు పేరు ప్రతిష్టలేదు సరేగదా బంధువులుకూడా పలకరించువారుకారు. కట్టుగుడ్డలులేవు. తినతిండిలేదు. వుండనిల్లులేదు. భార్య రజస్వలయైనది. సాంబశివరావునకు కార్డు చేరినది. రంగూనునుండి తిన్నగా బయిరాగివేషమున వచ్చెను. బరంపురములో దిగుట తటస్థించినది. అప్పటికి బరంపురములో రాజమండల మహాసభ జరుగుచుండెను. రావుగారు చూడబోయెను. అక్కడ కా బయిరాగిగుడ్డలతో వానిని రానిచ్చువా రెవ్వరు? వానివద్ద నొక

పన్నెండుఅణాలుమాత్ర మున్నది. ఒకచాకలి కాగొక్కమిచ్చి బట్టలు తెచ్చుకొనియెను. బట్టలు కట్టుకొనుసరికి ఆతఁడు జమీందారా యని లోకు లనుకొనఁజొచ్చిరి. సభలో ప్రవేశించెను.

ఉపన్యసించుటకు అగ్రాసనాధిపతి యాజ్ఞను తీసుకొనియెను. రాజకీయపరిస్థితులను గురించి అరగంట సేపు మాటలాడెను. సభ్యుల చేతను అగ్రాసనాధి పతిచేతను, ఆరాజులతో నందరిచేతను ప్రోత్సహింపబడి రెండుగంటలసేపు మరునా డుపన్యసించెను. వాని వాగ్ధాటికి, సమయ స్ఫూర్తికి, అనన్యసామాన్య పాండిత్యమునకు, వాగ్సొంపునకు, నిరంకుశత్వమునకు సభవా రబ్బురము నొందుట యట్లుండ నే రాజధికముగా తన్నుమగుడ నుపన్యసింప ప్రోత్సాహపరచెనో ఆ తనికడ నాస్థానపండితుడుగా కుదిరెను. అంతనుండి మాసమునకు వారొసగు నూరు రూప్యముల వేతనమట్లుండ ప్రస్తుతము వేయినూటలు బహుమానమందెను. ఆసొమ్ముతో స్వగ్రామమునువచ్చి కార్యముజేసి కొని ఆనెలకువచ్చు నూరురూప్యములతో కాలక్షేపము చేయుచుండెను. అంతనెల్ల పత్రికలతోను, ఎల్లప్రభువులతోను, నెల్లపట్టణములతోను పరిచయమేర్పడెను. పంధొమ్మిది వందలయిరువదవ వత్సరముననే అసహాయోద్యమమున ప్రవేశించి భారతదేశమంత దిమ్మరిగి నాయకులలో నొకడుగా పరిగణింపబడెను. అప్పటికి ముగ్గురుపిల్లలు పుట్టి కాలధర్మ మందిరి. పంధొమ్మిదివందలయిరువదవ సంవత్సరమునకు తనకు మొన్న మరణించిన భాషయే పుత్రిక. ఈ సమయము లో భారతదేశమంతయు దిరిగెను. పత్రికాసంపాదకుడు, సంస్కర్త జాతీయనాయకుడు, కవి, పండితుడు, శతావధాని చారిత్రకుడు, రూపవంతుడు, యవ్వనుడు, ధనవంతుడు, మహావక్త, మేధావి, పరకాంతాపరా

జుమ్మఖుడు, కార్యసాధకుడు,. అట్టివాని పేరు ఆంధ్రదేశము మరుం లదా? తానెన్నో పుస్తకములు వ్రాసెను. వ్రాయుచుండెను. వ్రాం నుండెను. పావనపురుషుల చరిత్రములు డాగియుండవు. ధనవిద్యాయు దార యశోభరితుడగు మనసాంబశివరావు పాటుప్రస్తుతకాలమున స్త్రీ పునర్వివాహముల కొరకు. అదికదా ముందు భారతభూమికి కావలసినము ఖ్యసంస్కరణము. అప్పుడుకదా భారతభూమి కృతార్థురాలు. ఇట్టిసం స్కర్తలెందరో కలరు. అందునొకడగు మనసాంబశివరాయులు ఆయురా రోగ్యైశ్వర్యవంతుడగుటయేగాక పుత్రపౌత్రాభివృద్ధితో నుండు నట్లు శంకరుడు దీవించుగాక. ఆమహామహుడు భారతదేశోద్ధరణదీక్షా బద్ధకంకణులలో నొక్కడై పట్టువిడువక దేశసేవ సేయుగాత !

శ్రీ శ్రీ శ్రీ



శ్రీసీతారామాంజనేయ ప్రెస్, రాజమండ్రి.



మనసు ఫౌండేషన్

పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TDLA 10JB18J
పుస్తకం పేరు	[illegible]
తారీఖు	25/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	151
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	i, ii
లేని పేజీలు	NO
తయారు చేసినది	praveen yadav
పేజీలు విడదీసినది	T Lasih
స్కాన్ చేసినది	Haseena
పరీక్ష చేసినది	RAMYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	No
పరిస్థితి	good